సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం | 18 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 328
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం ద్వాదశి రా.12.25 వరకు, పుష్యమి ఉ.8.59 వరకు, వర్జ్యం రా.9.42 నుంచి 11.17 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.56 నుంచి 10.45 వరకు తిరిగి మ.2.52 నుంచి 3.41 వరకు

## నిజాం పాలనలో
# ఎన్నో దారుణాలు

- దేశాన్ని ఏకం చేసిన ఘనుడు పటేల్
- ఆయన ఉక్కుసంకల్ప బాటలోనే నడుస్తున్నాం
- అణు ముప్పులకు నవ భారతం భయపడదు!
- స్వదేశీ వస్తువులనే వినియోగించాలని పిలుపు
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



6 లో





# హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా నినాదం


2 లో


- మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది
- రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య భీమా
- ప్రజారోగ్యంపై రాష్ట్రం చేస్తున్న వ్యయం రూ.20 వేల కోట్లు
- విశాఖలో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

## స్టాక్ మార్కెట్ జోరు...


5 లో

- 313 పాయింట్లు పెరిగి 82,693 వద్ద ముగిసిన సెన్సెక్స్
- బ్యాంకింగ్, ఐటీ, ఆటో రంగాల షేర్లలో జోరుగా కొనుగోళ్లు
- విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలతో పరిమితమైన లాభాలు

## కాలుష్యం చేసే వారిని జైలుకు పంపండి



- వాయు కాలుష్యంపై సుప్రీం ఆదేశాలు!
- ముందస్తు ప్రణాళిక వేసుకోవాలని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

వివరాలు-6లో

## ఈవీఎంలపై గుర్తులతోపాటు అభ్యర్థుల ఫోటోలు

- కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- తొలిసారిగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి ఈ కొత్త నిబంధనలు అమలులోకి



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో
# తెలంగాణ విమోచన దినోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్
- అమరవీరుల స్తూపానికి నివాళులు
- కిషన్ రెడ్డి సహా పాల్గొన్న పలువురు ప్రముఖులు


6 లో

## తెలంగాణ ప్రజాస్వామ్య
# చరిత్రకు శ్రీకారం



- రాష్ట్ర విద్యా పాలసీని త్వరలో తీసుకురాబోతున్నాం
- ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17
- ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది
- రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు
- సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు-2లో


## అంతా ఇంతే!




మీ మొహం చూస్తే ఓట్లు వేయరేమో!

## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# కూటమి సత్తా చూపించాలి

- హోం మంత్రి అనిత సమక్షంలో టీడీపీలో చేరిన పాయకరావుపేట వైసీపీ నేతలు
- పాయకరావుపేట ఇంకో 20 ఏళ్ళు కూటమి విజయం సాధిస్తుంది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చెయ్యాలి
- హోం మంత్రి అనిత


2 లో

విజయవాడలోని ఎస్ఎల్‌వీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన వైసీపీ కీలక నేతలు, ప్రజాప్రతినిధులు టీడీపీలో చేరారు.

## పోషణ మాస మహోత్సవం


2 లో

- ఉత్సహంగా పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు
- ములుగు కేంద్రంలో పోషణ మాస మహోత్సవ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క

## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు



2 లో

- ప్రజలకు ప్రయోజనాలు కలిగిస్తున్న కూటమి ప్రభుత్వం
- అసెంబ్లీ సమావేశాలకు వెళ్దామా..! వద్దా..?
- ఎటు తేల్చుకోలేక పోతున్న జగన్
- 10 మంది ఎమ్మెల్యేలను పంపి తాను గైర్హాజర్ అయ్యేలా జగన్ ప్లాన్
- వైసీపీ అధినేత మదిలో కొత్త ఆలోచన
- వేతనాలు తీసుకుంటున్న వారు అసెంబ్లీకి రాకపోవడం ఏమిటి ?
- ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న కూటమి ఎమ్మెల్యేలు

## ఇందిరా మహిళా శక్తి
# పథకంకు ప్రాధాన్యత



- 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు
- ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వివరాలు-2లో



"నిజమైన విజయం యుద్ధం ద్వారా కాదు, ప్రేమ, సహనం మరియు కరుణ ద్వారా."
-అశోక చక్రవర్తి



"ఒక తల్లి, ఒక యోధుడు, ఒక రాణి - నేను ప్రతీకారం కోసం కాదు, న్యాయం కోసం పోరాడుతాను."
-వేలు నాచియార్



"ఒక పాలకుడి బలం కత్తిలో కాదు, అతని ప్రజల విధేయతలో ఉంది."
-చంద్రగుప్త మౌర్య





# హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా నినాదం

- మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది
- రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య భీమా
- ప్రజారోగ్యంపై రాష్ట్రం చేస్తున్న వ్యయం రూ.20 వేల కోట్లు
- విశాఖలో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 17:ఠి ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖలో ఏర్పాటు చేసిన స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదల అభ్యున్నతి, మహిళా ఆరోగ్యం పై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా ఉండి మంచి పాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలో మనదేశం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. 2038 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతుంది. వికసిత్ భారత్ కల సాకారంతో పేదరిక నిర్మూలన మనం చూడబోతున్నాం. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అలాగే దేశానికి సమర్ధవంతమైన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ పనిచేస్తున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా రాష్ట్రం బాగుంటుంది. మంచి ఆరోగ్యం కోసం చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి మహిళ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇవాళ్టి నుంచి అక్టోబర్ 2 తేదీ వరకూ 15 రోజుల పాటు వైద్య పరీక్షలు నిర్వహిస్తాం. రాష్ట్రమంతటా 13,944 హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. తల్లిబిడ్డ ఆరోగ్య రక్షణ కోసం కార్డులు జారీ, గర్భిణీ స్త్రీల సంరక్షణతో పాటు పిల్లలకు టీకాలు వేయడంపైనా దృష్టి పెట్టాం. రక్తహీనత, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తాం. హైబీపీ, షుగర్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, టీబీ తదితర అన్నిరకాల వైద్య పరీక్షలు ఈ కార్యక్రమంలో ఉచితంగా చేస్తాం. గైనకాలజీ, ఈఎన్టీ, నేత్ర, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్ సర్జన్, పీడియాట్రిషన్ డాక్టర్లు ఈ శిబిరాల్లో వైద్య సేవలు అందిస్తారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**ప్రజారోగ్యానికి ప్రాధాన్యత**


కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది ఆరోగ్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్ల వ్యయం చేస్తోందని తెలిపారు. దీనిపై మాట్లాడుతూ.. "ఇవాళ ఎవరికి ఆరోగ్యం బాగో లేకపోయినా ఆ కుటుంబమంతా ఇబ్బంది పడుతుంది. నేటి కాలంలో వైద్య ఖర్చులు చాలా ఆస్తుల ఖర్చుతో ఎక్కువవుతున్నాయి. అందుకే ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకువచ్చాం. రాష్ట్రంలో అందరికీ రూ.2.5 లక్షల వరకూ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం. పేదలకు రూ.25 లక్షల వరకూ వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు భరిస్తుంది. ఈ రోజు నుంచి వచ్చే నెల 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం పాటిస్తున్నాం. ప్రత్యేక థీమ్ తో ఆరోగ్య పద్ధతులను పాటించేలా చూస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటల్ గా రూపొందించేందుకు టాటా, గేట్స్ ఫౌండేషన్ తో కలిసి ప్రాజెక్ట్ సంజీవని చేపట్టాం. విశాఖలోని మెడ్ టెక్ జోన్ ద్వారా వైద్య పరికరాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయి". అని సీఎం అన్నారు.

**మహిళాభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం**

మహిళలకు ఓ వైపు సంక్షేమం అందిస్తూనే మరోవైపు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇంట్లో ఎందరు పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం ఇచ్చాం. దీపం పథకం కింద మహిళలకు ఏటా 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. డ్వాక్రా , మెప్మా సంఘాలతో మహిళల ఆర్థిక స్థితిగతులు మార్చాం. డ్వాక్రా మహిళల పొదుపు రూ. 20 వేల కోట్ల పైనే ఉంది. డ్వాక్రా రుణాలు కట్టని వారు 2 పర్సంట్ మాత్రమే ఉన్నారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మొదటిసారిగా ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు ఇచ్చారు...ప్రధాని మోదీ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ వాసులది మంచి మనసు. హుద్ హుద్ విపత్తు సమయంలో వారు చూపిన చొరవ , సేవను నేను మర్చిపోలేను. విశాఖ బెస్ట్ సిటీ అని నేను ఎక్కడికి వెళ్లినా చెబుతాను. దేశంలోనే మహిళలకు సురక్షిత ప్రాంతం విశాఖ. విశాఖకు త్వరలో గూగుల్ వస్తోంది. భవిష్యత్ లో దేశంలోనే గొప్ప నగరంగా విశాఖ తయారుచేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- ప్రజలకు ప్రయోజనాలు కలిగిస్తున్న కూటమి ప్రభుత్వం
- అసెంబ్లీ సమావేశాలకు వెళ్దామా..! వద్దా..?
- ఎటు తేల్చుకోలేక పోతున్న జగన్
- 10 మంది ఎమ్మెల్యేలను పంపి తాను గైర్హాజర్ అయ్యేలా జగన్ ప్లాన్
- వైసీపీ అధినేత మదిలో కొత్త ఆలోచన
- వేతనాలు తీసుకుంటున్న వారు అసెంబ్లీకి రాకపోవడం ఏమిటి ?
- ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న కూటమి ఎమ్మెల్యేలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రజలకు సంబంధించిన అనేక చట్టాలు, పథకాలకు ఈ సమావేశాలు వేదిక కానున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక పథకాలు, ప్రజలకు ఉపయోగపడే చట్టాల్లో సవరణలు కూడా జరిగాయి. నేటి నుంచి ప్రారంభం కానున్న ఈ సమావేశాల్లో ఈ తరహా ప్రయోజనాలు కలగనున్నాయి. అయితే అసెంబ్లీ సమావేశాలకు దుమ్మా కొడుతున్న వైసీపీ శాసన సభ్యులు, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ పట్లను ఏపీ ప్రజలంతా చూస్తున్నారు. ప్రభుత్వ వేతనాలు పొందుతూ సమావేశాలకు ఎందుకు హాజరుకారని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్, ఆయన సహచర ఎమ్మెల్యేలు తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ఆ పార్టీకి 11 మంది ఎమ్మెల్యేల పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన్న చందంగా ఉంది. ఇప్పుడు ఇరకాటంలో పడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారులలోకి వచ్చిన 15 నెలల కాలంలో జరిగిన అసెంబ్లీ సమావేశాలకు వైకాపా ఎమ్మెల్యేలు ప్రతిసారి ఏదో ఒకసాకు చూపి అసెంబ్లీ సమావేశాలకు దుమ్మా కొట్టడం పరిపాటిగా మారింది. హాజరైన ఒకటి రెండు సమావేశాలకు సంతకాలు పెట్టి వెళ్లిపోయిన దాఖలాలు కూడా ఉన్నాయి. ఎక్కువగా సాంకేతికపరమైన అంశాలను పరిగణలోకి తీసుకొని అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజ ర్ అయ్యారు. తమ నియోజకవర్గాల్లోని ప్రజా సమస్యలను ఒక్కటి కూడా అసెంబ్లీలో వారు ప్రస్తావించలేదని ఇప్పటివరకు అసెంబ్లీ సమావేశాన్ని వారు అనుసరించిన విధానాన్ని బట్టి తెలుస్తోంది. ఇప్పటివరకు ఏకంగా 15 నెలల కాలాన్ని ఇలాగే గడిపేశారు. ఇది సంవత్సరాల కాలంలో 15 నెలలు ఇలా గడిపేసిన వైకాపా ఎమ్మెల్యేలు ఇక ఏ సమస్యలను ప్రస్తావిస్తారు అనే ప్రశ్న కూడా ఉత్పన్నమవుతోంది. ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా తమ పార్టీ తరఫున ఉన్న 11మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో నిర్మాణాత్మకమైన పాత్రను పోషించటం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఏదో ఒక వంక చూపి ఆయన కూడా అసెంబ్లీ సమావేశాలకు ఇప్పటివరకు గైర్హాజర్ అవుతూ వచ్చారు. అరవై నెలల ఎమ్మెల్యేల పదవీ కాలంలో 15 నెలల కాలం కాస్తా ఈ విధంగా కరిగి పోయిందని ఆ పార్టీ నేతలే బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. ప్రతిపక్ష పాత్రని నిర్వహించాలని ప్రజలు తమకు బాధ్యత అప్పగిస్తే వైసీపీ మాత్రం తాము అసెంబ్లీకి రావాలీ అంటే ప్రతిపక్ష హోదా ఇచ్చి తీరాలని కండిషన్ పెడుతోంది. ప్రతిపక్ష హోదా లేకపోతే ప్రజా సమస్యలపై పోరాటం చేయలేరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే రాజకీయంగా వైకాపాకు, కూటమి నేతల మధ్య ఉన్న రాజకీయ కారణాలే వైకాపాలు ఈ పరిస్థితిలోకి నెట్టాయని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. కూటమి నేతలతో ఉన్న ఈ వైరమే వైకాపా ఎమ్మెల్యేలను గైర్హాజర్ అయ్యేటట్లు చేస్తోందని పలువురు విమర్శిస్తున్నారు. మామూలుగా అయితే హుందాగా రాజకీయాలు సాగితే అధికార పక్షానికి పెద్దగా అభ్యంతరాలు ఉండవేమో. విపక్ష హోదా ఇచ్చినా తప్పేమీ లేదని భావించవచ్చు. కానీ జగన్ తాను సీఎం గా ఉండగా చంద్రబాబు మీద చేసిన వ్యాఖ్యలు కానీ అటు నుంచి ఇటు నలుగురిని లాగేస్తే మీ విపక్ష హోదా పోతుంది అని మాట్లాడిన దానిని కానీ చూసుకున్నా అయిదేళ్ళ వైసీపీ అధికారంలో టీడీపీని పెట్టిన ఇబ్బందులు విమర్శలు చూసినా కూటమి ప్రభుత్వం అసలు ఈ ప్రతిపాదనకు అంగీకరించే అవకాశం ఎట్టి పరిస్థితిలోనూ ఉండదు.. మరి అది తెలిసి పట్టుబట్టడం వల్ల అయిదేళ్ళూ సభకు దూరంగా ఉండడం తప్ప వేరే ప్రయోజనం ఏమి సాధించలేరని అంటున్నారు. ఇలా ఉండగా వైకాపా ఎమ్మెల్యేల తీరును ఎండ కట్టేందుకు కూటమి నేతలు సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. తెదేపా, జనసేన బిజెపి కూటమి పెద్దలు అయితే తెలివిగానే పదే పదే వైకాపాలు ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్న తీరును ప్రజల ముందు ఉంచుతున్నారు. పైగా అసెంబ్లీకి రాకుండా జీతాలు తీసుకుంటున్నారు అని కూడా అంటున్నారు. ప్రజల సమస్యల కోసం అసెంబ్లీకి రానపుడు ఎమ్మెల్యే పదవులు ఎందుకు అన్న మాట కూడా కూటమి ఎమ్మెల్యేల నోట వినిపిస్తోంది. అంతే కాదు ప్రతీ అసెంబ్లీ సమావేశాల ముందు వైసీపీని పిలుస్తున్నారు. అయితే వైసీపీ వస్తుందని తమ మాట వింటుందని కాదు జనాలకు ఈ విషయం బాగా చెప్పాలని వారికి వైసీపీ చేస్తున్న తప్పు ఎత్తి చూపాలని ప్రభుత్వం భావిస్తోంది. వైసీపీ మీద జనంలో అయితే వ్యతిరేకత వస్తోంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# కూటమి సత్తా చూపించాలి

- హెూం మంత్రి అనిత సమక్షంలో టీడీపీలో చేరిన పాయకరావుపేట వైసీపీ నేతలు
- పాయకరావుపేట ఇంకో 20 ఏళ్ళు కూటమి విజయం సాధిస్తుంది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చెయ్యాలి
- హెూం మంత్రి అనిత



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 17: విజయవాడలోని ఎస్ఎల్వీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన వైసీపీ కీలక నేతలు, ప్రజాప్రతినిధులు టీడీపీలో చేరారు. హెూం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి బొలిశెట్టి గోవిందరావు, మాజీ వైస్ ఎం.పి.పి బొలిశెట్టి సారదాకుమారి, ప్రస్తుత యస్ రాయవరం ఎం.పి.పి కేశిబోయిన వెంకటలక్ష్మి, వైసీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు టీడీపీలో చేరారు. అలాగే యస్ రాయవరం, ఒమ్మవరం, కర్రివాణిపాలెం గ్రామాల సర్పంచులు, పలువురు ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ పార్టీ బలోపేతం ఒకవైపు – రానున్న లోకల్ ఎన్నికలు మరోవైపు అని అన్నారు. గత ఎన్నికల్లో 44 వేల మెజార్టీతో గెలిచాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయం నా లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడాలని చెప్పారు. ఇంకో 20 ఏళ్లు పాయకరావుపేటలో ఎన్డీయే విజయం సాధించాలన్నారు. అలాగే, తెలుగుదేశం పార్టీలో గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని, నియోజకవర్గ అభివృద్ధే ముఖ్యలక్ష్యమని హెూం మంత్రి స్పష్టం చేశారు. 25 సంవత్సరాలు పని చేసిన పార్టీలో నాకు గౌరవం దక్కలేదని, తెలుగుదేశంలో చేరడం నాకు సంతోషంగా ఉందని బొలిశెట్టి గోవిందరావు అన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకంకు ప్రాధాన్యత

- 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు
- ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం క్రింద 2025-26 ఆర్థిక సంవత్సరం క్రింద ఖమ్మం జిల్లాలో 550 లబ్దిదారులను ఎంపిక చేసి మోడల్ సోలార్ విలేజ్ స్కీంలో భాగంగా 16 వేల 837 కుటుంబాలకు 2 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ లు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇందులో 4 వేల 371 వ్యవసాయ కరెంట్ సర్వీసులకు 7.5 కిలో వాట్ సోలార్ ప్లాంట్ ఉచితంగా అందిస్తున్నామన్నారు.
ఖమ్మంలో జరిగిన ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఆయన ప్రసంగించారు. తెలంగాణ గ్రీన్ ఎనర్జి పాలసీలో భాగంగా 2030 నాటికి లక్షా 98 వేల కోట్ల పెట్టుబడితో 20 వేల మెగా వాట్ల విద్యుత్ శక్తి ఉత్పత్తి, లక్షా 14 వేల మందికి ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద మహిళా సంఘాల ద్వారా 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టామని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడం ద్వారా, ఒక లక్షా 3 వేల 166 కుటుంబ సభ్యులు ఉచితంగా రేషన్ అందుకుంటున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన అభయ హస్తం గ్యారెంటీ పథకాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 4 కోట్ల 44 లక్షల 48 వేల 224 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల మహిళలు 209 కోట్ల 21 లక్షల 46 వేల రూపాయలను ఆదా చేశారు. జిల్లాలో 2,29,034 కుటుంబాలు ఉపయోగించిన సిలిండర్లకు సబ్సీడి క్రింద ప్రభుత్వం 26 కోట్ల 31 లక్షల రూపాయలు చెల్లించింది. గృహజ్యోతి పథకం క్రింద మన జిల్లాలో ప్రభుత్వంచే 160 కోట్ల 30 లక్షల రూపాయల సబ్సీడి చెల్లించి 2 లక్షల 43 వేల 852 కుటుంబాలకు లబ్ది చేకూర్చాం. పేదవాని స్వంత ఇంటి కల సాకారానికి ప్రజా ప్రభుత్వం మొదటి విడతగా జిల్లాలో నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున మంజూరు చేస్తూ, జిల్లా మొత్తంగా 15 వేల 561 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది.
సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో లక్షా 38 వేల 790 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పన చేస్తున్నాం. దీని ద్వారా నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా, లంక సాగర్ ప్రాజెక్టులు, చిన్న నీటి వనరుల సాగునీటి సప్లిమెంట్ చేసేందుకు పాలేరు లింక్ కాలువ నిర్మాణ పనులు చేపట్టాం.
రఘునాథపాలెం మండలంలో చెరువుల క్రింద సాగునీటి సరఫరా చేసేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి 455 ఎకరాలకు కొత్త ఆయకట్టు, 1957 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పూర్తి చేసాం.
మున్నేరు నది నుండి సీతారామ ఎత్తిపోతల పథకం లింక్ కెనాల్ పనులు 107 కోట్లతో మంజూరు చేసాం. మున్నేరు నది ఇరువైపులా 525 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం, మధిర మండలాల్లో నాగార్జున సాగర్ జోన్ 3 ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశాం. ఈ పనులను పూర్తి చేసి 33 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరిస్తాం. ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు,130 కోట్లతో వైద్యకళాశాల భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. 139 కోట్లతో 10 రెండు వరుసల రహదారిని 4 వరుసల రహదారులు గా విస్తరించడం జరిగింది. పర్యావరణ సమతుల్యత పాటించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2025-26 లో జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం క్రింద 35 లక్షల 32 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా చర్యలు చేపట్టి, ఇప్పటి వరకు 29 లక్షల 68 వేల ఒక వంద మొక్కలు నాటడం జరిగింది.
కార్యకర్త ఇంట్లో కాఫీ తాగిన భట్టి విక్రమార్క : సంక్షేమ పథకాలపై ఆరా
కాగా చింతకాని మండలం నాగిలికొండ గ్రామంలో గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు ఇంట్లో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కాఫీ తాగారరు. ఈ సందర్భంగా కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అద్భుతంగా జరుగుతున్నాయని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు, సిలిండర్ 500 రూపాయలకే గ్యాస్ సబ్సిడీ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా డైరీ వంటివి నిరుపేదలకు ఒక వరంగా నిలిచాయని ప్రజలందరూ ముకుమ్మడిగా చెప్పారు. సంక్షేమ ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకు అందించడమే ప్రజా ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సకల జనుల శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా మరొక్కసారి పునరుద్ఘాటించారు.

# తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినం


- రాష్ట్ర విద్యా పాలసీని త్వరలో తీసుకురాబోతున్నాం
- ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17
- ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది
- రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు
- సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేడు తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యా పాలసీని త్వరలో తీసుకురాబోతున్నాం అని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది. నిజాం నియంతృత్వంపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం ఈ రోజు మనం అనుభవిస్తోన్న ప్రజాస్వామ్యం. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది. 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు. స్వేచ్ఛ మన జీవన విధానం. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం. అందుకే డిసెంబర్ 7, 2023 కూడా ఒక ఛారిత్రక సందర్భంగా భవిష్యత్ తరాలకు గుర్తుండి పోతుందని నేను భావిస్తున్నాను. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం. తప్పులుంటే దికుంటున్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడాలన్న తపనతో పని చేస్తున్నాం. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం. ఏడు దశాబ్ధాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటుంది. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు... భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నాం. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలు రేపటి తెలంగాణ భవితకు భరోసా కేంద్రాలుగా నిలుస్తాయి. రాష్ట్ర విద్యా పాలసీని త్వరలో తీసుకురాబోతున్నాం. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి తెలంగాణ వీర వనితలు పోరాటంలో ముందుడి నాయకత్వ పఠిమను చాటారు. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి" నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఇందిరా మహిళాశక్తి పాలసీలో భాగంగా నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ద్వారా ఆరు నెలల్లో రూ.15.50 లక్షల లాభాలు ఆర్జించంది. ఖమ్మం "మహిళా మార్ట్" విజయవంతంగా నడుస్తోంది.

# సూర్యాపేట్ కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం


**ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు పలు కార్యక్రమాల్లో హాజరు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సూర్యాపేట్ కలెక్టరేట్ లో నిర్వహించిన "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుక"ల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన మరింత పెరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇవి కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, పర్యావరణ సమతుల్యతకు, జీవ వైవిధ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం తోల్ కట్ట గ్రామంలోని "పీవీ నర్సింహారావు మెడిసినల్ గార్డెన్" లో బుధవారం ఏర్పాటు చేసిన "ఆరోమెటిక్ అండ్ మెడిసినల్ ప్లాంట్స్ ప్లాంటేషన్" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయుర్వేదం, సిద్ధ వంటి సంప్రదాయ వైద్య విధానాల్లో ఔషధ మొక్కల పాత్ర ఎంతో గొప్పదని, వేప, తులసి, అల్లం లాంటివి నిత్య జీవితంలో మనకు ఎంతగానో ఉపకరిస్తాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ మొక్కల పెంపకం రైతులకు మంచి ఆదాయ వనరుగా మారే అవకాశం ఉందన్నారు. ఈ దిశగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. 'ప్రాణహిత- చేవెళ్ల' ప్రాజెక్ట్ ద్వారా సాగునీటిని అందించేందుకు కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకుంటే, ఆ తర్వాత అధికారంలోకొచ్చిన కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ గడ్డకు విముక్తి కల్పించేందుకు ఎంతో మంది మహనీయులు పోరాటం చేశారని, వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వామి రామనంద తీర్థ, పీవీ నర్సింహా రావు తదితర నాయకుల స్ఫూర్తితో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా పక్కా ప్రణాళికతో తమ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, పీవీ ప్రభాకర్ రావు, శేఖర్ మారంరాజు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం తోల్ కట్ట గ్రామంలోని స్వామి రామానంద తీర్థ మెమోరియల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ "పీవీ నరసింహారావు మెడిసినల్ గార్డెన్" లో బుధవారం ఏర్పాటు చేసిన "ఆరోమెటిక్ అండ్ మెడిసినల్ ప్లాంట్స్ ప్లాంటేషన్" కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, పీవీ ప్రభాకర్ రావు, శేఖర్ మారంరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన పోషణ మాస మహెూత్సవం

- ఉత్సహంగా పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు
- ములుగు కేంద్రంలో పోషణ మాస మహెూత్సవ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పోషణ తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోషణ మాస మహెూత్సవం బుధవారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఉత్సహంగా పాల్గొన్నారు. ములుగు కేంద్రంలో పోషణ మాస మహెూత్సవాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క లాంఛనంగా ప్రారంభించారు. కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సౌజన్యంతో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చిన్నారులు, మహిళల ఆరోగ్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సహకారంతో ఈ మహెూత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి ఇంటికీ పోషణ సందేశం చేరేలా అంగన్‌వాడీ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. పిల్లలకు పూర్వప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం అందించే చర్యలను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. జంక్ ఫుడ్, చక్కెర,ఉప్పు, నూనె అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. "వోకల్ ఫర్ లోకల్" ద్వారా గ్రామీణ ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పించాలని మంత్రి సూచించారు. అంగన్‌వాడీ సిబ్బందికి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వివరించిన ఆమె, వేసవిలో వారికి సెలవులు ఇచ్చినట్లు, మినీ అంగన్‌వాడీలను మెయిన్ సెంటర్లుగా మార్చినట్లు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ లేదా హెల్పర్ మరణిస్తే అంత్యక్రియల ఖర్చు భరిస్తున్నామని, రిటైర్మెంట్ ప్రయోజనాలు రెట్టింపు చేసినట్లు గుర్తుచేశారు. న్యాయపరమైన చిక్కులను పరిష్కరించి అంగన్వాడీ ఖాళీలను భర్తీ చేపడతామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు ఎత్తేస్తారని జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించిన మంత్రి సీతక్క, ఆ కేంద్రాలను కాపాడే బాధ్యత తన దేనని స్పష్టం చేశారు. నాసిరకం సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ చేస్తామని హెచ్చరించారు. "పోషణ తెలంగాణ నిర్మాణం మనందరి బాధ్యత. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమే ఈ పోషణ మాసం ప్రధాన ఉద్దేశ్యం" అని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ టీ.ఎస్. దివాకర్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వరంగల్ రీజనల్ హెడ్ శ్రీధర్, సంక్షేమ శాఖ అధికారులు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



"ఆక్రమణదారుడు బలవంతుడైనప్పటికీ, రాణి కత్తికి భయం తెలియదు."
-నాయకి దేవి



"దేవాలయాలు పెరగనివ్వండి, వాణిజ్యం వృద్ధి చెందనివ్వండి - ఒక రాజు విధి నిర్మించడం, పాలించడం మాత్రమే కాదు."
-రాజ రాజ చోళ



"ఒక పాలకుడు నిర్మించగల గొప్ప ఆలయం ఆమె ప్రజల ఆనందం."
-అహల్యాబాయి హెూల్కర్

# దేశానికి దిక్సూచిలా తెలంగాణ విద్యా విధానం

- భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడలు మేళవింపుతో ఉండాలి
- విజన్ డాక్యుమెంట్ 2047లో విద్యా విధానానికి ప్రత్యేక అధ్యాయం
- విద్యా రంగం సమూల ప్రక్షాళనే మా ధ్యేయం
- సిలబస్, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరం..
- తెలంగాణ విద్యా విధానంపై సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- తమ అభిప్రాయాలు... అనుభవాలను వెల్లడించిన విద్యావేత్తలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : క్షేత్ర స్థాయి పరిస్థితులు, అధ్యయనం, భవిష్యత్ అవసరాలకు తగినట్లు రూపొందించే తెలంగాణ విద్యా విధానం భారతదేశ విద్యా విధానానికి దిక్సూచిలా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారి దగ్గర జ్ఞానం లేదని... జ్ఞానం ఉన్న చోట భాష లేదని.. రెండు ఉన్న చోట నైపుణ్యాలు లేవని.. కానీ ఈ మూడింటి కలబోతగా విద్య ఉండాలని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానం నివేదిక రూపకల్పనపై తెలంగాణ సెక్రటేరియట్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో విద్యా రంగాన్ని సమూల ప్రక్షాళన చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు సీఎం తెలిపారు. గతంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు భూముల పంపకం... నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టేవని... ఇప్పుడు పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవన్నారు. ఇప్పుడు పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా రంగం ప్రాధాన్యతను గుర్తించినందునే ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ దేశంలో విశ్వ విద్యాలయాలు, ఐఐటీలు వంటి ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారని గుర్తు చేశారు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా ఉన్న కాలంలో ఉద్యోగావకాశాలకు అనేక పరిమితులు ఉన్నాయని సీఎం అన్నారు. సరళీకృత ఆర్థిక వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగినప్పటికీ విద్యాప్రమాణాలు ఆస్థాయిలో పెరగకపోవడంతో వాటిని అందిపుచ్చుకోవడంలో మనం విఫలమవుతున్నామని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కాలానుగుణంగా ఇంజినీరింగ్ కళాశాలలు వచ్చినందునే పెద్ద సంఖ్యలో సాఫ్ట్ వేర్ రంగంలో మన యువత రాణిస్తున్నారని సీఎం తెలిపారు. అయినప్పటికీ మన రాష్ట్రం నుంచి ఏటా బయటకు వస్తున్న లక్షలాది మంది ఇంజినీరింగ్ విద్యార్థుల్లో పది శాతం మందికి కూడా ఉద్యోగాలు దక్కడం లేదన్నారు. తగినంత నైపుణ్యం లేకపోవడమే అందుకు కారణమన్నారు. ఆ రంగంలో నైపుణ్యాలు పెంచడంతో పాటు ఇంకా పలు రంగాల్లో అవకాశాలు విస్తృతమైనందున ఆ అవకాశాలు అందిపుచ్చుకునేలా విద్యా రంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు.

విద్యా రంగానికి భారీఎత్తున నిధులు కేటాయిస్తున్నా ఏటికేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పడుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రైవేటు పాఠశాలలు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీతో ప్రారంభిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు. నర్సరీకి ప్రైవేటు పాఠశాలలో చేరిన వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు చూడడం లేదన్నారు. విద్యార్థుల రాకపోకలు, తగిన శ్రద్ధ చూపుతారనే కారణంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ఆ రకమైన ధీమా కల్పించగల్గితే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చుతారని.. తెలంగాణ విద్యా విధానం రూపకల్పనలో ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సీఎం సూచించారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్లు ఉపాధ్యాయులు ఉండాలనే ఉద్దేశంతో తాము అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెట్టేలా వారికి ప్రమోషన్లు, బదిలీలు చేశామన్నారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం చేపట్టామని సీఎం తెలిపారు. ఉస్మానియా, కాకతీయ విశ్వ విద్యాలయాలు గతంలో సైద్ధాంతిక భావజాలాలకు నిలయంగా నిలిచి ప్రజా సమస్యలపై ఆందోళనలు, ఉద్యమాలు చేపట్టేవని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వ విద్యాలయాల స్థాయి వరకు విద్యా ప్రమాణాలు పడిపోవడం.. నైపుణ్యాల లేమితో ఉద్యోగాలు లభించకపోవడంతో విద్యార్థులు డ్రగ్స్ బారినపడి జీవితాలను కోల్పోతున్నారని సీఎం అన్నారు. మన చదువులు భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడల మేళవింపుతో ఉండాలని సీఎం అన్నారు. దేశంలో ఐటీఐలు ప్రారంభించినప్పుడు ఉన్న డీజిల్ ఇంజిన్ మెకానిక్, ఫిట్టర్ వంటి సంప్రదాయ కోర్సులే నేటికీ ఐటీఐల్లో ఉన్నాయని సీఎం తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక ఆధునిక పారిశ్రామిక అవసరాలకు అవసరమైన నైపుణ్యాలు అందించే కోర్సులను అందించేందుకు ఐటీఐల్లో కోర్సులను మార్చామని, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

ఇప్పటి వరకు విద్యా రంగంపై తాము చేసిన కృషితోనే తాము సంతృప్తి చెందడం లేదని.. ప్రాథమిక దశ నుంచి యూనివర్సిటీల వరకు సమూల ప్రక్షాళన చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.

రానున్న 25 ఏళ్ల వరకు విద్యా వ్యవస్థకు దిశానిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని సీఎం అన్నారు. డిసెంబరు 9వ తేదీన ఆవిష్కరించనున్న తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047లో తెలంగాణ విద్యా విధానానికి చోటు కల్పిస్తామని సీఎం వెల్లడించారు. ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యలుగా విభజించుకొని ఇందులో ఉన్న విద్యావేత్తలు తమ అభిరుచులకు అనుగుణంగా సబ్ కమిటీలుగా ఏర్పడి అత్యుత్తమ డాక్యుమెంట్ రూపొందించాలని సీఎం కోరారు. విద్యా వ్యవస్థ వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం కాకుండా నిరుపేదలకు లబ్ధికలిగేలా ఉండాలని తాము ఆకాంక్షిస్తున్నామని సీఎం తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల పేరిట విద్యార్థులను చిన్నతనం నుంచే వేరు చేస్తున్నామని... దానిని రూపుమాపి అంతా ఒకటే అనే భావన కలిగించేలా విద్యాలయాల్లో అందరికీ సమాన అవకాశాలు ఉండాలని సీఎం అన్నారు. మీరు రూపొందించే తెలంగాణ విద్యా విధానం దేశానికి దిక్సూచిలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆశించిన స్థాయిలో తెలంగాణ విద్యా విధానం అమలయ్యేందుకు వివిధ ఫౌండేషన్లు, ఎన్జీవోల సహకారం తీసుకోవాలని సీఎం సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమగ్రంగా వినియోగించుకునేలా విద్యా విధానం ఉండాలన్నారు. విద్యా విధానంపై ఎంత వ్యయానికైనా తాము వెనుకాడమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేసి మౌలిక వసతులు, ప్రమాణాల మెరుగుకు ఖర్చు చేయాలని నిర్ణయించామని తెలిపారు. విద్యపై చేసే వ్యయాన్ని వ్యయంగా కాక పెట్టుబడిగా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించామన్నారు. విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కోరామని సీఎం తెలిపారు. తెలంగాణ విద్యా విధానంలో సిలబస్ రూపకల్పన, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరమని సీఎం పేర్కొన్నారు.

తెలంగాణ విద్యా విధానం ఛైర్మన్ కేశవరావు మాట్లాడుతూ విద్యా కమిషన్, ఇతర భాగస్వాములతో తాము విస్తృత సంప్రదింపులు చేశామన్నారు. గణాంకాల కన్నా నాణ్యత ప్రధానమని, విద్యార్థి కేంద్రంగా బోధన ఉండాలనేది తమ అభిప్రాయమన్నారు...ఏఐ వంటివి ఎన్ని వచ్చినా అవి గురువుకు ప్రత్యామ్నాయం కావన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐ.వి.సుబ్బారావు దేశ యువతలో మూడో వంతు నీట్ గాఉన్నారని...దాని అర్థం నాట్ ఇన్ ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ అని ఓ సర్వే తేల్చిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల పెంపునకు చేసిన కృషి అభినందనీయమన్నారు. లిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తన సేవలను విద్యా రంగానికి వినియోగించుకోవాలని... విద్యా వలంటీర్ గా వినియోగించుకోవాలనిలి కోరారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి తాము స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నామని... ఒక్క ఏడాదిలో 180 పేటెంట్లు పొందామని సీఎం తెలిపారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ విద్యా విధానం కొలువుల సాధనకే కాకుండా అత్యుత్తమ మానవునిగా తీర్చిదిద్దేదిగా ఉండాలని అభిప్రాయపడ్డారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎమ్మెల్సీలు ఏ.వి.ఎన్.రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, విద్యావేత్తలు మోహన్ గురుస్వామి, ప్రొఫెసర్ సుబ్బారావు, సీఐఐ శేఖర్ రెడ్డి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, అక్షరవనం మాధవరెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ప్రొఫెసర్ గంగాధర్, విశ్రాంత ఐఏఎస్‌లు మిని మాథ్యూ శ్రీమతి రంజీవ్ ఆచార్య, ప్రొఫెసర్ శాంతా సిన్హా తదితరులు మాట్లాడారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, అధికారులు జయేశ్ రంజన్, శ్రీదేవసేన, కృష్ణ ఆదిత్య, నవీన్ నికోలస్ , ప్రొఫెసర్ కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎంతోమంది త్యాగధనుల ఫలితమే
# నేటి ప్రజాపాలన దినోత్సవం

- ప్రజా పాలన దినోత్సవంకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి
- జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతాం
- జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రగతి నివేదిక చదివిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లాను అన్ని రంగాలలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిల్పడానికి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జరిగిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ముందుగా కలెక్టరేట్ ప్రాంగణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి ,పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ముందుగా జిల్లా ప్రజలకు మంత్రి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్రం (హైదరాబాద్ స్టేట్) విలీనమైనదని తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలపడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధానికి చేరువగా ఉన్న సంగారెడ్డి జిల్లాను రాష్ట్రంలోని అగ్రగామిగా అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత గృహ విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, లాంటి అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రభుత్వం చేపట్టి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పి పరితోష్ పంకజ్ ,టి జి ఐ ఐ సీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి డిఆర్ఓ పద్మజ రాణి, సంగారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అంజయ్య ,వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేమ 2025
# పరిశుభ్రత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభం

### దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కోసం స్వచ్ఛంద సేవ సమిష్టి చర్యలను బలోపేతం చేయడానికి సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02, 2025 వరకు ' స్వచ్ఛత హి సేమ 2025 ' పరిశుభ్రత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈరోజు అనగా సెప్టెంబర్ 17, 2025న సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో అధికారులచేత స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. . ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ సత్య ప్రకాష్‌బీ వివిధ శాఖలకు చెందిన ప్రధాన అధిపతులు మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.అదే విధంగా హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు మరియు నాందేడ్ మొదలైన ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు కూడా వారి వారి డివిజనల్ ప్రధాన కార్యాలయాలలో అధికారులు మరియు సిబ్బందిచేత ప్రతిజ్ఞ చేయించారు. వివిధ రైల్వే స్టేషన్లు, కోచింగ్ డిపోలు మరియు ఇతర రైల్వే యూనిట్లోని సిబ్బంది కూడా స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛతా హి సేవా ప్రచారం అక్టోబర్ 02, 2025 న ముగుస్తుంది మరియు మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని సేవా దివస్ (సమాజ సేవా దినోత్సవం)గా జరుపబడుతుంది. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, స్వచ్ఛతా హి సేవా ప్రచారం ద్వారా ప్రజలు, రైలు వినియోగదారులు మరియు రైల్వే సోదరులలో 'స్వచ్ఛ రైల్ స్వచ్ఛ భారత్' మిషన్ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఈ దిశగా రైల్వే స్టేషన్లు, రైళ్లు మరియు రైల్వే కార్యాలయాలలో పరిశుభ్రత స్థాయిని మరింత మెరుగుపరచడానికి అనేక కార్యకలాపాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంచి పరిశుభ్రత అలవాట్లను పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృత అవగాహన ప్రచారాలు కూడా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.'స్వచ్ఛతా హి సేవ' ప్రచారకార్యక్రమం 2025 ( సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 , 2025 వరకు) కోసం ప్రణాళిక చేయబడిన రోజు వారీ కార్యకలాపాలు : 1వ రోజు: స్వచ్ఛత ప్రతిజ్ఞలు, ప్రజా అవగాహన వర్క్‌షాప్‌లుబీ 2వ రోజు: రైల్వే యూనిట్ల ద్వారా సఫాయిమిత్ర సురక్ష శివిర్స్ ఆరోగ్య శిబిరాలు 3వ రోజు: మారథాన్‌లు, సైక్లోథాన్‌లు వాకథాన్ 4వ రోజు: స్వచ్ఛ భారత్ మిషన్ స్పోర్ట్స్ లీగ్‌లు 5వ రోజు: మొక్కలను నాటే కార్యక్రమం ఉంటుందన్నారు.



# బీసీ బిల్లు మోడీతోనే సాధ్యం

- చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి
- రాజ్యాధికారంలో వాటా మా హక్కు
- బీసీ భవన్ నందు ప్రధానమంత్రి పుట్టిన రోజు వేడుకల్లో బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పార్లమెంట్‌లో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ బిల్లు మోడీ వల్లే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ రోజు ప్రధాన మంత్రి మోడీ పుట్టిన రోజు వేడుకలు బి.సి భవన్ నందు ఘనంగా నిర్వహించారు. కేంద్రంలోని ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. ఇది దేశచరిత్రలో రికార్డు, 76 సంవత్సరాల చరిత్రలో ఈ పార్టీ కూడా కులగణన చేయలేదు. కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందన్నారు. 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల కులగణన డిమాండ్ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తరువాత నరేంద్ర మోడి ప్రభుత్వం సాహసిపోతా నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. ఇది చరిత్ర మన్నారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బి.సి.లు అన్ని రంగాలలో అభివృద్ధి మోడీ ద్వారానే జరుగుతుందన్నారు. బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి జస్టిస్ రోహిణి అధ్యక్షతన కమిటీ నియమించారు ఆ రిపోర్ట్ ప్రకారం గ్రూపులు చేస్తున్నారు అలాగే ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెటు కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్ల స్థానాలను పెంచి కేటాయించడానికి ఉపయోగపడుతుంది. పార్టీ బి.సి వర్గానికి చెందిన నరేంద్ర మోడీనే ప్రధాన మంత్రిగా చేసారు. అంతే కాదు 27 మంది మంత్రులను, నలుగురు గవర్నర్లను చేసారు. అలాగే ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌గా ఒక దళితున్ని చేశారు. మొత్తం దేశంలో యున్న ఉన్నత పదవులన్నీ లాకి ఇచ్చారు. గతం ఆ పార్టీ అయిన ఇలా ఇచ్చారా! అని ప్రశ్నించారు. ఇది సామాజిక న్యాయ చరిత్రలో ముందడుగుయని వ్యాఖ్యానించారు. దీనితో బి.సి.ల లెక్కలు పక్కగా ఖచ్చితమైన సంఖ్య తెలుపుతారు.

# రాష్ట్ర వ్యాప్తంగా విశ్వ కర్మ జయంతి ఉత్సవాలు

### బీసీ కులాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారీ అధ్యక్షతన జరిగిన వేడుకలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదన చారీ



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి : సమాజానికి అడుగడుగున సేవలు అందిస్తున్న జాతి విశ్వబ్రాహ్మణ జాతి ప్రతి విశ్వకర్ములు ఒక ఇంజనీర్ గా ఈ రాష్ట్రానికి దేశానికి ఎనలేని సేవలు ఈ జాతిలో పుట్టడం విశ్వకర్మల అదృష్టం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వ కర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.బీసీ కులాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారీ అధ్యక్షతన జరిగిన వేడుకలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదన చారీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగింది. దీంట్లో భాగంగా మౌలాలిలో రామంతపూర్ లో ఎల్బీనగర్లో జగద్గిరిగుట్ట జీడిమెట్ల బాలాజీ నగర్ పరిశ్రమ ప్రాంతంలో హాజరైన బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ ఆచారి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బాలాజీ నగర్ లో స్థానిక శాసనసభ్యులు మేడ్చల్ మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకుడు జంగయ్య సుచిత్రలో మాజీ శ్రీకర్ మధుసూదనాచారి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రెడ్డి రామంతపూర్ లో స్థానిక సభ్యుడు బండారు లక్ష్మారెడ్డి కుందారం గణేష్ చారి ఎల్బీనగర్లో స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమాజానికి అడుగడుగున సేవలు అందిస్తున్న జాతి విశ్వబ్రాహ్మణ జాతి ఈ జాతిలో పుట్టిన ప్రతి విశ్వకర్ములు ఒక ఇంజనీర్ గా ఈ రాష్ట్రానికి దేశానికి ఎనలేని సేవలు అందిస్తున్నారు ఈ జాతిలో పుట్టడం విశ్వకర్మల అదృష్టంగా భావించాలి మరుజన్మంటూ ఉంటే విశ్వబ్రాహ్మణ జాతుల్ని జన్మించాలి జాతి సేవలు కొనియాడిది. కుందారం గణేష్ చారి మాట్లాడుతూ విశ్వకర్మ సమాజ నిర్మాత విశ్వకర్మ లేనిది విశ్వంబు లేదురా విశ్వదాభిరామ వినరవే మన వేమన గారు చెప్పారు భూత భవిష్యత్తు వర్తమానం గురించి తెలియజేసిన అగాని కాలజ్ఞానికర్త పురోగమి సంఘసంస్కర్త శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి వంశస్థులమైన మనము సమాజంలో అన్ని జాతుల నిలబడతాము తృతాకృత ద్వాపర యుగములో కూడా దేవతలకు రజాలు ఆయుధాలు కర్మాగారములు పరికరాలు గృహాలు నిర్మించి ఇచ్చినది విశ్వబ్రాహ్మణుడే శివుడికి లంకనగరం కృష్ణుడికి ద్వారకానగరం పాండవులకు హస్తినాపురం దేవతలకు స్వర్గ లోకం నిర్మించింది విశ్వకర్మ భగవానుడే ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వలబోజు నరసింహాచారి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాచుపల్లి రమేష్ చారి మనుమయ సంఘం అధ్యక్షుడు సుంకోరి రమేష్ చారి వేములవాడ మదన్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మనుమయ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడికొండ శ్రీరాములు విశ్వకర్మ జేఏసీ నాయకులు మారోజు సోమాచారం మేడ్చల్ జిల్లా మనమయ సంఘ అధ్యక్షులు బాచేపల్లి దయాకర చారి సుచిత్రలో దేవ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ బ్రహ్మంగారి దేవాలయం కమిటీ అధ్యక్షులు బానూరు శ్రీనివాస్ భానూరి కృష్ణమాచారి శేఖర్ బాల చారి రామంతపూర్ లో శశిధర్ నాగారం శ్రీనివాస్ చారి వాడవాడలా ఘనంగా ప్రతి డివిజన్లో విశ్వబ్రాహ్మణ సంఘీలో పెద్ద ఎత్తున విశ్వకాంత్ విశ్వకర్మ జయంతి విశ్వకర్మ యజ్ఞం నిర్వహించి సమాజంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని నిర్వహించారు ఇట్లు వలబోది నరసింహాచారి పాల్గొన్నారు.

## ఘనంగా పి.వై.పి నెట్‌వర్క్ స్కేటింగ్ ఫెస్ట్ 2025


### పలు పోటీలలో పాల్గొన్న విద్యార్థులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్, గుండ్లపోచంపల్లి, డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బుధవారం ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్స్ (పి.వై.పి) ఇంటర్నేషనల్ స్కూల్స్ నెట్‌వర్క్ స్కేటింగ్ ఫెస్ట్ 2025-26 ఘనంగా జరిగింది. హైదరాబాద్‌లోని 12 ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలను డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్ ప్రారంభించి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి తో విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహపూరితంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ 12 పి.వై.పి ఇంటర్నేషనల్ స్కూల్స్ నుండి 225 మంది స్కేటర్ల పాల్గొన్న పోటీలలో విద్యార్థులు వివిధ విభాగాలలో ఉత్సాహంగా మరియు దృఢ సంకల్పంతో చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించారని అన్నారు. విద్యార్థులు తమ స్కేటింగ్ నైపుణ్యాలను మాత్రమే కాకుండా జట్టుకృషి, పట్టుదల మరియు ఆరోగ్యకరమైన పోటీ విలువలను కూడా ప్రదర్శించడానికి పి.వై.పి ఒక వేదికను అందిస్తుందని, దీన్ని అవకాశంగా తీసుకొని యువ అథ్లెట్లు రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయంగా పతకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజేతలకు పతకాలను, ప్రశంశ పాత్రలను వేణు గోపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భారత్ కుమార్, పి.వై.పి కో ఆర్డినేటర్ యాచ్నః బొబ్బిలి, స్పెషలిస్టు స్కేటింగ్ కొచ్చేస్ నూర్, దేవాన్ష్ మెహతా, రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే

- దేశంలోని అనేక పోరాటాలకు ప్రేరణ
- సీపీఐ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిజాం నిరంకుశ పాలనను భూస్వామ్య వ్యవస్థను కూకటివేళ్ళతో పెకించించి వేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రేరణనే దేశంలో అనేక ఉద్యమాలకు ఊపిరి పోసిందని పలువురు వక్తలు అన్నారు. ఆ పోరాట ఫలితంగానే ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యం రగిలి మెరుగైన తెలంగాణ పౌర సమాజం ఏర్పడిందని వారు పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 77వ వారోత్సవాల ముగింపు బహిరంగ సభ బుధవారం హైదరాబాద్‌లోని రావి నారాయణ రెడ్డి ఆడిటోరియంలో జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభకు జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్యపద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి.యూసుఫ్,రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఇటి.నరసింహా, కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, కళవేణ శంకర్, అరుణోదయ సాంస్కృతిక మండలి అధ్యక్షురాలు విమలక్క హాజరయ్యారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేదికపై ఆశీనులైయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని అధ్యక్షోపన్యాసం చేస్తూ దొరల పెత్తనం, భూస్వాముల అరాచకాలను వ్యతిరేకిస్తూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు అన్ని స్రవంతులు ఏకమైన సాగించిన సమరమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు. ఈ పోరాట ద్వారానే నిరకుంశ నిజాం పాలన పతనమై హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైందనిఎవరూ అవున్నా, కాదానా చరిత్రే ఇందుకు సాక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోని గాని, దేశ స్వాతంత్రోద్యమంలో గాని ఏ చరిత్ర లేని బిజెపి ఇటు కమ్యూనిస్టులను అటు మాజీ ప్రధానమంత్రి జవహార్‌లాల్ నెహ్రూను తప్ప గాంధీ మొదలు గాడ్సేవరకు వివేకానంద నుంచి విప్లవ కెరిటం భగత్‌సింగ్ వరకు అంతా తమ వారే అంటూ సొంతం చేసుకునే కుట్రకు తెరలెపిందని విమర్శించారు. కమ్యూనిస్టులు అన్న ఎర్రజెండా అన్నా ఇప్పటికీప్రజల్లో గుండెల నిండుగా ప్రేమాభిమానాలు ఉన్నాయని వాటిని ముందుకు తీసుకువెళ్లడమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరులకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. సయ్యద్ అజీజ్‌పాషా మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో నాడు 52 శాతం తెలుగు, ఆతర్వాత మరాఠ, కన్నడం వారు ఉంటే ముస్లింలు సంఖ్య కేవలం 10 శాతమేనన్నారు. దీంతో మెజార్టీ ప్రజలకు తమ మాతృభాషలో చదువుకునేందుకు కూడ అవకాశం లేకపోయిందని, దీంతో బాషా పరిరక్షణ ఉద్యమంగా ప్రారంభమై ఆతర్వాత నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం మారిందే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంమన్నారు. ఈ పోరాటంలో అన్ని వర్గా ప్రజలతో పాటు 10 శాతంగా ముస్లింల్లో 8 శాతం మంది ఇందులో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్నారన్నారు. ఈ పోరాటం హిందూ ముస్లిం మధ్య జరిగిన ఘర్షణ ఏలా అవుతుందో బిజెపి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశానికి 1947లో స్వాతంత్ర్యం లభిస్తే, నిజాం మాత్రం స్వాతంత్ర దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం చేస్తే కమ్యూనిస్టు సారధ్యంలో ఏడాది పాటు పోరాడి నిజాం పీచం అణిచివేసిందన్నారు. దీంతో హైదరాబాద్ సంస్థానం కమ్యూనిస్టుల వశం కాబోతుందన భయంతో నాడు కేంద్రం ఆపరేషన్ పోలో చేపట్టగా ఇటు వైపు గాని అటువైపు గాని చుక్క రక్తం బొట్టు నేలరాకుండనే సెప్టెంబర్ 17న కేంద్రం ముందు నిజాం మొకర్లిలిన విధానమే చీకటి ఒప్పందంలో భాగమనేది స్పష్టమైందని పేర్కొన్నారు.జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌తో పాటు రాజ్యాంగ బద్ధ సంస్థ లను చెరపట్టడంతో దేశం తీవ్ర సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రాజ్యాం గంతో పాటు వ్యవస్థల పరిరక్షణకు నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో కమ్యూనిస్టులు మరో అవిశ్రాంత పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# అవినీతిపై ఏసీబీ అధికారుల నిఘా !!

## విద్యుత్ శాఖలో పలువురిపై భారీగా ఆరోపణలు ?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యుత్ శాఖ అవినీతిమయమైందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నట్లు తెలిసింది. తాజాగా చేవెళ్ల విద్యుత్ ఏడీ రాజేశ్ ఇంట్లో ఏసీబీ సోదాలు చేయగా , రాజేశ్ బాత్ రూంలో సుమారు 20 లక్షల రూపాయలు లభ్యం అయ్యాయంటున్నారు. బీనామీల పేరు తో కొందరు అధికారులు భారీగా ఆస్తులు కొనేస్తున్నారు. తాజాగా కేటీపీపీలో ఏడీఈగా ఉద్యోగం చేస్తున్న ఏఈఈ సీవిల్ అధికారి గడ్డం బుచ్చయ్య పేరు తెర మీదికి వస్తోందని, ఈ అధికారుల పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోక తప్పదని ఉన్నతాధికారులకు ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినట్లు చెబుతున్నారు. కొందరు నిజాయితీగా పని చేస్తున్నట్లు కనిపిస్తున్నా మరి కొందరు మాత్రం ఇష్టానుసారంగా ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. టీజీ జెన్ కో కు చెందిన ఆస్తులను కూడా పలువురికి కేటాయించి వారి దగ్గర అమ్యామ్యాలను వదలడం లేదంటున్నారు. ఇలా 2 వేల మంది ని ఇబ్బంది పెట్టినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఉదా.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ భూములు కోల్పొయిన రైతుల దగ్గర కొందరు అధికారులు డబ్బులు కాజేస్తున్నారని ఏసీబీకి ఫిర్యాలు అందుతున్నట్లు సమాచారం.

ఇలా బీదల యొక్క కడుపు కొట్టి సంపాదించుకుంటున్నారు. అది కూడా జెన్ కో యొక్క ఆస్తులలో ప్రైవేటు వ్యక్తులకు అవకాశం ఇస్తు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కేటీపీఎస్ లో వినిపిస్తున్నాయి. ఇలా ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల్లో గడ్డం బుచ్చయ్య పేరు తెరపైకి రావడం విద్యుత్ శాఖ వర్గాల్లో చర్చనీయాంశం అవుతోంది. కాగా మరి కొందరు వైటీపీఎస్ లో అరాచకానికి తెర లేపుతున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము-కొంపల్లి, జిల్లా: మేడ్చల్, మల్కాజిగిరి
ప్రకటన
Lr నెం. 284/E1/KMC/QUOTATIONS/2025-26, తేదీ: 17-09-2025
కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణ (SWM) ప్రక్రియను మెరుగుపరచుటకు అవసరమైన క్రింది అంశాలపై అంచనాలు సిద్ధం చేయుట మరియు అవసరమైన యంత్రాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు/ ఏజెన్సీల నుండి ముద్రపూర్వక కొటేషన్లు ఆహ్వానించబడుచున్నవి. 1. వెయిబ్రిడ్జ్ 2. ట్రోమెల్ (16-40 మిమీ) 3. సార్టింగ్ కన్వేయర్ బెల్ట్ (సైట్ స్థితి ప్రకారం అవసరమైన పొడవు) 4. గార్డెన్ ష్రెడర్ 5. విండ్రో టర్నర్ 6. బేలింగ్ మెషిన్ 7. ష్రెడర్ 8. ఎయిర్ బ్లోవర్.
ఆసక్తి గల అభ్యర్థులు/ఏజెన్సీలు తమ ముద్రపూర్వక కొటేషన్లను తేదీ: 22-09-2025 సాయంత్రం 4.00 గంటలలోపు క్రింది సంతకాధికారి కార్యాలయానికి సమర్పించవలెను. సమర్పించిన కొటేషన్లు అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు సంబంధిత అభ్యర్థులు/ ఏజెన్సీలు సమక్షంలో తెరవబడును.
నిబంధనలు:- 1. పురపాలక సంఘం ఎటువంటి కారణం చెప్పకుండానే అన్ని కొటేషన్లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు కలిగియుంచును. 2. పురపాలక సంఘం కమిషనర్ నిర్ణయం తుదిగా మరియు బలవంతంగా పరిగణించబడును. 3. రేట్లు అన్ని పన్నులు(Cost+GST with %) కలుపుకొని ఇవ్వవలెను 4. కొటేషన్ చెల్లుబాటు సమర్పించిన తేదీ నుండి కనీసం 60 రోజులు ఉండవలెను. ఇన్ఫర్మేషన్ కొరకు 9963641985/7997994234 ని సంప్రదించగలరు.
DIPR.RO.No.8237-PP/CL/Advt/1/2025-26 , Dt: 17-09-2025
సం/- కమీషనర్, కొంపల్లి మునిసిపాలిటీ

## ఇంధన భద్రతా దిశలో కొత్త అధ్యాయం!

భారతదేశం ఇంధన భద్రతలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభించనుంది. దేశంలో ప్రైవేట్ రంగం ద్వారా మొదటిసారిగా ప్రైవేట్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ నిర్మాణం మొదలైన సందర్భం చారిత్రాత్మకంగా నిలిచింది. ఈ ప్రాజెక్ట్ కోసం మేఘా ఇంజనీరింగ్ %ండ% ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ కు ఒప్పందం అందింది, ఇది భారతదేశ భవిష్యత్తులో ఇంధన భద్రతను బలపర్చే పెద్ద అడుగు. మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 5,700 కోట్ల రూపాయలుగా ఉండగా, అదనపు ముడి చమురు భర్తీ ఖర్చు సుమారు పదకొండు వేల కోట్ల రూపాయలుగా అంచనా వేయబడింది. ఇది దేశంలో ఇప్పటివరకు ప్రైవేట్ రంగం తీసుకున్న అతి పెద్ద ప్రయత్నం.మేఘా ఇంజనీరింగ్ ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఐదు సంవత్సరాలు, నిర్వహణకు అరవై సంవత్సరాలు సమయం ఇచ్చారు. కర్ణాటక రాష్ట్రంలోని పాదూర్ ప్రాంతంలో రెండు మిలియన్ ఐదు వందల మెట్రిక్ టన్నుల సామర్థ్యమైన రిజర్వ్ నిర్మించడం, నిర్వహించడం ప్రధాన లక్ష్యం. ప్రాజెక్ట్ ప్రారంభమైన తర్వాత, ఇది భారతదేశంలోని ప్రస్తుత ఐదు మిలియన్ మూడు వందల మెట్రిక్ టన్నుల భద్రతా నిల్వలను గణనీయంగా విస్తరిస్తుంది. ప్రస్తుతం ఉన్న భద్రతా నిల్వ దేశీయ చమురు అవసరాలను ఎనిమిది నుండి తొమ్మిది రోజులపాటు మాత్రమే తీర్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. భారతదేశంలో ఇప్పటికే ఉన్న నిల్వల్లో ఒక భాగం పాదూర్లోనే ఉంచబడింది. దేశంలో భద్రతా నిల్వ వ్యవస్థను పర్యవేక్షించే సంస్థ ఈ ప్రాజెక్ట్ కోసం బిడ్డింగ్ ప్రక్రియను నిర్వహించింది. విజేతను నిర్ణయించడానికి ప్రాజెక్ట్ ఖర్చులో అడిగిన సహాయ ధరం పరిమాణమే ప్రమాణంగా తీసుకున్నారు. ఇది మొత్తం ఖర్చు మొత్తంలో మూడువేల నాలుగు కోట్ల రూపాయలలో ముప్పై శాతం వరకు పరిమితం చేయబడింది. మేఘా ఇంజనీరింగ్ ఇచ్చిన ప్రతిపాదన ఈ గరిష్ఠ పరిమితికి తక్కువగా ఉండడం వలన, ఇతర పోటీదారులను మించి విజేతగా ఎంపిక అయ్యింది. ప్రస్తుతానికి భారతదేశంలో మొత్తం భద్రతా నిల్వ సామర్థ్యం సుమారు ముప్పై తొమ్మిది మిలియన్ బ్యారెల్లుగా ఉంది, ఇది విశాఖపట్నం, మంగళూరు, పాదూర్ లలోని భూగర్భ గుహల్లో ఉంచబడింది. ఈ సంఖ్య ఇతర దేశాలతో పోలిస్తే తక్కువే. మేఘా ఇంజనీరింగ్ తో ఒప్పందం త్వరలో పూర్తి చేయబడుతుంది, ప్రభుత్వం పాదూర్లో రెండు వందల పదిహేను నాలుగు ఎకరాల స్థలాన్ని ఉచితంగా కేటాయిస్తుంది. ఒప్పందం ప్రకారం, కంపెనీ భాగంగా భద్రతా నిల్వలో చమురును భర్తీ చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో దేశానికి అవసరమైన భద్రతను అందించాలి.ఈ ప్రాజెక్ట్ ద్వారా భారతదేశం భవిష్యత్తులో ప్రైవేట్ రంగంలో ఇంధన భద్రతను మరింత బలపరచి, అత్యవసర పరిస్థితుల్లో సరఫరా లోపాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధమవుతుంది. ప్రైవేట్ నిల్వల నిర్మాణం ప్రభుత్వ భద్రతా నిల్వలకు అదనంగా నిల్వ సామర్థ్యాన్ని పెంచి దేశ ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమ, ఉద్యోగ అవకాశాలపై కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తుంది. ఇది భారతదేశాన్ని అంతర్జాతీయ మాండలికాల్లో మరింత బలమైన, విశ్వసనీయ దేశంగా నిలిపే దిశలో కీలకంగా ఉంటుంది. భారతదేశంలో మొదటి ప్రైవేట్ భద్రతా నిల్వ ప్రారంభం, దేశ కోసం చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. భవిష్యత్తులో దీని ద్వారా ఇంధన కొరత సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడం, అత్యవసర సమయంలో ప్రభుత్వం అవసరమైన ఇంధనాన్ని సమయానికి అందించడం సాధ్యమవుతుంది. ప్రైవేట్ రంగం దేశ అభివృద్ధిలో, భద్రతలో, పరిశ్రమల విస్తరణలో కీలకమైన భాగస్వామిగా మారడం ద్వారా దేశానికి కొత్త అవకాశాలను తెస్తుంది.ప్రైవేట్ రంగం ద్వారా ఇంధన భద్రతా నిల్వలు నిర్మించడం భారతదేశంలో ఒక కొత్త దిశను చూపిస్తోంది. ఇప్పటివరకు భద్రతా నిల్వలు కేవలం ప్రభుత్వ రంగం ద్వారా నిర్వహించబడ్డాయి. భవిష్యత్తులో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరల స్థిరత్వం, సరఫరా లోపాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రైవేట్ రంగం కూడా పాలుపంచుకోవడం అవసరం. ప్రైవేట్ భద్రతా నిల్వ నిర్మాణం ద్వారా దేశంలో నిల్వ సామర్థ్యం పెరుగుతుంది, అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వ ఆధారిత సరఫరాకు పూరకంగా నిలుస్తుంది. ప్రైవేట్ భద్రతా నిల్వల ప్రత్యేకత, ప్రభుత్వ నిల్వలతో పోలిస్తే, వీటిని వేగంగా, ఖర్చు తక్కువగా ఏర్పాటు చేయడం, నిర్వహించడం. ప్రైవేట్ రంగం తన సామర్థ్యం, నూతన సాంకేతిక విధానాలను వినియోగించి, భద్రతా నిల్వలను మరింత సమర్థవంతంగా నిర్వహించగలదు. భవిష్యత్తులో ఈ విధమైన ప్రాజెక్టులు దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రేరణగా నిలుస్తాయి. పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలుబీఅన్ని రంగాల్లో గణనీయమైన ప్రభావాన్ని చూపవచ్చు. ప్రైవేట్ భద్రతా నిల్వ నిర్మాణం ద్వారా భారతదేశం అంతర్జాతీయ భద్రతా ప్రమాణాల పరంగా మరింత సమర్థవంతమైన స్థితిలో నిలుస్తుంది. చమురు కొరత, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితుల కారణంగా సరఫరా లోపాలు వచ్చినా, దేశం అవసరమైన ఇంధనాన్ని స్వయంగా భద్రపరచగల సామర్థ్యాన్ని సంపాదిస్తుంది. ఇది కేవలం భద్రతా సాధనమే కాక, దేశ అభివృద్ధి, పరిశ్రమల విస్తరణకు ప్రధాన పునాది అవుతుంది.ప్రైవేట్ భద్రతా నిల్వ ప్రాజెక్ట్ భవిష్యత్తులో మరింత విస్తరించగల అవకాశాలను కలిగి ఉంటుంది. మొదటి ప్రాజెక్ట్ విజయవంతం అయిన తరువాత, ఇతర ప్రైవేట్ సంస్థలు కూడా ఈ రంగంలో పాల్గొని దేశ భద్రతా నిల్వలను మరింతగా పెంచడంలో సహకరించగలవు. ఈ విధంగా, ప్రైవేట్ భద్రతా నిల్వలు దేశ భద్రత, ఆర్థిక స్వావలంబన, సాంకేతిక విజ్ఞానం, పరిశ్రమల అభివృద్ధిఅన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రైవేట్ మరియు ప్రభుత్వ భద్రతా నిల్వల మధ్య తేడాలు, ప్రయోజనాలు, సవాళ్లను విశ్లేషించడం భారతదేశ ఇంధన భద్రతను మెరుగుపరచడంలో ముఖ్యమైన అంశం. ప్రభుత్వ ఎస్ పి ఆర్ లు ఇప్పటికే దేశానికి భద్రతా స్థాయి అందిస్తున్నాయి. ఇవి ప్రభుత్వ నిబంధనలు, నియంత్రణలు కింద నిర్వహించబడతాయి, భద్రతా ప్రమాణాలను కఠినంగా పాటించడం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ ఎస్ పి ఆర్ ల ద్వారా, అత్యవసర పరిస్థితుల్లో సమయానికి చమురు సరఫరా అందించడం, దేశ ఆర్థిక వ్యవస్థను రక్షించడం సాధ్యమవుతుంది.ప్రైవేట్ ఎస్ పి ఆర్ లు, ప్రభుత్వ ఎస్ పి ఆర్ లకు అదనంగా నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, కొత్త సాంకేతిక విధానాలను ఉపయోగించి భద్రతా నిల్వలను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, వేగంగా నిర్మాణం చేయడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. ప్రైవేట్ సంస్థలు సాంకేతిక పరిజ్ఞానం, నూతన విధానాల వినియోగంతో భద్రతా నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయగలవు.

ప్రైవేట్ ఎస్ పి ఆర్ ల ప్రధాన సవాలు, భద్రతా ప్రమాణాలను పూర్తి స్థాయిలో పాటించడం, ప్రభుత్వ అవసరాలను సమయానికి తీరుస్తూ ఆర్థిక వ్యయాన్ని సరిగా నిర్వహించడం. మరొక సవాలు, భవిష్యత్తులో భద్రతా నిల్వల నిర్వహణలో నష్టాలు లేదా ప్రకృతిసంబంధ సమస్యలు వచ్చే అవకాశాలను తగ్గించడం. అయితే, ఈ సవాళ్లను అధిగమించడం ద్వారా ప్రైవేట్ వి భారతదేశానికి మరింత స్థిరమైన భద్రతా స్థాయి ఇవ్వగలవు.

ప్రైవేట్ ఎస్ పి ఆర్ లు ప్రభుత్వ ఎస్ పి ఆర్ లకు అధిక సామర్థ్యం, వేగవంతమైన నిర్మాణం, నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, భవిష్యత్తులో పెట్టుబడులు మరియు పరిశ్రమల అభివృద్ధికి మద్దతు వంటి ప్రయోజనాలను ఇస్తాయి. ప్రభుత్వ ఎస్ పి ఆర్ లు కఠిన నియంత్రణ, భద్రతా ప్రమాణాలు, దేశ అత్యవసర పరిస్థితులలో భద్రతా నిల్వలు అందించడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. రెండు విధాల భద్రతా నిల్వల సమన్వయం భారతదేశ ఇంధన భద్రతను మరింత బలపరుస్తుంది.

ప్రస్తుతానికి భారతదేశంలో మొత్తం భద్రతా నిల్వ సామర్థ్యం సుమారు ముప్పై తొమ్మిది మిలియన్ బ్యారెల్లుగా ఉంది, ఇది దేశీయ చమురు అవసరాలను కేవలం ఎనిమిది నుండి తొమ్మిది రోజులపాటు తీర్చగలిగే స్థాయి. ఇదే సమయంలో, అమెరికా భద్రతా నిల్వ సామర్థ్యం 727 మిలియన్ బ్యారెల్లు, చైనా భద్రతా నిల్వ సామర్థ్యం 1.2 బిలియన్ బ్యారెల్లకు పైగా ఉంది. అంటే, భారత్ ఇంకా తక్కువ స్థాయిలో నిల్వలు ఉంచిన దేశంగా ఉంది. అమెరికా, చైనా లాంటి దేశాలు తమ భద్రతా నిల్వల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో చము రు సరఫరాను విశేషంగా భరోసా ఇచ్చే సామర్థ్యాన్ని కలిగివున్నాయి. భారతదేశంలో ప్రైవేట్ %వం% పి ఆర్ నిర్మాణం ద్వారా, నిల్వ సామర్థ్యం పెరుగుతూ, భవిష్యత్తులో అంతర్జాతీయ మాండలికాల్లో భారత్ స్థానం మరింత బలపడుతుంది.ప్రభుత్వ ఎస్ పి ఆర్ లకు అదనంగా ప్రైవేట్ ఎస్ పి ఆర్ లు భద్రతా సామర్థ్యాన్ని పెంచి, అత్యవసర పరిస్థితుల్లో సమయానికి చమురు అందించగలవు. ఇది దేశ ఆర్థిక స్థిరత్వం, పరిశ్రమల అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలను గణనీయంగా పెంచుతుంది.

# ప్రజాస్వామ్య విజయానికి మరోమారు నాంది

- నాటి నేతలు ఇచ్చిన నినాదాలు దేశానికి స్ఫూర్తి ప్రభోదాలు
- "జై జవాన్ జై కిసాన్" నుంచి స్వచ్ఛ భారత్ వరకూ ఆచరించదగ్గవే
- రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారుల సమన్వయం తప్పనిసరి.
- నమ్మకాన్నినిలబెట్టే బాధ్యత ఇరువురు తీసుకోవాల్సిందే
- తద్వారానే ఆధునిక కాలంలో కూడా దేశ అభివృద్ధిలో విజయసంకేతాలు




**ప్రశాంత్**
**9505168369**

ప్రజాస్వామ్యం అనేది ప్రజల కోసం, ప్రజలచే, ప్రజల కోసం నడిపే పాలన. ఇందు లో రాజకీయ నాయకులు (ఎన్నికల ద్వారా ఏర్పడే ప్రజా ప్రతినిధులు) మరియు ప్రభుత్వ అధికారులు (శాశ్వత కార్యనిర్వాహక యంత్రాంగం %–% ఐఎఎస్ , ఐపిఎస్, ఇతర సివిల్ సర్వెంట్స్) కీలక పాత్ర వహిస్తారు. ఈ ఇద్దరి మధ్య సమన్వయం ఉంటేనే పాలన విజయవంతంగా కొనసాగుతుంది.ప్రజాస్వామ్య బలం ప్రజల నమ్మకంలో ఉంది, ఆ నమ్మకాన్నినిలబెట్టే బాధ్యత రాజకీయ నాయకులు మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులపై సమానంగా ఉంటుంది. ఒకరు ప్రజల మనోభావాలను ప్రతిబింబిస్తారు, మరొకరు వాటికి కార్యరూపం ఇస్తారు. నాయకుల నిబద్ధత, అధికారుల నిజాయితీ కలిసినపుడే ప్రజాస్వామ్యం పరిణ విల్లుతుంది, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది.

రాజకీయ నాయకుడు ప్రజలచే ఎన్నుకోబడి వారి తరపున మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా చూసి, వాటికి పరిష్కారం కనుగొనే సంకల్పం వ్యక్తం చేస్తాడు. ఆయన నిబద్ధత ప్రజల విశ్వాసానికి ప్రతీక. ప్రభుత్వ ఉన్నతాధికారి పరి పాలనలో నైపుణ్యం కలిగి,నిజాయితీతో, నిష్పక్షపాతంగా పని చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయి. ఈ రెండు శక్తులు సమన్వయం చెందితే ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది. చరిత్రలోనే దీనికి గొప్ప ఉదాహరణ గ్రీన్ రివల్యూషన్, 1960–70లలో దేశం తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటు న్నప్పుడు, రాజకీయ నాయకులు రైతుల కోసం దృఢంగా కృషి చేసిన విధానం,ఆ సమయం లో లాల్ బహదూర్ శాస్త్రి "జై జవాన్ జై కిసాన్" అనే నినాదం రైతుల ప్రాముఖ్య తను తెలియజేశారు. ఇది నాయకత్వ నిబద్ధతకు ప్రతీక. అదే సమయంలో శాస్త్రవేత్తలు, అధికారులు ఆధునిక విత్తనాలు, ఎరువులు, నీటి పారుదల పద్ధతులు పరిచయం చేసి రైతుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచారు. ఇది అధికారుల నిజాయితీ, కర్తవ్య నిబద్ధతకు నిదర్శనం. ఈ కలయిక వల్ల దేశం ఆకలితో ఉన్న స్థితి నుండి స్వయం సమృద్ధి వైపు దూసుకెళ్లింది. ఇలాంటి విజ యాలు ఆధునిక కాలంలో కూడా కనిపించాయి. స్వచ్ఛ భారత్ మిషన్ దీనికి మంచి ఉదాహరణ, నాయకత్వం దేశాన్ని పరిశుభ్రం చేయాలనే లక్ష్యాన్ని ప్రజల ముందుంచింది. అధికార యం త్రాంగం అహర్నిశలు శ్రమించి గ్రామాలు, పట ్టణాల్లో లక్షలాది కుటుంబాలకు సౌక ర్యాలు కల్పించింది. ఫలితంగా వ్యాధులు తగ్గి, మహిళలకు గౌరవప్రదమైన జీవితం లభించింది. నాయకుడి దూరదృష్టి, అది కారుల అమలు నైపుణ్యం కలిసిన ప్పుడు సమాజంలో శాశ్వత మార్పులు ఎలా ఉంటాయో చూశాం. ప్రజాస్వామ్యంలో విధానపరమైన నిర్ణయాలు చాలా ముఖ్యమైనవి,ఒక సమస్యను పరిష్కరించడానికి నాయకుడు నిబద్ధత చూపి దానిని ప్రాధాన్యంగా పెట్టాలి. అదే సమయంలో అధికారి తన నిజాయితీతో, నిష్పక్షపాత దృక్పథం తో విధానాన్ని అమలు చేయాలి. ఉదాహరణకు, పల్లెటూరి అభివృద్ధి విషయంలో నాయకులు రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తాడు. నిర్మాణ నాణ్యత,పర్యవేక్షించన, కాలపట్టిక ప్రకారం పనులు పూర్తి చేయడం అధికారులు చూసుకుంటారు.ఇక్కడ నాయకుడి, అధికారి నిబద్ధత, నిజాయితీ కలిసినప్పుడు మాత్రమే గ్రామీణ అభివృద్ధి సాధ్యం అవుతుంది. ప్రజా స్వామ్యంలో నాయకుడు, అధికారి పరిస్థితిని అర్థం చేసుకుని సరైన మార్గనిర్దేశనం చేసి, తమ నిజాయితీని కాపాడుకుంటూ ప్రజల ప్రయోజనాలకు లోబడే విధంగా చర్యలు తీసుకోవాలి. ఇలా పరస్పర గౌరవం తో వ్యవహరించినప్పుడు వివాదాలు నివారించబడతాయి, ప్రజల విశ్వాసం నిలుస్తుంది.ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని సవరించుకోవాలి. ఒక అధికారి పొరపాటు చేస్తే దానిని అంగీకరించి సరిచేయాలి.ఉదాహరణకు, రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేనిదిగా జరిగితే అది కొద్ది రోజుల్లో పాడవుతుంది. ఇది అధికారుల నిర్లక్ష్యం కావొచ్చు, నాయకుల నిర్లక్ష్యం కావొచ్చు. కానీ ప్రజల ప్రయోజనం దెబ్బతిన్నప్పుడు బాధ్యత ఇద్దరూ తీసుకోవాలి. తప్పును సరిదిద్దే ధైర్యం ఉన్నప్పుడు మాత్రమే సమాజం సక్రమంగా నడుస్తుంది. నాయకుడికి గౌరవం రావాలంటే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలి. అధికారికి గౌరవం రావాలంటే తన విధిని సక్రమంగా నిర్వర్తించాలి. పదవి ఇచ్చే గౌరవం తాత్కాలికం,ప్రజల హృదయాల్లో నిలిచే గౌరవం శాశ్వతం. లాల్ బహదూర్ శాస్త్రి, టి.ఎన్. శేషన్ లాంటి వ్యక్తులు దీన్ని నిరూపించారు. శాస్త్రి రైతుల కోసం, దేశ రక్షకుల కోసం పనిచేసి ప్రజల హృదయాల్లో నిలిచారు. టిఎన్ శేషన్ ఎన్నికల విధానంలో అవసరమైన మార్పులు చేసి,దేశ ఎన్నికల చరిత్రలో నిలిచిపోయారు. వీరి ఉదాహరణలు నాయకుల,అధికారుల నిబద్ధత, నిజాయితీ సమాజాన్ని ఎలా మార్చగలవో చూపిస్తున్నాయి.ప్రజాస్వామ్య విజయానికి ముఖ్యమైనది సమన్వయం,నాయకుడు దూరదృష్టి చూపాలి, అధికారి దాన్ని ఆచరణలోకి తీసుకురావాలి. ఒకరి ఆలోచన మరొకరి నిజాయితీతో కలిసినపుడే సమాజం ముందుకు సాగుతుంది. రాజకీయ సంకల్పం, పరిపాలనా నిబద్ధత కలిసినప్పుడు గ్రీన్ రివల్యూషన్ వంటి విజయాలు చూశాము. స్వచ్ఛ భారత్ మిషన్ వంటి మార్పులు సాధ్యం అవుతాయి. అధికారుల ధైర్యం, నాయకుల దార్శనికత కలిసి నప్పుడు ప్రజాస్వామ్యం మరింత పటిష్టమవుతుంది.రాజకీయ నాయకులు,ప్రభుత్వ అధికారుల మధ్య సమన్వయం లేకపోతే పాలనలో ఆలస్యం,అభివృద్ధికి ఆటంకం కలుగుతూ ప్రజలు అసహనం,నమ్మకం కోల్పోతారు. ప్రజాస్వామ్యం అనేది కేవ లం ఓట్లతో ఏర్పడే వ్యవస్థ కాదు %–% అది బాధ్యతాయుతమైన నాయకత్వం మరియు కట్టుబాటు ఉన్న పరిపాలనతో కలిసి పనిచేసే శక్తివంతమైన మాధ్యమం. ఇందులో రాజకీయ నాయకులు మార్గదర్శకులలా, ప్రభుత్వ అధికారులు అమలు దారులలా వ్యవహరించాలి. ఈ ఇద్దరి మధ్య ఉన్న పరస్పర విశ్వాసం, సహకారం, సమన్వయం లేకుండా ప్రజాస్వామ్యంలో ఉద్దేశించిన ఫలితాలు సాధ్యం కావు.అందువల్ల ప్రజాస్వామ్యంలో నాయకుడు, అధికారి ఇద్దరూ ఒకరిని ఒకరు గౌరవిస్తూ ప్రజల కోసం కృషి చేయాలి. వాదోపవాదాలు తప్పవు,కానీ అవి ప్రజల మేలుకోసమే జరగాలి. స్వార్థం లేకుండా నిజాయితీగా పనిచేసినప్పుడే దేశం ఉన్నతమైన అభివృద్ధి పథంలో పయనిస్తుంది, ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేయబడుతుంది. ప్రజల హృదయాల్లో నిలిచే గౌరవం పొందబడుతుంది.

# పౌర సమాజం విస్మరిస్తున్న నిశబ్ద సంక్షోభం

- వ్యక్తి శ్రేయస్సు ప్రభావవంతమైన పనితీరుకు పునాది
- మానసిక ఆరోగ్య పరిస్థితుల తో ఆందోళన కలిగేలా ఆర్థిక నష్టం
- ఆలోచనలు, భావోద్వేగాలు, ప్రవర్తన లతో మరికొన్ని ఇబ్బందులు
- ఆర్థిక, రాజకీయ మరియు పర్యావరణాలతో మరింత పరిపక్వత
- . వర్క్బ్లస్ సర్వేలో మెంటల్ హెల్త్ అండ్ వెల్నెస్ కోషెంట్ వెల్లడి



**డా. ముచ్చుకోట. సురేష్ బాబు,**
**9989988912**

మానసిక ఆరోగ్యం ప్రజా ఆరోగ్యంలో అంతర్భాగంబీ ఇది మానసిక అనారోగ్యం లేకపోవడం కంటే ఎక్కువ. వ్యక్తి శ్రేయస్సు ప్రభావవంతమైన పనితీరుకు పునాది. ఇందులో మానసిక శ్రేయస్సు, మానసిక రుగ్మతలు నివారణ, చికిత్స మరియు పునరావాసం మానసిక ఆరోగ్యంలో భాగమే.


భారతదేశంలో మానసిక ఆరోగ్య సమస్యల భారం 10000 జనాభాకు 2443 వైకల్యం-సర్దుబాటు జీవిత సంవత్సరాలు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసిందిబీ 100000 జనాభాకు వయస్సు-సర్దుబాటు ఆత్మహత్య రేటు 21.1. 2012–2030 మధ్య మానసిక ఆరోగ్య పరిస్థితుల వల్ల కలిగే ఆర్థిక నష్టం 1.03 ట్రిలియన్ డాలర్లు అని అంచనా వేయబడింది. మానసిక ఆరోగ్య విధానం, 2014 నాణ్యమైన సేవా నిబంధనల కోసం భాగస్వామ్య హక్కుల ఆధారిత విధానాన్ని సమర్థిస్తుంది. మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం, 2017 మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల హక్కులను రక్షించడానికి, ప్రోత్సహించడానికి అలాగే నెరవేర్చడానికి సేవలను అందించడానికి చట్టపరమైన చట్రాన్ని అందిస్తుంది. ఇది ఐక్యరాజ్యసమితి వికలాంగుల హక్కుల సమావేశం కి అనుగుణంగా ఉంటాయి. జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం ఉద్దేశం మానసిక ఆరోగ్య, వెల్ నెస్ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ స్థాయిలో నాణ్యమైన సంరక్షణ అందించడం. డి అడిక్షన్ కేంద్రాలు, పునరావాస సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. మానసిక ఆరోగ్యాన్ని నిర్ణయించే వాటిలో ఆలోచనలు, భావోద్వేగాలు, ప్రవర్తన మరియు ఇతరులతో పరస్పర చర్యలు నిర్వహించే సామర్థ్యం వంటి వ్యక్తిగత లక్షణాలు ఉంటాయి. అదనంగా, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ మరియు పర్యావరణ కారకాలు నిర్దిష్ట మానసిక, వ్యక్తిత్వం, జన్యుపరమైన కారకాల వలె పాత్ర పోషిస్తాయి. మానసిక ఆరోగ్యానికి మద్దతుగా అవగాహన పెంచడం, ప్రయత్నాలను సమీకరించడం పరిస్థితిని పరిష్కరించడానికి అవసరం. మానసిక ఆరోగ్య ప్రచారంలో ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రోత్సహించి, ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించే వాతావరణాన్ని సృష్టించడం ఉంటుంది. జాతీయ మానసిక ఆరోగ్య విధానాలు చట్టపరమైన చట్రాల ద్వారా వాతావరణాన్ని కల్పించడం మానసిక ఆరోగ్య రుగ్మతల ప్రభావవంతమైన నిర్వహణకు, మానసిక ఆరోగ్య ప్రమోషన్ను నిర్ధారించడానికి విస్తృత దిశలను అందించడానికి అత్యవసరం. దీనికి బహుళ రంగాల తోడ్పాటుతో పాటు జాతీయ విధానం అవసరం. మానసిక ఆరోగ్య రుగ్మతల చికిత్సకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఇది మొత్తం ప్రభుత్వ విధానం ద్వారా ప్రమోషన్, నివారణ, చికిత్స, కోలుకోవడానికి సమగ్ర వ్యూహాలను కోరుతుంది. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ స్థాయిలో సాధారణ మానసిక రుగ్మతలకు ఖర్చుతో కూడుకున్న చికిత్స లభ్యత, ప్రాప్యతను ప్రోత్సహించడానికి విధాన రూపకర్తలను ప్రోత్సహించాలి. మానసిక ఆరోగ్యం అనేది చాలా కాలంగా పౌర సమాజం విస్మరిస్తున్న నిశ్శబ్ద సంక్షోభం. వర్క్బ్లస్ సర్వేలో మెంటల్ హెల్త్ అండ్ వెల్నెస్ కోషెంట్ అనేది ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా మానసిక అనారోగ్యాలు సర్వసాధారణం. మానసిక అనారోగ్యాలలో తేలికపాటి నుండి మితమైన మరియు తీవ్రమైన వరకు తీవ్రతలో తేడా ఉన్న అనేక విభిన్న పరిస్థితులు ఉన్నాయి. ఈ పరిస్థితులను వివరించడానికి రెండు విస్తృత వర్గాలను ఉపయోగించవచ్చు: ఏదైనా మానసిక అనారోగ్యం మరియు తీవ్రమైన మానసిక అనారోగ్యం. 2023 నేషనల్ మెంటల్ హెల్త్ సర్వేలో 42% కార్పొరేట్ భారతదేశంలో నిరాశ లేదా ఆందోళన రుగ్మతలతో బాధపడుతున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. డిప్రెషన్తో బాధపడుతున్న ముగ్గురిలో ఇద్దరు ఇప్పటికీ పనిలో లేదా కొత్త ఉద్యోగాల కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పది మందిలో ఒకరికి మాత్రమే ఎంప్లాయీ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ యాక్సెస్ ఉంది. భారతదేశంలో కేవలం వెయ్యికి పైగా నమోదిత కార్పొరేట్ సంస్థలు నిర్మాణాత్మక ఎంప్లాయీస్ అసిస్టెన్స్ ప్రోగ్రాంను కలిగి ఉన్నాయి. శ్రామిక శక్తిలో దాదాపు సగం మంది మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని సర్వే ఫలితాలు తెలుపుతున్నాయి, పురుషుల కంటే స్త్రీలు ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు. ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని శాస్త్రీయ పద్ధతిలో అర్థం చేసుకోవాలి, కార్యాలయంలో మానసిక ఆరోగ్యానికి కారణమయ్యే అంశాలు గుర్తించాలి, ఉద్యోగుల కోసం పరివర్తన విధానాలు కేంద్రీకృత మానసిక-ఆరోగ్య కార్యక్రమాలను ప్రోత్సహిస్తుంది. మంచి ఆరోగ్యం శ్రేయస్సు కోసం ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యం 3ని చేరుకోవడానికి సీఎస్ఆర్ నిధులు, వనరుల దృక్పథాన్ని పునర్నిర్వచించడంలో సహాయపడుతుంది. మరీ ముఖ్యంగా, మానసిక-ఆరోగ్య పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి వినూత్న పబ్లిక్, ప్రైవేట్ కమ్యూనిటీ-ఆధారిత భాగస్వామ్యం సృష్టికి ఇది మార్గదర్శకంగా పనిచేస్తుంది. నిమ్ హన్స్ 2022- 23 సర్వే ప్రకారం, దాదాపు 18% భారతీయ పెద్దలు ఏదో ఒక రకమైన మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇది దేశంలోనే 210 మిలియన్ల కంటే ఎక్కువ మంది బాధపడుతున్నారు, కొద్దిమందికి మాత్రమే అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మానసిక వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. భారతదేశంలోని 80% పైగా ప్రభుత్వ ఆసుపత్రులకు మానసిక వైద్యులు లేరు. చాలా మంది భారతీయ మానసిక వైద్యులు మెరుగైన అవకాశాల కోసం విదేశాలకు వెళ్లేందుకు ఇష్టపడుతున్నారు 150 కోట్ల జనాభా ఉన్న దేశంలో కేవలం 9,000 కంటే తక్కువ మంది మానసిక వైద్యులు ఉన్నారు. . మానసిక అనారోగ్యం భారతదేశంలో ఎక్కువగా నిషిద్ధ అంశంగా కొనసాగుతోంది. ఈ సంవత్సరం చివరి నాటికి భారతదేశంలో సుమారు 20 శాతం మంది మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని అంచనా వేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య లెక్కలు చూస్తే 56 మిలియన్ల భారతీయులు నిరాశతో బాధపడుతున్నారు, 38 మిలియన్ల మంది భారతీయులు ఆందోళన రుగ్మతలతో బాధపడుతున్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలలో ఆరోగ్యం, సామాజిక, మానవ హక్కులు, ఆర్థిక పరిణామాలపై గణనీయమైన ప్రభావాలతో మానసిక రుగ్మతల భారం పెరుగుతూనే ఉంది. నిరాశ, నిస్పృహ, బాధ, ఆనందం కోల్పోవడం, ఆత్మ విశ్వాసం కోల్పోవడం, నిద్ర లేమి, ఆకలి, అలసట, ఏకాగ్రత లేక పోవడం వంటివి ఈ మానసిక రుగ్మతలు కారణాలు. వీటి ప్రభావంతో మనుషులు ఆత్మహత్య చేసుకుంటారు . మానసిక రుగ్మతలు: నిరాశ (డిప్రెషన్), బైపోలార్ డిజార్డర్, మనోవైకల్యం( స్కిజోఫ్రెనియా) , సైకోసెస్, చిత్తవైకల్యం, ఆటిజం. నిరాశ, నిస్పృహ, మానసిక రుగ్మతలకు ఆరోగ్య పరంగా, సామాజికంగా బయట పడటానికి ప్రజలకు అవకాశం ఉన్నది. మానసిక ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక 2020–2023 ప్రజలందరికీ ఆరోగ్యాన్ని సాధించడంలో పూర్తిగా విఫలమైంది మానసిక ఆరోగ్యానికి మరింత సమర్థవంతమైన నాయకత్వం పాలన,సమాజ-ఆధారిత అమరికలలో సమగ్ర, అందరికి మానసిక ఆరోగ్యం, సామాజిక సంరక్షణ సేవలను అందించడం, అమలు , నివారణ కోసం వ్యూహాలు అమలు,సమాచార వ్యవస్థ, పరిశోధనలను బలోపేతం చేయలేక విఫలమయ్యింది.

# బైరాబీ-సైరాంగ్ రైల్వే - మిజోరాం రాష్ట్రానికి కొత్త జీవనాడి

**పట్ట. హరిప్రసాద్**
**8790 84 3009**

బైరాబీ -సైరాంగ్ రైల్వే లైన్ ఒక ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్. సైరాంగ్ నుండి 20 కి.మీ. దూరంలో ఉన్న మిజోరాం రాజధానిని మొదటిసారిగా భారతదేశ జాతీయ రైల్వే నెట్వర్కు అనుసంధానించింది. దీనిని సెప్టెంబర్ 13న మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. 2008 – 09లో మంజూరైన ఈ ప్రాజెక్ట్, రూ. 8,070 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించబడింది. ఇది మిజోరాం ప్రజల చిరకాల కల. ఈశాన్య ప్రాంత అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ప్రాజెక్టో ఐజ్వాల్ గౌహతి, అగర్తల, ఇటానగర్ తర్వాత భారతీయ రైల్వే నెట్వర్కో అనుసంధానించబడిన నాల్గవ ఈశాన్య రాజధాని నగరంగా మారింది. ఇది కేవలం ఒక ఇంజనీరింగ్ అద్భుతం మాత్రమే కాదు, జాతీయ సమగ్రతకు ఒక శక్తివంతమైన చిహ్నం, ఇంకా భారతదేశ "యాక్ట్ ఈస్ట్" విధానంలో ఒక కీలక భాగం.

**కఠినమైన సవాళ్ల నడుమ ఇంజనీరింగ్ అద్భుతం:** 51.38 కిలోమీటర్ల పొడవైన ఈ బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ నిర్మాణం, ఆధునిక ఇంజనీరింగ్ సామర్థ్యానికి నిదర్శనం. మిజోరాంలో పర్వతాలు, కొండలు, ఇంకా తరచుగా సంభవించే కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో ఈ ప్రాజెక్టు నిర్మించడం ఒక భారీ సవాలు. దట్టమైన అడవులు, లోతైన లోయలు, ఇంకా తరచుగా వచ్చే వర్షాలు వంటివి కార్మికులు, ఇంజనీర్లు ఎదుర్కొన్న ప్రధాన అడ్డంకులు. ఈ సవాళ్లను అధిగమించడానికి, ఇంజనీర్లు వినూత్న పద్ధతులను ఉపయోగించారు. ఈ ప్రాజెక్టో మొత్తం 48 సొరంగాలు ఉన్నాయి. వీటి మొత్తం పొడవు 12.85 కిలోమీటర్లు. అలాగే, లోతైన లోయలు, నదుల మీదుగా 55 ప్రధాన, 87 చిన్న వంతెనలతో కలిపి మొత్తం142 వంతెనలను నిర్మించారు. సొరంగాలు మొత్తం మార్గంలో ఈ బ్రిడ్జిలు 54% కంటే ఎక్కువ భాగాన్ని ఆక్రమించాయి. సైరాంగ్ సమీపంలో ఉన్న వంతెన నంబరు 144 ఒక ప్రత్యేకమైన నిర్మాణం. ఇది 114 మీటర్ల ఎత్తుతో ఢిల్లీలోని కుతుబ్ మినార్ కన్నా ఎత్తుగా ఉంది. ఇది దేశంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనగా గుర్తింపు పొందింది. ఈ లైన్లో నాలుగు కొత్త స్టేషన్లు ఉన్నాయి. అవి హోర్టోకీ, కౌన్పుయ్, ముఅల్ఖాంగ్, సైరాంగ్.



**స్థానిక ప్రజల మీద ప్రభావం–ఆర్థిక, సామాజిక మార్పు:** ఈరైల్వే లైన్ నిర్మాణం స్థానిక ప్రజల జీవితాలపై గణనీయమై ప్రభావాన్ని చూపుతుంది. దశాబ్దాలుగా మిజోరాంకు రోడ్డు మార్గం మాత్రమే అందుబాటులో ఉండేది. అది కూడా చాలా ప్రమాదకరమైనది. ఈ కొత్త రైలు మార్గం రోజువారీ జీవితాన్ని పూర్తిగా మార్చి వేసింది.ప్రయాణ సమయం, ఖర్చు తగ్గింపు: ఐజ్వాల్, సిల్చార్ మధ్య రోడ్డు ప్రయాణానికి ఏడు గంటలు పట్టేది, కానీ ఇప్పుడు రైలులో కేవలం మూడు గంటల్లోనే చేరుకోవచ్చు. దీనివల్ల ప్రజలు ప్రధాన నగరాల్లోని ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాలను సులభంగా పొందగలుగుతారు. భారతదేశంలో రెండవ అతి తక్కువ జనాభా కలిగిన రాష్ట్రం మిజోరాం అయినప్పటికీ, దేశంలో అత్యధిక క్యాన్సర్ కేసులు నమోదవుతున్న రాష్ట్రం ఇదే. చాలామంది రోగులకు చికిత్స కోసం గువహటి లేదా ఈశాన్య భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లడం తప్పనిసరి. రోడ్డు మార్గంలో వెళ్లాలంటే 14 గంటలకు పైగా సమయం పడుతుంది.అదే విమానాల్లో వెళ్లాలంటే చాలామందికి ఆ ఖర్చు భరించడం కష్టం. ఇప్పుడు ఇలాంటి బాధలు ఉండవు.

**స్థానికఆర్థిక వ్యవస్థకు ఊతం:** రైలు మార్గం వల్ల రైతులు, స్థానిక హస్తకళాకారులు జాతీయ మార్కెట్లను నేరుగా చేరుకోగలుగుతున్నారు. దీంతో వారు వ్యవసాయ వస్తువులు, సాంప్రదాయ హస్తకళలు లాంటి తమ ఉత్పత్తులను మరింత సమర్థవంతంగా, మెరుగైన ధరలకు అమ్ముకోగలుగుతారు. దీనివల్ల రవాణా ఖర్చు తగ్గడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా తగ్గుతాయి. అంతేకాకుండా మెరుగైన కనెక్టివిటీ పర్యాటకాన్ని పెంచుతుందని, తద్వారా ఆతిథ్యం, రవాణా రంగాల్లో కొత్త ఉద్యోగావకాశాలు సృష్టిస్తుందని అంచనా.

వ్యూహాత్మక ప్రాముఖ్యత: ఈ రైలు మార్గం భారతదేశ "యాక్ట్ ఈస్ట్" విధానంలో ఒక కీలక భాగం. ఈ విధానం ఆగ్నేయాసియా దేశాలతో దౌత్యపరమైన, ఆర్థిక, ఇంకా వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రైలు మార్గాన్ని భవిష్యత్తులో మయన్మార్ సరిహద్దులో ఉన్న హమాంగ్బుచ్చువ్ వరకు పొడిగించనున్నారు. ఇది భారతదేశం నిధులతో నిర్మించిన సిత్వే పోర్ట్ ద్వారా ఆగ్నేయాసియాకు నేరుగా వాణిజ్య మార్గాలను తెరుస్తుంది, ఈ ప్రాంతంలో భారతదేశ ఉనికిని, ప్రభావాన్ని మరింత పటిష్టం చేస్తుంది. ఈ కొత్త మార్గం మిజోరాంను "ఆగ్నేయాసియాకు గేట్వే"గా మారుస్తుంది. ఈ ప్రాజెక్ట్ పర్యావరణానికి జరిగిన నష్టాన్ని తగ్గించడానికి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అడవులు, వన్యప్రాణుల ఆవాసాలకు నష్టం జరగకుండా, సొరంగాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చారు.

**భవిష్యత్తు ప్రణాళికలు:** బైరాబీ – సైరాంగ్ లైన్ పూర్తి కావడం ఒక ముఖ్యమైన మైలురాయి, కానీ ఇది ఒక ప్రయాణానికి ఆరంభం మాత్రమే. అంతిమ లక్ష్యం ఈశాన్యంలోని అన్ని రాష్ట్రాల రాజధానులను జాతీయ రైల్వే నెట్వర్కు అనుసంధ –నించడం. ఈ ప్రాజెక్ట్, ఇంకా రాబోయే ప్రాజెక్టు ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారతదేశ దీర్ఘకాలిక నిబద్ధతను సూచిస్తున్నాయి.

బైరాబీ–సైరాంగ్ రైల్వే లైన్ ప్రారంభం మిజోరాంకు ఒక చారిత్రాత్మక ఘట్టం. ఇది రాష్ట్రాన్ని జాతీయ నెట్వర్కు అనుసంధానించి దాని రవాణా ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేసింది. ఇది కేవలం ఒక రైలు మార్గం కాదు. ఇది ఒక "పరివర్తన జీవనాడి". ఇది మిజోరాం ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చి అభివృద్ధికి తోడ్పడుతుంది. రవాణా ఖర్చులను తగ్గించి పర్యాటకాన్ని ఆకర్షిస్తుంది. అంతేకాకుండా ఇది ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి భారతదేశ నిబద్ధతను బలోపేతం చేస్తుంది. బైరాబీ – సైరాంగ్ లైన్ పురోగతి, సమగ్రతకు ఒక శక్తివంతమైన చిహ్నంగా నిలిచి, మిజోరాం, ఇంకా ఈశాన్య ప్రాంతం మొత్తానికి మరింత సుసంపన్నమైన, అనుసంధానిత భవిష్యత్తుకు మార్గం వేస్తుంది.

# బిజినెస్

## హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ సైక్లోథాన్ రెండవ ఎడిషన్‌కు శుభారంభం

హైదరాబాద్‌లో నవంబర్ 9, 2025న జరగనున్న హెచ్‌సీఎల్ సైక్లోథాన్ రెండవ ఎడిషన్ దేశంలో అత్యధికంగా ₹33.6 లక్షల బహుమతితో జరగనుంది. ఈ ఈవెంట్‌ను హెచ్‌సీఎల్ గ్రూప్, తెలంగాణ ప్రభుత్వం, సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఔటర్ రింగ్ రోడ్‌కి సమీపంలో ఏర్పాటు చేసిన మార్గాల్లో ప్రొఫెషనల్స్, అమెచ్యూర్స్ మరియు గ్రీన్ రైడ్ విభాగాల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించబడుతుంది. గతంలో 12,000 మందికి పైగా పాల్గొనగా, ఈసారి ఇంకా ఎక్కువ మంది రైడర్లకు అవకాశమివ్వాలని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ సైక్లోథాన్‌లో ప్రొఫెషనల్ సైక్లిస్టులు 52 కి.మీ రోడ్ రేస్‌లో పాల్గొనగా, అమెచ్యూర్స్‌కు 52 కి.మీ మరియు 23 కి.మీ విభాగాలు (రోడ్, ఎంటీబీ రెండూ) ఉన్నాయి. గ్రీన్ రైడ్ విభాగం పోటీ లేని కార్యక్రమంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి వయస్సు గలవారికి తగిన విభాగాలను రూపొందించి బహుమతులు, గుర్తింపులతో ప్రోత్సహిస్తున్నారు. అక్టోబర్ 26 వరకు %www.hclcyclothon.com% లో రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుంది.

ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ప్రారంభించిన జయేష్ రంజన్ మాట్లాడుతూ, హైదరాబాద్ సైక్లింగ్‌ను స్థిరమైన రవాణా విధానంగా ప్రోత్సహిస్తూ దేశానికి ఆదర్శంగా మారిందని అన్నారు. హెచ్‌సీఎల్ బ్రాండ్ స్ట్రాటజీ హెడ్ రజత్ చందోలియా ఈ సైక్లోథాన్ క్రీడా విలువల ప్రాతినిధ్యంగా అభివర్ణించారు. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి మణిందర్ పాల్ సింగ్ మాట్లాడుతూ, ఈ ప్రయత్నం




భారతదేశంలో సైక్లింగ్‌ను కేవలం వ్యాయామంగా కాదు, పోటీ క్రీడగా అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందని తెలిపారు.

## స్మిఫ్టి ఇండియా క్రెడిట్, ఫోన్‌పే కలిసి వ్యాపార రుణాలు ప్రారంభం



స్మిఫ్టి ఇండియా క్రెడిట్ మరియు ఫోన్‌పే కలిసి మైక్రో వ్యాపారులకు బాహుళ్యమైన రుణ అవకాశాలను అందించేందుకు భాగస్వామ్యం చేసుకున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా ఫోన్‌పేకు చెందిన లక్షలాది వ్యాపారులకు ఋణ సదుపాయం లభించనుంది, ముఖ్యంగా రెండవ, మూడవ స్థాయి పట్టణాలలో ఉన్న వ్యాపారులకు ఇది చాలా ఉపయుక్తంగా ఉంటుంది. ఈ రుణాలు ఊడలు లేకుండా, సులభంగా లభించడంతో చిన్న వ్యాపారుల అభివృద్ధికి మద్దతు లభించనుంది.స్మిఫ్టి ఇండియా క్రెడిట్ ఈ ఒప్పందంతో డిజిటల్ రుణ విభాగంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోనుంది. ఫోన్‌పేకు ఇది 45 మిలియన్లకు పైగా వ్యాపారుల కోసం ఆర్థిక సహాయాన్ని విస్తృతంగా అందించేందుకు మార్గం వేస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా గ్రామీణ మరియు పట్టణ శ్రేణిలో ఉన్న స్వయం ఉపాధి నడిపించే వ్యాపారులు ఆర్థికంగా స్వయం సంపన్నులవడానికి ఇది దోహదపడనుంది.

## తనీరా మియారా పండుగ సేకరణ ఆవిష్కరణ, ప్రత్యేక ఆఫర్లు




టాటా గ్రూప్‌కు చెందిన మహిళల పరంపరాగత వస్త్ర బ్రాండ్ అయిన తనీరా, తన కొత్త పండుగ సేకరణ "మియారా" ను విడుదల చేసింది. శుద్ధతకు పరిపూర్ణ ప్రతిబింబంగా రూపొందించిన ఈ సేకరణలో సంప్రదాయ నైపుణ్యాలు, ఆధునిక రూపకల్పనల కలయిక కనిపిస్తుంది. పట్టు మరియు పత్తి చీరలతో రూపొందించిన ఈ మియారా శ్రేణి, ప్రతి పండుగను మరింత ప్రత్యేకంగా మార్చేలా రూపొందించబడింది. 'ది గిఫ్ట్ ఆఫ్ ప్యూర్ లవ్' అనే ప్రచారంతో తనీరా చీరను ప్రేమకు ప్రతీకగా చూపించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

పండుగ సంబరాల సందర్భంగా తనీరా ప్రత్యేక ఆఫర్లు, బహుమతులు ప్రకటించింది. ₹10,000 విలువైన ప్రతి కొనుగోలుపై ₹1,000 విలువైన వౌచర్ లభిస్తుంది, తదుపరి కొనుగోలుపై వినియోగించుకోవచ్చు. ₹50,000 విలువైన కొనుగోలుపై 0.2 గ్రాముల తనిష్క్ బంగారు నాణెం ఉచితం. ఈ ఆఫర్ అక్టోబర్ 20, 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. అంతేకాకుండా, వినియోగదారులు తాము కోరుకున్న చీరను సమయానుసారం సులభంగా కొనుగోలు చేసేందుకు "గోల్డెన్ కోకూన్" పేమెంట్ ప్లాన్‌ను కూడా తనీరా ప్రవేశపెట్టింది. మియారా శ్రేణి ధరలు ₹6,499 నుండి ప్రారంభమవుతాయి. హైదరాబాదులోని అన్ని తనీరా షోరూములలో ఈ సేకరణ అందుబాటులో ఉంది.

## సామ్సంగ్ గెలాక్సీ ఎ06 5 జి పండుగ ఆఫర్ ప్రారంభం




పండుగ సీజన్ సందర్భంగా సామ్సంగ్ తన అతి తక్కువ ధరలో 5 జి స్మార్ట్‌ఫోన్ అయిన గెలాక్సీ ఎ06 5 జి ను ₹9899 ధరకు ప్రత్యేక ఆఫర్‌లో విడుదల చేసింది. ఇంకా తక్కువ ధరలో కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు నెలకు ₹909 ఈఎంఐ లో కూడా ఈ ఫోన్ లభించనుంది. 12 5 జి బ్యాండ్లను సపోర్ట్ చేసే ఈ ఫోన్, అన్ని టెలికాం నెట్‌వర్క్‌లతో సమర్థవంతంగా పనిచేస్తుంది. 25వా ఛార్జర్ (ధర ₹1399) కేవలం ₹299కి ఇవ్వబడుతోంది.గెలాక్సీ ఎ06 5 జి మల్టిటాస్కింగ్, గేమింగ్, వీడియో స్ట్రీమింగ్ వంటి అవసరాల కోసం మెడియాటెక్ డి6300 ప్రాసెసర్‌తో రాబోతోంది. 50 ఎంపి వెనుక కెమెరా, 2ఎంపి డెప్త్ కెమెరా, 8ఎంపి సెల్ఫీ కెమెరాతో స్పష్టమైన చిత్రాలు లభిస్తాయి. 6.7" హెచ్‌డిం డిస్‌ప్లే, 5000 ఎమ్‌ఏహెచ్ బ్యాటరీ, 25వా ఫాస్ట్ ఛార్జింగ్, ఐపీ54 రేటింగ్, వాయిస్ ఫోకస్ వంటి ఫీచర్లతో ఇది ఆకట్టుకునే ఫోన్. 4 సంవత్సరాల సెక్యూరిటీ అప్‌డేట్స్, 4 జనరేషన్ ఓఎస్ అప్‌గ్రేడ్స్‌తో ఇది దీర్ఘకాలిక వినియోగానికి అనుకూలంగా ఉంది.

## టాటా మోటార్స్ సిఎస్ఆర్ ద్వారా 1.47 మిలియన్లకు మేలు




టాటా మోటార్స్ తన 11వ వార్షిక సీఎస్‌ఆర్ నివేదికను విడుదల చేస్తూ, 25లో దేశవ్యాప్తంగా 1.47 మిలియన్ల మందికి మేలు జరిగిందని ప్రకటించింది. ఇందులో 56% లబ్ధిదారులు ఎస్సీ/ఎస్టీ వర్గాలకు చెందినవారుగా ఉన్నారు. "సంరక్షణ వర్గాలను విస్తరిస్తోంది" పేరిట విడుదలైన ఈ నివేదికలో సమగ్ర అభివృద్ధికి ప్రజలు, పాలసీ, లక్ష్యం మధ్య సమన్వయం ఎలా పనిచేస్తుందో వివరించారు. 109 ఆశాజనక జిల్లాల్లో పనిచేస్తున్న ఈ కార్యక్రమాలు మౌలిక మార్పుకు దోహదపడుతున్నాయి.నీటి వనరుల పునరుద్ధరణ, గ్రామీణాభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధి, హక్కుల కోసం పోరాటం, మల్న్యూట్రిషన్ నివారణ, విద్యలో పురోగతి, కార్మికుల సంక్షేమం వంటి అనేక రంగాల్లో సంస్థ మన్నించదగ్గ ఫలితాలు సాధించింది. ముంబయి, పూణె, పాల్ఘర్, ఉత్తరప్రదేశ్ జిల్లాల్లో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు లక్షలాది మందికి దీర్ఘకాలిక మేలు కలిగించాయి. సంస్థ దృష్టి నైతికతతో కూడిన వృద్ధి, సిస్టమిక్ చేంజ్ మరియు భాగస్వామ్యంపై కేంద్రీకృతమై ఉంది.

## ఎస్బీఐ జనరల్ అప్లో బయోమెట్రిక్ హెల్త్ స్కానింగ్ ప్రారంభం

SBI general INSURANCE

ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ మొబైల్ యాప్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ హెల్త్ ట్రాకింగ్ ఫీచర్ వినియోగదారులకు వారి ఆరోగ్య స్థితిని ముఖం లేదా వేలిముద్ర స్కాన్ ద్వారా తెలుసుకునే అవకాశం కల్పిస్తుంది. ఈ ఫీచర్ ద్వారా హార్ట్ రేట్, బీపీ, బిఎంఐ, బాడీ ఫ్యాట్, బాడీ వాటర్, శ్వాస రేటు, స్ట్రెస్ లెవల్స్ వంటి అనేక కీలక ఆరోగ్య పరిమాణాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఫిజికల్ సెన్సార్లు లేకుండానే కేవలం మొబైల్ కెమెరా ద్వారా సమాచారాన్ని పొందడం ఈ ఫీచర్‌ను వినూత్నంగా మార్చింది. ఈ సాంకేతికతను కేర్‌ప్లిక్స్ అనే సంస్థతో కలిసి అభివృద్ధి చేశారు.ఇది కేవలం ఆరోగ్య బీమా సేవలకు పరిమితం కాకుండా, ప్రజలను ఆరోగ్యాన్ని ముందుగానే జాగ్రత్తగా చూసుకునేలా చేయడం లక్ష్యంగా పనిచేస్తుంది. సంస్థ డిప్యూటీ సీఈఓ మొహమ్మద్ అరిఫ్ ఖాన్ తెలిపినట్టు, ఈ ఫీచర్ డిజిటల్ శక్తికరణకు మార్గం వేసి, వినియోగదారుల జీవితాలలో ఆరోగ్యాన్ని ప్రధానంగా నిలిపేలా చేస్తుంది. అలాగే, ఈ యాప్ ద్వారా ల్యాబ్ టెస్టులపై 5% తగ్గింపు కూడా లభిస్తుంది. ఇది సంస్థ డిజిటల్ మార్గంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది.

## పేటీఎం పోస్ట్‌పెయిడ్ యూపీఐ క్రెడిట్ లైన్ ప్రారంభం




పేటీఎం, సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో భాగస్వామ్యంలో 'ఇప్పుడే ఖర్చు చేయండి, వచ్చే నెల చెల్లించండి' సౌలభ్యాన్ని కలిగించే పేటీఎం పోస్ట్‌పెయిడ్ %-% యూపీఐ పై క్రెడిట్ లైన్ సేవను ప్రారంభించింది. ఈ కొత్త సదుపాయం ద్వారా వినియోగదారులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం, ఆన్‌లైన్ షాపింగ్, బిల్ చెల్లింపులు, రీఛార్జ్‌లు మరియు పేటీఎం యాప్‌లోనే బుకింగ్‌లను కూడా ఈ క్రెడిట్ లైన్ ద్వారా సులభంగా చేయవచ్చు. వినియోగదారులకు 30 రోజులు క్రెడిట్ గడువు ఇచ్చి, తదుపరి నెలలో చెల్లించుకునే సౌలభ్యం కల్పిస్తోంది.ఈ సేవ ప్రస్తుతానికి కొద్ది మంది ఎంపిక చేసిన వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉంది, త్వరలో దాన్ని పల్లెల వరకు విస్తరించనున్నారు. యూపీఐ ద్వారా ఈ క్రెడిట్ లైన్‌ను ఉపయోగించాలంటే, పేటీఎం యాప్‌లో పోస్ట్‌పెయిడ్ సెక్షన్‌కి వెళ్లి, కేవైసీ పూర్తి చేసి, సూర్యోదయ్ బ్యాంక్‌ను ఎంపిక చేసి, ఆధార్‌తో ప్రమాణీకరించి యూపీఐ పిన్ సెటప్ చేయాలి. ఈ విధంగా డిజిటల్ లావాదేవీల్లో క్రెడిట్ వినియోగాన్ని మరింత సులభతరం చేస్తూ, పేటీఎం ముందడుగు వేసింది.

## ఫెడ్ రేట్ల కోత అంచనాలు.. 25,300 ఎగువకు నిఫ

**ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గుతాయన్న అంచనాలతో దేశీయ మార్కెట్లు రెండోరోజూ లాభాల్లో ముగిశాయి**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వం- ుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ స్టాక్స్ సూచీలను ముందుకు నడిపించాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 25,300 ఎగువన ముగిసింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించవచ్చన్న అంచనాలు, భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి సూచీలకు బలాన్నిచ్చాయి. .సెన్సెక్స్ ఉదయం 82,506.40 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,380.69) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా



82,490.47 - 82,741.95 మధ్య ఓ మోస్తరు శ్రేణిలోనే కదలాడింది. చివరికి 313.02 పాయింట్ల లాభంతో 82,693.71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 91.15 పాయింట్ల లాభంతో 25,330.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.84గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బీఈఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతీ సుజుకీ, ట్రెంట్ షేర్లు ప్రధానంగా రాణించాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, ఐటీసీ, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఆసియా మార్కెట్లలో షాంఘై, హాంకాంగ్ మార్కెట్‌లు లాభపడగా.. దక్షిణ కొరియా, జపాన్ మార్కెట్లు నష్టాలు చవిచూశాయి. యూరోపియన్ మార్కెట్‌లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.07 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,665.82 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఎస్బీఐ రూ. 8,889 కోట్లకు యెస్ బ్యాంక్ షేర్లు విక్రయం

దేశంలోని అతిపెద్ద బ్యాంకైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), జపాన్‌కు చెందిన సుమిటోమో మిత్సూయి బ్యాంకింగ్ కార్పొరేషన్ (ఎస్‌ఎంబీసీ) కు యెస్ బ్యాంక్‌లో తన 13.18 శాతం వాటాను విక్రయించింది. ఈ విక్రయం ద్వారా ఎస్‌బీఐకి మొత్తం రూ. 8,888.97 కోట్లు లభించాయి. ఈ ఒప్పందానికి భారతీయ రిజర్వ్ బ్యాంకు మరియు పోటీ సంఘం నుండి అవసరమైన టుమ్ అనుమతులు లభించాయి.

ఎస్‌బీఐ 2020 మార్చిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పునర్ నిర్మాణ ప్రణాళికలో భాగంగా యెస్ బ్యాంక్‌లో అతిపెద్ద షేర్ హోల్డర్‌గా



మారింది. తర్వాత జూలై 2020లో ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్‌లో కూడా అదనంగా షేర్లు పొందింది. తాజా షేర్ విక్రయానికి అనంతరం, ఎస్‌బీఐ యెస్ బ్యాంక్‌లో 10.8 శాతం వాటాతో మిగిలి ఉంటుంది. ఈ లావాదేవీ భారత బ్యాంకింగ్ రంగంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద అంతర్జాతీయ పెట్టుబడిగా నిలిచింది.

ఎస్‌బీఐ ఛైర్మన్ సి.ఎస్. సెట్టి మాట్లాడుతూ, యెస్ బ్యాంక్ పునర్ నిర్మాణం ప్రభుత్వ, రిజర్వ్ బ్యాంకు మద్దతుతో జరిగిన గొప్ప భాగస్వామ్యం అని అన్నారు. యెస్ బ్యాంక్ అభివృద్ధికి సహకరించిన ప్రయాణంలో భాగస్వామిగా ఉండటం గర్వంగా ఉందని తెలిపారు. ఇప్పుడు ప్రపంచ స్థాయి నైపుణ్యంతో కూడిన ఎస్‌ఎంబీసీ సంస్థ భాగస్వామిగా రావడం యెస్ బ్యాంక్ భవిష్యత్తుకు ఊతమిస్తుందని చెప్పారు.

## ఇస్బీ ప్రపంచంలో ఐదవ స్థానం సాధించిన ఎమ్బీఏ కోర్సు

ప్రపంచంలో అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్‌వర్క్ అయిన లింక్డ్‌ఇన్ 2025 సంవత్సరానికి గానూ విడుదల చేసిన 'టాప్ ఎమ్బీఏ' జాబితాలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బి) ఐదవ స్థానాన్ని దక్కించుకుంది. గత సంవత్సరం 6వ స్థానంలో ఉన్న ఐఎస్బి, ఈ ఏడాది ఒక్క స్థానం మెరుగుపడింది. ఐఐఎమ్-కలకత్తా (16వ స్థానం), ఐఐఎమ్-అహ్మదాబాద్ (17వ స్థానం), ఐఐఎమ్-బెంగళూరు (20వ స్థానం) కూడా ప్రథమ 20లో చోటు దక్కించుకోవడం గర్వకారణం. ప్రపంచస్థాయిలో స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ మొదటి స్థానంలో నిలిచింది.

ఈ ర్యాంకింగ్‌ను రూపొందించడంలో ఐదు కీలక




అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు: ఉద్యోగ అవకాశాలు, పదోన్నతికి అవకాశం, నెట్‌వర్క్ బలాలు, నాయకత్వ సామర్థ్యం, వైవిధ్యం. భారతదేశపు ఎమ్బీఏ విద్యార్థులకు గ్లోబల్ స్థాయి-ంలో ఉన్నత స్థాయిలో అవకాశాలను ఈ కోర్సులు కల్పిస్తున్నాయని లింక్డ్‌ఇన్ పేర్కొంది. ఐఎస్‌బీ డీన్ మదన్ పిల్లుట్ల మాట్లాడుతూ, తమ కోర్సు విద్యార్థుల్లో నైపుణ్యం, నాయకత్వ గుణాలు పెంపొందించడమే కాకుండా, వారిలో భవిష్యత్‌కు సన్నద్ధతను కలిగిస్తుందని చెప్పారు.

లింక్డ్‌ఇన్ సీనియర్ ఎడిటర్ నిరాజితా బెనర్జీ మాట్లాడుతూ, ఒక ఎమ్బీఏ కోర్సు జీవితాన్ని మార్చే నిర్ణయం అవుతుందని చెప్పారు. ప్రోగ్రాం కేవలం పాఠ్యపద్ధతి కాకుండా, నెట్‌వర్కింగ్, నెపుణ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించే మార్గమని అన్నారు. విద్యార్థులు విద్యనంతర ప్రపంచంలో దారితీసే అవకాశాలను ముందుగా ఊహించి, తమ కెరీర్‌ను తీర్చిదిద్దుకునేలా ఈ జాబితా రూపొందించామని వెల్లడించారు.

## ఇల్నెస్ టు వెల్నెస్-ఎన్‌డిఎంసి ఆరోగ్య శిబిరం నిర్వహణ

భారతదేశంలో మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులుగా ఉన్న జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నాయి. వీటి ప్రమాదం ఇట్లు అందరికీ కనిపించకుండా ఉంటూ, ఎక్కువ వరకు లక్షణాలు కనిపించకపోవడం వల్ల వాటి తొలగింపు గడువు కోల్పోవడం సాధారణం అయింది. ఈ నేపథ్యంలో, ఇల్నెస్ టు వెల్నెస్ ఫౌండేషన్ మరియు యోలోహెల్త్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం ఎన్‌డిఎంసి కార్యాలయంలో జరిగింది. ఈ శిబిరం ద్వారా సమాజంలోని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు సులభంగా అందించబడ్డాయి, తద్వారా తమ ఆరోగ్యాన్ని ముందుగానే తెలుసుకుని, చికిత్స ప్రారంభించుకునే అవకాశం కలిగింది.

డాక్టర్ కేశవ్ చంద్ర, ఎన్‌డిఎంసి చైర్మన్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఆరోగ్య



పరిరక్షణలో ముందస్తు జాగ్రత్తల ప్రాముఖ్యతను తెలియజేశారు. క్యాంప్‌లో 23 రకాల పరీక్షలు నిర్వహించి, 200 మందికి పైగా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అనేక మందిలో మునుపే గుర్తించని రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులు గుర్తింపయ్యాయి. ఈ కార్యక్రమం ప్రజలలో జీవనశైలి మార్పులు, ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంచింది, ముందస్తు జాగ్రత్తలకు ప్రేరణ ఇచ్చింది.

యోలోహెల్త్ సంస్థ హెల్త్ ఏటీఎం అనే సాంకేతిక ఉపకరణాలను ఉపయోగించి, ఆధునిక వైద్య పరీక్షలను సులభంగా అందించటం ప్రారంభించింది. ఈ మెషీన్లు యు.ఎస్. ఎఫ్‌డిఏ మరియు యూరోపియన్ ప్రమాణాలను అనుసరించి, క్లౌడ్ ఆధారిత టెలిమెడిసిన్ ప్లాట్‌ఫాం ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తున్నాయి. ఇల్నెస్ టు వెల్నెస్ జాతీయ ప్రచారం 2014 నుండి దేశవ్యాప్తంగా ఆరోగ్య అవగాహన పెంచుతూ, సమాజాన్ని ఆరోగ్య దిశగా నడిపించేందుకు కృషి చేస్తోంది.

## అర్థ భారత్ గ్లోబల్ విస్తరణతో $3 బిలియన్ లక్ష్యం

హైదరాబాద్ ఆధారిత అర్థ భారత్ ఇన్వెస్ట్మెంట్ మేనేజర్స్ ఐఎఫ్‌ఎస్‌సి ఎల్‌ఎల్‌పి గ్లోబల్ విస్తరణకు ప్రణాళిక రూపొందిస్తూ, 2030 నాటికి %వి%3 బిలియన్ ఆస్తుల నిర్వహణ లక్ష్యాన్ని సాధించేందుకు దృష్టి పెట్టింది. ఇప్పటికే గిఫ్ట్ సిటీలో పెద్ద ఫండ్ మేనేజ్‌మెంట్ సంస్థగా నిలిచిన ఈ సంస్థ, మధ్యప్రాచ్య మార్కెట్లలో ప్రవేశించేందుకు అబూ ధాబి గ్లోబల్ మార్కెట్లలో కార్యాలయం ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ భారతీయ వలసదారులు మరియు సోవరైన్ ఫండ్స్ నుండి వస్తున్న పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా మరింత విస్తరణ లక్ష్యంగా ఉంది.

అర్థ భారత్ ఇప్పటికే గ్లోబల్ ఆపర్చ్యూనిటీస్ ఫండ్,

ARTHA BHARAT Investment Managers IFSC LLP

గ్లోబల్ మల్టిప్లయర్ ఫండ్ మరియు అబ్సల్యూట్ రిటర్న్ ఫండ్ వంటి ప్రీమియం ఫండ్లను నిర్వహిస్తోంది, ఇవి స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక పెట్టుబడులకు అనువుగా ఉన్నవి. సంస్థ నిధుల వృద్ధి కోసం మౌరిషస్‌లో కూడా కార్యాలయం ఏర్పాటు చేస్తున్నది, అంతే కాకుండా గిఫ్ట్ సిటీలో స్వంత కార్యాలయం కొనుగోలు చేసేందుకు ₹7.5 కోట్ల ఒప్పందం చేసుకుంది. ఈ విస్తరణ ద్వారా భిన్న ప్రాంతాల నుండి పెట్టుబడులను ఆకర్షించి, సంస్థ యొక్క ఆస్తుల పరిమాణం గణనీయంగా పెరగనున్నదని అంచనా వేస్తోంది.సచిన్ సవ్రీకర్, మేనేజింగ్ పార్టనర్, జిసిసి మార్కెట్లలో విస్తృత అనుభవంతో, నిఖార్సైన పెట్టుబడిదారులకు అత్యుత్తమ రిటర్న్స్ ఇవ్వాలని భావిస్తున్నారు. ఈ ప్రయత్నాలు సంస్థను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ రంగంలో నిలబెట్టడం, దశాబ్దాంతంలో %వి%3 బిలియన్ ఓయుఎం లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.

## పోకో ఫెస్టివ్ ఆఫర్లు: బిగ్ బిలియన్ డేస్ సేల్

హైదరాబాద్, సెప్టెంబర్ 17, 2025: పోకో ఇండియా ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ 2025లో ఫెస్టివ్ పిచ్చితనం ప్రచారంతో అద్భుతమైన 5జి స్మార్ట్‌ఫోన్ డీల్స్‌ను ప్రకటించింది. ఈ సేల్ సెప్టెంబర్ 22న ఫ్లిప్‌కార్ట్ ప్లస్ మరియు బ్లాక్ సభ్యులకు ప్రత్యేక ప్రీ-యాక్సెస్ తో ప్రారంభమవుతుంది, తర్వాత సెప్టెంబర్ 23న అందరికీ అందుబాటులో ఉంటుంది. పోకో ఎం7 5జి, ఎం7 ప్లస్ 5జి, ఎక్స్7 ప్రో 5జి మరియు ఎఫ్7 5జి వంటి ఫ్లాగ్‌షిప్ ఫోన్లు ఈ సేల్‌లో భారీ తగ్గింపులతో అందుబాటులో ఉంటాయి.

పోకో ఎం7 5జి, స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 2చిప్‌సెట్




మరియు 50ఎంపీ సోనీ కెమెరా వంటి ఆకర్షణీయ లక్షణాలతో మార్కెట్‌లో అత్యంత వేగవంతమైన 5జి ఫోన్లలో ఒకటిగా నిలుస్తుంది. ఎం7 ప్లస్ 5జి పెద్ద బ్యాటరీతో, 7000ఎమ్‌ఏహెచ్ సామర్థ్యంతో పాటు కొత్త 4జిబి ర్యామ్ వేరియంట్‌లో అందుబాటులోకి వచ్చింది. ఎక్స్7 ప్రో 5జి మరియు ఎఫ్7 5జి మోడల్స్ అత్యాధునిక హార్డ్వేర్, భారీ బ్యాటరీలు మరియు ఫాస్ట్ చార్జింగ్ సౌకర్యాలతో ప్రదర్శనలో నిపుణులు, పవర్ యూజర్లకు సరైన ఎంపికలు.

ఈ ఉత్సవ కాల ఆఫర్లు, బ్యాంకు కార్డులు, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు మరియు నో కాస్ట్ ఈఎంఐతో కలిసి వినియోగదారులకు అదనపు లాభాలను కల్పిస్తున్నాయి. పోకో సంస్థ ఈ సేల్ ద్వారా భారత యువతలో టెక్ ఉత్సాహాన్ని పెంచుతూ, 2025 బిగ్ బిలియన్ డేస్ సేల్‌ను మరచిపోలేని అనుభవంగా మార్చడానికి కృషి చేస్తోంది.

## బహ్రెయిన్‌లో ఆంధ్ర-తెలంగాణ పర్యటన, ఓడీవోపీ వాల్ ప్రారంభం



బహ్రెయిన్ రాజధాని మనామాలో సెప్టెంబర్ 17, 2025న భారత రాయబారి వినోద్ కే. జాకబ్ గారు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ పర్యాటక%-%ఒక్క జిల్లా ఒక ఉత్పత్తివాల్‌ను ఎంబసీ కన్సులర్ హాల్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ సభ్యసభ్యుడు డా. భీమ్ సింగ్, భారతీయ వలసవాదుల సంఘ సభ్యులు హాజరయ్యారు. భారత రాయబారి జాకబ్ ∩ ¬ ০ ˇ ɔ ప్రారంభోపన్యాసాన్ని తెలుగులో ఇచ్చారు. ఈ వాల్ ద్వయం రాష్ట్రాల పర్యాటక ప్రాధాన్యత, సంప్రదాయ కళలు మరియు ఓడీవోపీ ఉత్పత్తుల వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తోంది.ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ సాంస్కృతిక ప్రదర్శనలు, రుచికరమైన వంటకాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అలాగే, భారత ఎంబసీ నిర్వహిస్తున్న 'ఫోకస్ స్టేట్/యూనియన్ టెరిటరీ' కార్యక్రమంలో భాగంగా ఈ రెండు రాష్ట్రాలను రెండుమాసాలపాటు ప్రదర్శనలో ఉంచనున్నారు. ఎంబసీ అధికారికంగా 'ఎక్స్' (మాజీ ట్విట్టర్) ద్వారా ఈ వివరాలను పంచుకుంది. కార్యక్రమంలో ఓసిఐ, కెఐపి, ఎస్పిడిసి, పిబిబి వై వంటి ప్రధాన ప్రభుత్వ పథకాలను కూడా ప్రవాస భారతీయులకు వివరించారు.ఇంతకుముందు బహ్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయం ఈ ప్రోగ్రామ్ ద్వారా బీహార్, ఝూర ండ్, రాజస్థాన్, కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల పర్యాటక మరియు ఓడీవోపీ ఉత్పత్తులను ప్రోత్సహించింది.

## హైదరాబాద్‌లో సింటెక్స్ 'స్మార్ట్' ట్యాంక్ ప్రారంభం



నీటి నిల్వకు నూతన దిశగా సింటెక్స్ హైదరాబాద్‌లో 'స్మార్ట్' ట్యాంక్ ను విడుదల చేసింది. ఇది 100% ఫుడ్ గ్రేడ్ వర్జిన్ ప్లాస్టిక్‌తో తయారు చేసిన ఉత్పత్తిగా, కుటుంబాల ఆరోగ్యాన్ని కాపాడేలా ప్రత్యేకంగా రూపుదిద్దబడింది. ప్రస్తుతం మార్కెట్‌లో చాలా నీటి ట్యాంకులు తక్కువ ధరకు లభిస్తున్నా, అవి రీసైకిల్ ప్లాస్టిక్‌తో తయారవడం వల్ల ఆరోగ్యానికి హానికరం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బీపీఏ, ఫ్తాలేట్స్, బెంజీన్, ఫార్మాల్డిహైడ్ వంటి విషపదార్థాలు కలిగిన ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్, వంశపారంపర్య నష్టాలు, ఊపిరితిత్తుల సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.సింటెక్స్ 'స్మార్ట్' ట్యాంక్ ప్రత్యేకత ఏంటంటే, ఇది ఫ్లోర్ స్పేస్ తక్కువగా తీసుకునేలా తొంగవాటి డిజైన్‌తో రూపొందించబడింది. అపార్ట్‌మెంట్లు, చిన్న ఇళ్లకు, విద్యాసంస్థలకు ఇది అనుకూలంగా ఉంటుంది. 500 లీటర్లు, 750 లీటర్లు, 1000 లీటర్ల సామర్థ్యాల్లో అందుబాటులో ఉన్న ఈ ట్యాంకులు దీర్ఘకాలిక ఉపయోగానికి అనువుగా, అధిక నాణ్యతతో తయారు చేయబడ్డాయి. "సింటెక్స్ ఉత్పత్తులు కేవలం బలంగా ఉండటానికే కాదు, ఆరోగ్య రక్షణ కోసం కూడా ఉండాలి" అనే దృష్టితో కంపెనీ ఈ ఉత్పత్తిని ప్రవేశపెట్టింది. ఇప్పుడు హైదరాబాద్ లోని అన్ని సింటెక్స్ డీలర్ నెట్‌వర్క్ ద్వారా ఈ ట్యాంక్ కొనుగోలు చేయవచ్చు.

## వాట్సాప్ బిజినెస్ సమ్మిట్‌లో కొత్త సదుపాయాలు ప్రకటించెను



ముంబయిలో నిర్వహించిన రెండవ వాట్సాప్ బిజినెస్ సమ్మిట్లో వాట్సాప్ అనేక కొత్త ఫీచర్లు, టూల్స్‌ను ప్రకటించింది. వాట్సాప్ బిజినెస్ యాప్‌లో పేమెంట్స్ సదుపాయం అందుబాటులోకి వచ్చి, చిన్న వ్యాపారాలకు క్యూఆర్ కోడ్ ద్వారా నేరుగా చెల్లింపులు పొందే అవకాశాన్ని కల్పిస్తుంది. వినియోగదారులకు యాప్ నుంచే వ్యాపారాలకు కాల్ చేసే ఫీచర్ కూడా అందుబాటులోకి వచ్చింది, దీనివల్ల క్లిష్టమైన ప్రశ్నలకు ప్రత్యక్షంగా సహాయం పొందడం సాధ్యమవుతుంది. అంతేకాక, బిజినెస్ ఏఐ వాడకంతో, వినియోగదారులు వాయిస్ కాల్ ద్వారా ఏఐ అసిస్టెంట్‌తో మాట్లాడి తమ ప్రశ్నలకు సమాధానాలు పొందగలుగుతారు.ఇక వ్యాపారులు తమ మార్కెటింగ్ క్యాంపెయిన్‌లను ప్రకటనల నిర్వాహకుడు ద్వారా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకే చోట నిర్వహించుకునే అవకాశాన్ని పొందుతున్నారు. ఇక స్టేటస్ ట్యాబ్‌లో వ్యాపారాలు మరియు క్రియేటర్లు తమను ప్రచారం చేసుకునేలా ప్రమోషన్లు, చానల్ సబ్‌స్క్రిప్షన్లు వంటి ఫీచర్లు కూడా ప్రవేశపెట్టబడ్డాయి. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, చిన్న వ్యాపారాలు ఇప్పుడు ఒకే ఫోన్ నంబర్‌తో బిజినెస్ యాప్ మరియు బిజినెస్ ప్లాట్‌ఫామ్ రెండింటినీ ఒకేసారి వాడుకునే అవకాశం పొందాయి. ఇటువంటి పరిష్కారాలతో, వాట్సాప్ ప్రజలకు మాత్రమే కాకుండా ప్రభుత్వ సేవలకు కూడా డిజిటల్ గేట్‌వేగా మారుతోంది %-% ఆంధ్రప్రదేశ్ "మనా మిత్ర" వంటి బాట్స్ ద్వారా ఇప్పటికే లక్షల మంది పౌరులు 700కి పైగా సేవలు పొందుతున్నారు.

## మాక్సివిజన్ 65వ దవాఖానా ప్రారంభం, కొంపల్లి ప్రత్యేక కేంద్రం




మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్, దేశవ్యాప్తంగా తన 65వ ఆసుపత్రి మరియు హైదరాబాద్‌లో 13వ కేంద్రాన్ని కొంపల్లిలో ప్రారంభించింది. 7000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ఆధునిక కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ఉపసభాపతి రఘురామ కృష్ణ రాజు గారు మరియు సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి గారు ప్రారంభించారు. ఆసుపత్రిలో రోబోటిక్ ఆధారిత కంటిపోటు శస్త్రచికిత్స, లేసిక్, రెటినా, గ్లౌకోమా, పిల్లల కంటి వైద్యం, కార్నియా ట్రాన్స్‌ప్లాంట్, ఒక్యులోప్లాస్టీ తదితర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. అధునాతన డయాగ్నస్టిక్ టూల్స్, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఇది మాక్సివిజన్ అత్యుత్తమ సాంకేతిక కేంద్రంగా రూపుదిద్దుకుంది.ఈ ఆసుపత్రి ప్రారంభం, మాక్సివిజన్ యొక్క హైదరాబాద్ మరియు తెలంగాణలో 20 కొత్త కేంద్రాలు ప్రారంభించే లక్ష్యంలో భాగం. ఎన్‌హెచ్ 44 మరియు ఔటర్ రింగ్ రోడ్ ద్వారా బాగా అనుసంధానమైన కొంపల్లి ప్రాంతం, నివాస ప్రాధాన్యం పెరుగుతున్న ప్రాంతాలైన సుచిత్ర, దులపల్లి, జీడిమెట్ల, బొలారం, కందలకోయ వంటి ప్రాంతాల ప్రజలకు చేరువగా ఉంటుంది. ప్రజలకు సేవలలో భాగంగా, అక్టోబర్ 31, 2025 వరకు ఉచిత కంటి పరీక్షలు మరియు ఆప్టికల్స్ మరియు క్యాష్ సర్జరీలపై 15% డిస్కౌంట్ కూడా అందిస్తున్నారు.

## పేపర్ టెక్ 2025: పేపర్ రంగంలో నూతనతకు నూతన దిశ




హైదరాబాద్‌లో జరిగిన పేపర్ టెక్ 2025 సమావేశంలో భారత పేపర్ పరిశ్రమను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా కీలక చర్చలు జరిగాయి. "ఇండియన్ పల్ప్ అండ్ పేపర్ ఇండస్ట్రీని వరల్డ్ క్లాస్ చేయండి" అనే థీమ్‌తో ఈ రెండురోజుల సదస్సు నిర్వహించబడింది. పేపర్ రంగంలో నూతన ఆవిష్కరణలు, రీసైక్లింగ్ మరియు ఎనర్జీ ఎఫిషియెన్సీ అంశాలపై పలు ప్రముఖులు తమ అభిప్రాయాలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పలు పరిశ్రమలకు అవార్డులు ప్రదానం చేయగా, ప్రముఖ పరిశ్రమ ప్రముఖుడు ఎన్. గోపాలరత్నంను సత్కరించారు. సమ్మేళనం ద్వారా పరిశ్రమలో టెక్నాలజీ వినియోగం, నూతన ఉత్పత్తుల దిశగా మార్పులపై దృష్టి సారించబడింది.

## హ్యూండాయ్ కంపెనీ - కార్మిక సంఘం మధ్య జీతాల ఒప్పందం



హ్యుండాయ్ మోటార్ ఇండియా మరియు యునైటెడ్ యూనియన్ ఆఫ్ హ్యుండాయ్ ఎంప్లాయీస్ మధ్య 2024 నుంచి 2027 వరకు అమలులో ఉండే దీర్ఘకాలిక జీతాల ఒప్పందం విజయవంతంగా కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా ఉద్యోగులకు నెలకు ₹31,000 జీతం పెంపు మూడు దశలలో (55%, 25%, 20%) ఇవ్వనున్నారు. ఇది ఆటోమొబైల్ పరిశ్రమలో అత్యుత్తమంగా నిలిచింది. దీనితో పాటు, హ్యూండాయ్ సంస్థ ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాల్లోనూ ముందుంది. సంస్థ పనితీరు అభివృద్ధిలో ఉద్యోగుల పాత్రకు గౌరవం తెలిపిన హ్యూండాయ్, ఈ ఒప్పందం ద్వారా పరస్పర విశ్వాసాన్ని బలపరిచింది.

## ఐఐటీ మద్రాస్ - సన్ లైఫ్ సంయుక్తంగా మధుమేహ పరిశోధన




సన్ లైఫ్ గ్లోబల్ సొల్యూషన్స్ మరియు ఐఐటీ మద్రాస్ మధు-ుమేహ వ్యాధి ముందస్తు నిర్ధారణ కోసం సంయుక్తంగా పరిశోధన ప్రారంభించాయి. ఈ ప్రాజెక్ట్‌లో "పాన్‌క్రియాస్టాటిన్" అనే నవీన బయోమార్కర్‌ను ఉపయోగించి ప్రీ-డయాబెటిస్ స్థితిని త్వరగా గుర్తించడంపై దృష్టి పెట్టనున్నారు. ప్రస్తుత రక్త పరీక్షలు రోగం పూర్తిగా అభివృద్ధి చెందిన తర్వాతే గుర్తించగలగటం వల్ల, ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అవకాశం కోల్పోతున్నారు. ఈ పరిశోధన ద్వారా 10%-%12 జన్యు మార్కర్లను పరిశీలించనుండగా, చిన్న వయసులోనే మధుమేహ ప్రమాదాన్ని అంచనా వేయగల సామర్థ్యాన్ని అభివృద్ధి చేయనున్నారు.భారతదేశంలో సుమారు 15% ప్రజలు ప్రీ-డయాబెటిక్ స్థితిలో ఉన్నారు. వీరిని ముందుగా గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటే, పూర్తి స్థాయి మధుమేహం రాకుండా నివారించవచ్చు. ఐఐటీ మద్రాస్ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈ పరిశోధన జరుగుతుండగా, దీని ఫలితాలు ప్రజారోగ్య విధానాలను ప్రభావితం చేయగలవని ఆశిస్తున్నారు.

## టాటా ప్లేలో కార్టూన్ నెట్‌వర్క్ ఫరెవర్ వ్యామోహంతో ప్రారంభం




టాటా ప్లే మరియు వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ కలిసి "కార్టూన్ నెట్‌వర్క్ ఫరెవర్" అనే కొత్త ప్లాట్‌ఫార్మ్ సేవను ప్రారంభించారు. ఇది టామ్ – జెర్రీ, స్కూబీ డూ, డెక్స్టర్స్ లాబొరేటరీ, పవర్‌పఫ్ గర్ల్స్, బేబీ లూనీ ట్యూన్స్ వంటి ఐకానిక్ కార్టూన్ షోలు 24x7గా అందించే ప్రకటనల రహిత సేవ. ఈ సేవ ఇంగ్లీష్, హిందీ భాషల్లో అందుబాటులో ఉంది. టీవీతో పాటు టాటా ప్లే మొబైల్ యాప్‌లో కూడా వీక్షణం సాధ్యపడుతుంది, దీనివల్ల ప్రయాణంలోనూ వినోదాన్ని ఆస్వాదించవచ్చు. రోజుకు రూ.2కి ఈ సేవ అందుబాటులో ఉంటుంది.టాటా ప్లే అధికారి పల్లవి పూరి మరియు వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ మేనేజింగ్ డైరెక్టర్ అర్జున్ నోహ్వార్ ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ, ఈ క్లాసిక్ కార్టూన్‌లను తిరిగి తెచ్చి వ్యామోహాన్ని, బాల్యపు జ్ఞాపకాలను కొత్త తరానికి పరిచయం చేయడం గర్వకారణమన్నారు. టాటా ప్లే ప్రస్తుతం 50కి పైగా విలువ ఆధారిత సేవలు అందించడంతో పాటు, అన్ని వయసుల వారికి అనువైన వినోదాన్ని అందిస్తోంది.



ఒక రాజ్యం యొక్క కీర్తి యుద్ధాలలో మాత్రమే కాదు, దాని ప్రజల శ్రేయస్సులో కూడా వ్రాయబడింది." -కృష్ణదేవరాయ



"ధైర్యం కిరీటాన్ని అడగదు - అది దానిని సంపాదిస్తుంది."
-రాణి రుద్రమ దేవి



"అణచివేతలో ఉన్న రాజభవనంలో కంటే స్వేచ్ఛతో అడవిలో నివసించడానికి నేను ఇష్టపడతాను."
-మహారాణా ప్రతాప్

# నిజాం పాలనలో ఎన్నో దారుణాలు

● దేశాన్ని ఏకం చేసిన ఘనుడు పటేల్ ● ఆయన ఉక్కుసంకల్ప బాటలోనే నడుస్తున్నాం ● అణు ముప్పులకు నవ భారతం భయపడదు! ● స్వదేశీ వస్తువులనే వినియోగించాలని పిలుపు ● మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోదీ



థార్: హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలన సమయంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మధ్యప్రదేశ్లోని థార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో బుధవారం ఆయన మాట్లాడారు. భారతదేశంలోని కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు పుట్టినరోజు సందర్భంగా తనను ఆశీర్వదించారని చెప్పారు. అందుకు తానేంతో కృతజ్ఞుడినని చెప్పారు.

"1948లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని దేటశం చూసింది. ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. భారతదేశ గౌరవం తిరిగి నిలబెట్టింది. దీనికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం. అక్కడ గొప్ప వేడుకలు జరుగుతున్నాయి. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదు" అని మోదీ తెలిపారు.

స్వదేశీ వస్తువులనే వినియోగించాలని మోదీ పిలుపునిచ్చారు. ఇది పండుగల



కాలమని, స్వదేశీ మంత్రాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. దానిని మన జీవితాల్లో చేర్చుకోవాలని చెప్పారు. "మీరు ఏది కొనుగోలు చేసినా, అది మన దేశంలోనే తయారు చేసి ఉండాలి. ఎవరైనా భారతీయుల చెమటను భరించాలి అని నా 140 కోట్ల మంది తోటి దేశస్థులకు నేను వినయంగా అభ్యర్థిస్తున్నాను. అది నా భారతదేశ నేల పరిమళాన్ని కలిగి ఉండాలి" అని మోదీ అన్నారు.

**ఆపరేషన్ఆసిందూర్పై ప్రశంసలు..** అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. "ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదు" అని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు నాడు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైనికుల ధైర్యసాహసాల గురించి కూడా ప్రధాని మాట్లాడారు. "భారతమాత భద్రత దేశ అత్యున్నత ప్రాధాన్యం. పాకిస్థాన్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు మన కుమార్తెలు, సోదరీమణుల గౌరవాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా స్పందిస్తూ, మేము ఉగ్రవాద లాంచ్ ప్యాడ్లను ధ్వంసం చేశాం. అనేక మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం" అని మోదీ తెలిపారు. మన ధైర్య సైనికులు పాక్ను మోకాళ్లపైకి తెచ్చారని చెప్పారు.

**దేశంలోని తొలి పీఎం పార్కుకు మోదీ శంకుస్థాపన :** అంతకుముందు దేశంలోని మొట్టమొదటి ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ రీజియన్ అండ్ అప్పారెల్ (పిఎం మిత్రా) పార్కుకు మోదీ శంకుస్థాపన చేశారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ ప్రచారాలను కూడా ప్రారంభించారు. మధ్యప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్ప్రదేశ్, మహారాష్ట్రలోని ఏడు ప్రదేశాలలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, సౌకర్యాలతో పెద్ద ఎత్తున వస్త్ర తయారీ కేంద్రాలను స్థాపించడానికి కేంద్రం %ూవీ% మిత్రా పథకాన్ని ప్రారంభించింది.

థార్ జిల్లాలోని భైన్సోలా గ్రామంలో దాదాపు 2,158 ఎకరాల్లో పీఎం మిత్రా పార్క్ నిర్మాణం జరుగుతోంది. ఇది ప్రపంచ స్థాయి సౌకర్యాలతో కూడి ఉంటుంది. పత్తి ఉత్పత్తిదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది.

20 మెగా లీటర్లు పర్ డే ) కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్, 10 మెగావోల్ట్-ఆంపియర్ల సోలార్ పవర్ ప్లాంట్, నిరంతర నీరు, విద్యుత్ సరఫరా, ఆధునిక రోడ్లు, 81 ప్లగ్-అండ్-ప్లే యూనిట్లు వంటి సౌకర్యాలను ఈ పార్కులో అభివృద్ధి చేస్తుంది కేంద్ర ప్రభుత్వం.

ధర్ జిల్లాలో పీఎం మిత్రా పార్కు ప్రారంభించిన సందర్భంగా బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్కు చెందిన ఐకానిక్ మహేశ్వరి చీరలను ప్రశంసించారు. ఈ ప్రాంతంలో వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పార్కు ప్రారంభించారు. దేవి అహల్యాబాయి హోల్కర్ వారసత్వాన్ని గుర్తుచేసుకుంటూ, మహేశ్వర్ కోటల నుండి ప్రేరణ పొందిన తొమ్మిది గజాల డ్రేప్ను నేయమని కళాకారులను కోరడం ద్వారా ఆమె మొదటి మహేశ్వరి చీరను తయారు చేసిందని ఆయన అన్నారు.

ప్రజా ర్యాలీని ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రధానమంత్రి మోదీ ఇలా అన్నారు, "ఈ రోజు, నా తల్లులు మరియు సోదరీమణుల నుండి ఏదో ఒకటి డిమాండ్ చేయడానికి నేను ఇక్కడకు వచ్చాను... మీరందరూ ఈ శిబిరాలకు (స్వస్త్ నారీ సశక్తి పరివార్)



ఎటువంటి సంకోచం లేకుండా హాజరు కావాలని నేను అడుగుతున్నాను... ఈ శిబిరాల్లోని అన్ని పరీక్షలు ఉచితం. ఎటువంటి రుసుము ఉండదు. పరీక్షలు మరియు మందులు ఉచితం... రాష్ట్ర ఖజానా మీ ఆరోగ్యం కంటే ముఖ్యం కాదు... మరియు ఆయుష్మాన్ కార్డ్ మీకు తదుపరి చికిత్సలకు సహాయం చేస్తుంది... ఈ ప్రచారం ఈరోజు ప్రారంభమై అక్టోబర్ 2న విజయ దశమి వరకు కొనసాగుతుంది... దయచేసి మీ ఆరోగ్యం కోసం కొంత సమయం కేటాయించండి... లక్షలాది శిబిరాలు నిర్వహించబడతాయి. దయచేసి వీలైనంత ఎక్కువగా వాటిని సందర్శించండి... అన్ని తల్లులు మరియు సోదరీమణులకు 'ఆప్కా బేటా ధార్ ఆయ థా' అని చెప్పండి..."

**మోడీఆపెద్ద సంక్షేమ ప్రయత్నం :** ప్రధానమంత్రి మోదీ ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద నిధులను దేశవ్యాప్తంగా అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేస్తారు, తల్లి మరియు బిడ్డలపై అవగాహన పెంచడానికి సుమన్ సఖి చాట్బాట్ను ప్రారంభించారు. ఆరోగ్యం, మరియు 'స్వస్త్ నారీ సశక్త పరివార్' మరియు '8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్' ప్రచారాలను కూడా ప్రారంభించింది.

ధర్లో 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్' మరియు '8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్' ప్రచారాలను ప్రారంభించారు ప్రధానమంత్రి. మాతృ వందన యోజన కింద నిధులను దేశవ్యాప్తంగా అర్హతగల మహిళల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేస్తారు. దేశంలోని దాదాపు 10 లక్షల మంది మహిళలు ప్రయోజనం పొందుతారు.



## కాలుష్యం చేసే వారిని జైలుకు పంపండి'

వాయు కాలుష్యంపై సుప్రీం ఆదేశాలు!

ముందస్తు ప్రణాళిక చేస్తోవాలని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : శీతాకాలం ప్రారంభానికి ముందు వాయు కాలుష్యాన్ని నివారించడానికి మూడు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాయు కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి ఒక ప్రణాళికను రూపొందించాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులకు బుధవారం ఆదేశాలు జారీ చేసింది.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కెవినోద్ చంద్రన్లతో కూడిన ధర్మాసనం కాలుష్య నియం త్రణ బోర్డుల్లో ఖాళీల గురించి రాష్ట్రాలను ప్రశ్నించింది. ఉత్తర్ప్రదేశ్, హరియాణా, రాజస్థాన్,పంజాబ్ వంటి రాష్ట్రాల్లో మూడు నెలల్లోగా ఖాళీలను భర్తీ చేయాలని ఆదేశించింది.సిఎక్యూఎంసిసిసిబిలో పోస్టులను భర్తీ చేయడానికి మరో ఆరు నెలలసమయం ఇచ్చింది అత్యున్నత న్యాయస్థానం.సిఎక్యూఎంఅనేది కేంద్రం ఏర్పాటు చేసిన చట్టబద్ధమైన సంస్థ. దీని ప్రధాన లక్ష్యం జాతీయ రాజధాని ప్రాంతం , దాని పరిసర ప్రాంతాలలో వాయు నాణ్యతను మెరుగుపరచడం. అందులో పంజాబ్, హరియాణా, ఉత్తర్ప్రదేశ్, రాజస్థాన్లోని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. అయితే రెండు సంస్థల్లోని ఖాళీలను భర్తీ చేయడానికి సంబంధించి సుమోటో పిటిషన్ను ధర్మాసనం తాజాగా విచారించింది. అక్టోబర్ 8వ తేదీకి విచారణను వాయిదా వేసింది. కాలుష్య నియంత్రణ బోర్డులలో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంలో విఫలమైనందుకు రాష్ట్రాలను కోర్టు తీవ్రంగా విమర్శించింది. కాలుష్యం తీవ్రతరం అయ్యే సీజన్లలో తగినంత ఉద్యోగులు లేకపోవడం పర్యావరణ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని అభిప్రాయపడింది.

**జైలుకు పంపితే మారుతారు!** :మరోవైపు, పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై కూడా మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీనికి పాల్పడుతున్న కొంతమందిని జైలుకు పంపితేనే మిగతా వారికి గట్టి సందేశం ఇచ్చినట్లవుతుందని వ్యాఖ్యానించింది. పంట వ్యర్థాలను తగలబెట్టకుండా ఉండేందుకు రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్లు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు.అయినప్పటికీ ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల మీదుగా వెళ్లే సమయంలో కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికా రులు తమకు చెప్పారనే కథనే రైతులు మళ్లీ మళ్లీ చెప్తున్నారని న్యాయస్థానానికి వెల్లడించారు. అయితే సమస్యను పరిష్కరించడానికి అధికారులు రైతులకు శిక్ష, జరిమానా విధించాలనే కోణంలో ఎందుకు ఆలోచించట్లేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది .రైతులు అన్నం పెడుతున్నారు కాబట్టి వారు అందరికీ ప్రత్యేకమైన వారని కోర్టు తెలిపింది. అలా అని పర్యావరణాన్ని పాడు చేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా అని వ్యాఖ్యానించింది. అందుకే కొంతమందిని అయినా జైలుకు పంపితేనే మిగతా వారికి గట్టి సందేశం ఇచ్చినట్లవుతుందని తెలిపింది. పర్యావరణాన్ని కాపాడాలనే నిజమైన ఉద్దేశం మీకు ఉంటే ఇటువంటి చర్యలకు ఎందుకు దూరంగా ఉంటారని ప్రశ్నించింది.కాగా, దేశ రాజధాని దిల్లీలో శీతాకాలంలో కొన్ని ఏళ్లుగా గాలి నాణ్యత దారుణంగా పడిపోతుంది. దీనికి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హరియాణాల్లో పంట వ్యర్థాల దహనమే ప్రధాన కారణంగా మారుతోంది. ఆ అంశంపై కొంతకాలంగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. అందులో భాగంగా ఇప్పుడు మళ్లీ అత్యున్నత న్యాయస్థానం పలు వ్యాఖ్యలు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## ఈవీఎంలపై గుర్తులతోపాటు అభ్యర్థుల ఫోటోలు

కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం




న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎం బ్యాలెట్ పేపర్లు చదివేందుకు మరింత సులువుగా ఉండేలా నిబంధనలను ఈసీఐ సవరించింది. తొలిసారి ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫోటోలు కూడా ఉండబోతున్నాయి. సీరియల్ నెంబర్లను కూడా ప్రముఖంగా డిస్ప్లే చేయనున్నారు. తొలిసారిగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి ఈ కొత్త నిబంధనలు అమలులోకి రానున్నాయి.

**మారిన నిబంధనలు :** కాండక్ట్ ఆఫ్ ఎలక్షన్ రూల్స్ 1961లోని 49బి నిబంధన ప్రకారం ఎన్నికల కమిషన్ ప్రస్తుత నిబంధనలను సవరించింది. డిజైన్, ఈవీఎం బ్యాలెట్ పేపర్ల ప్రిటింగ్ మరింత స్పష్టతగా, రీడబిలిటీ ఉండేలా నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ప్రక్రియను మెరుగపరచడం, ఓటర్లకు మరింత సౌలభ్యం పెరిగేందుకు ఈసీఐ గత ఆరు నెలలుగా కసరత్తు చేస్తోంది. ఈసీఐ కొత్త నిబం ధనల ప్రకారం ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై అభ్యర్థుల ఫోటోలు కలర్లో ముద్రిస్తారు. ఫోటో స్పేస్లో నాలుగింట మూడు వంతులు అభ్యర్థి ఫోటో ఉంటుంది. అభ్యర్థులు /నోటా సీరియల్ నెంబర్లు ఇంటర్నేషనల్ ఫారమ్ ఆఫ్ ఇండియన్ న్యూవ ౹రల్స్ పద్ధతిలో ప్రింట్ చేస్తారు. స్పష్టత కోసం అక్షరాకృతి పరిమాణం 30గా, బోల్డ్లో ఉంటుంది. ఈవీఎం బ్యాలెట్ పేపర్లు 70 జీఎస్ఎం పేపర్పై ముద్రిస్తారు. అసెంబ్లీ ఎన్నికల కోసం నిర్దిష్ట ఆర్జీబీ విలువలున్న పింక్ కలర్ పేపర్ను ఉపయోగిస్తారు. ఈ అప్డేట్ ఈవీఎం బ్యాలెట్ పేపర్లను బిహార్ అసెంబ్లీఎన్నికల నుంచే అమల్లోకి తీసుకువస్తారు.

# జి.ఎస్.టి సంస్కరణలతో వికసిత్ భారత్కు పునాదులు

● జి.ఎస్.టి 4 స్లాబ్ ల నుండి రెండు స్లాబ్ లకు తగ్గింపు ● ప్రజల పై భారం తగ్గించడమే ధ్యేయంగా జి.ఎస్.టి 2.0 ● జి.ఎస్.టి అవగాహనా సదస్సులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

( సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి )

దేశంలో అన్ని వర్గాల ప్రజల పై ప్రభావం చూపేది జి.ఎస్.టి మాత్రమేనని, అందుకే ప్రజలందరికీ భారం తగ్గించేలా అందరికి ఆమోదయోగ్యమైన సంస్కరణలను చేపట్టడం జరిగిందని కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు ప్రధాని ఆశయసాధనకు తోడ్పాటును అందిస్తామని , వికసిత్ భారత్ కు పునాదులు వేస్తామని తెలిపారు. మధురవాడలో వి.కన్వెన్షన్స్లో బుధవారం జరిగిన జి.ఎస్.టి అవగాహనా సదస్సులో మంత్రి పాల్గొన్నారు. తొలుత పలు వాణిజ్య సంస్థల ప్రతినిధుల సందేహాలకు, ప్రశ్నలకు ఆమె సమాధానాలు ఇచ్చారు. అనంతరం జి.ఎస్.టి పై గత స్లాబ్ లు ప్రస్తుత స్లాబ్ లు, ఏయే వస్తువుల పై ఎంతెంత పన్ను తగ్గించారు, పన్ను నుండి పూర్తిగా మినహాయింపు పొందిన వస్తువులు తదితర అంశాల పై సమగ్రంగా పవర్ పాయింట్ పై వివరించారు. గతం లో 5,12,18,28 శాతం గా ఉండే పన్నులు ప్రస్తుతం 5, 18 శాతం మాత్రమే అమలులోకి వస్తున్నాయని తెలిపారు. ఈ నెల 22 నుండి కొత్త జి.ఎస్.టి అమలులోకి వస్తుందని, 12 శాతం జి.ఎస్.టి ఉండే వస్తువులు 99 శాతం వరకు 5 శాతం జి.ఎస్.టి లోకి వెళ్లాయని, అలాగే 28 శాతం ఉన్న వస్తువులు 90 శాతం వరకు 18 శాతం పన్ను లోకి వెళ్లాయని, దీని వలన పేద, మధ్య తరగతి వారి ఖర్చు తగ్గి, వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

ప్రధానంగా వైద్య, ఆరోగ్యానికి సంబంధిన ఎక్విప్మెంట్, మందుల పై ఎటువంటి జి.ఎస్.టి లేదని తెలిపారు. రైతులకు సంబంధించిన పరికరాలు, ఎం.ఎస్.ఎం.ఈ తదితర రంగాల పై జి.ఎస్.టిని తగ్గించడం జరిగిందన్నారు. ప్రజలు చెల్లించే పన్నులను సక్రమంగా ఖర్చు చేసే బాధ్యత ప్రభుత్వం పై ఉండాలని, జి.ఎస్.టి నుండి దేశానికి వచ్చే ఆదాయాన్ని తిరిగి ప్రజలకే అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపం లో అందించడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారుల, ఎయిర్పోర్ట్ లు, పోర్ట్ లు, తదితరమౌలిక వసతుల కల్పనకు ఈపన్నులు ఉపయోగ పడతాయన్నారు. వినియోగదారులు, వాణిజ్య వేత్తలు, తయారీ దారు, ఎగుమతిదారులు, ప్రభుత్వం కూడా లబ్ది పొందడమే సంస్కరణల ప్రధాన లక్ష్యమని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జి.ఎస్.టి సంస్క౦ణలు అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదని, అంతకు ముందు కౌన్సిల్ సమావేశం లో అన్ని రాష్ట్రాల సమక్షంలో మేధో మధనం చేసి, ప్రజల కోసం, దేశం కోసం తీసుకున్న గొప్ప నిర్ణయమని అన్నారు. ప్రజలఅవసరాలకు అనుగుణంగా,ఆర్థికంగా ప్రజ లకు, ప్రభుత్వానికి మేలు జరిగేలా జి.ఎస్.టి సంస్కరణలు ఉన్నాయన్నారు. కోవిడ్ కాలం లో కూడా ఆర్థిక సంక్షోభం తలెత్తకుండా దేశాన్ని నడిపిన ప్రధాని మోడీ ఐ.సి.యు




లో నున్న మన రాష్ట్రానికి ఆక్సిజన్ అందించారని పేర్కొన్నారు.

రాష్ట్ర వైద్య శాఖామంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక శాఖను పటిష్ఠ౦గా నిర్వహించిన మంత్రి నిర్మలా సీతారామన్ సంస్కరణలు పేదలకు మేలు చేసే విగానే ఉంటాయని అన్నారు. ప్రపంచంలో నే అత్యధిక జిడిపి నమోదైన దేశంగా భారత్ ను నిలిపారని, అతి తక్కువ కాలం లోనే మోడీ గారి నిర్మాణాత్మక చర్యల వలన ప్రపంచం లో 11 వ స్థానం లో నున్న భారత్ ప్రస్తుతం 4 వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా నిలిచిందని తెలిపారు. త్వరలోనే 1వ స్థానం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎం.ఎల్.ఏ, ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు, బి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశురామ్, జి.ఎస్.టి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, బి.ఎన్.ఐ, టెక్స్టైల్స్, పాప్సి, హోటల్స్, స్టీల్, క్రెడాయ్, టాక్స్ పేయర్స్ తదితర వాణిజ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

● కేంద్ర ప్రభుత్వ సారధ్యంలో తొలిసారి నిర్వహణ ● ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ● అమరవీరుల స్తూపానికి నివాళులర్పించిన రాజ్నాథ్ ● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహా పాల్గొన్న పలువురు ప్రముఖులు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్సింగ్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహిం చిన ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, సర్దార్ వల్లభాయ్ పటేల్కి నివాళులు అర్పించారు. ఇదే సందర్భంలో కేంద్ర బలగాల గౌరవ వందనాన్ని కూడా రాజ్ నాథ్ సింగ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి , గజేంద్ర సింగ్ షెకావత్ , బండి సంజయ్ కుమార్ , బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు , పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు తెలంగాణ విమోచన దినోత్సవం (హైదరాబాద్ ముక్తి దివస్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1948 సెప్టెంబర్ 17న ఆర్మీ నిజాం ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించి, ట్యాంకుల ద్వారా విజయవాడ, నాగపూర్, బాంబే నుండి మూడు దిక్కులుగా వచ్చి, నిజాం రాజ్యమైనటువంటి హైదరాబాద్ సంస్థానం మీద ప్రజల రక్షణ కోసం ఆర్మీ పోరాడింది.ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ ముఖ్య అతిథిగా రావ డం చాలా సంతోషకరం.భారత సాంస్కృతిక శాఖ, పర్యాటక శాఖ నాయకత్వం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాం.దేశానికి 15 ఆగస్టు 1947న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, తెలంగాణలో కొన్ని జిల్లాలు కర్ణాటకలో కొన్ని మహారాష్ట్రలో కలిసిపోయాయి.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడే నిజాం రాజ్యం భారతదేశంతో కలవకుండా స్వతంత్రంగా ఉండాలని నిజాం ఐక్యరాజ్య సమితికి అనేకఉత్తరాలు రాశారు. పాకిస్తాన్తో కలవడం కోసం కూడా చర్చలు జరిపారు. అయి నప్పటికీ నిజాం ప్రైవేట్ ఆర్మీ అయిన ఎంఐఎం పార్టీకి సంబంధించిన రజాకారులు గ్రామాల మీద దాడులు చేసి, గ్రామాలను దోచుకోవడం, గ్రామీణ ప్రజలను అనేక రకాలుగా దౌర్జన్యాలు చేయడం, వేలాది మందిని హత్య చేయడం జరిగింది. హిందూ మహిళలను వివస్త్రలు చేసి బతుకమ్మలాడించిన ఘటన కూడా మనకు తెలిసిందే.అటువంటి దౌర్జన్యకాండ జరుగుతున్నప్పుడు, 13 నెలల తర్వాత, 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చొరవతో భారత సైన్యం నిజాం రాజ్యమైన హైదరాబాద్ సంస్థానం మీద యుద్ధం ప్రకటించి ముందుకు వచ్చి, ఆ రోజు మనకు మూడు రంగుల జెండాను ఎగురవేశారు. ఇక్కడ స్వేచ్ఛ, స్వాతంత్రం కల్పించడం జరిగింది. అటువంటి చరిత్ర, స్వాతంత్ర్యంవచ్చిన రోజుల గురించి గతంలో కాంగ్రె స్ పార్టీ గాని, బీఆర్ఎస్ పార్టీ గాని, పాలకులు గాని ఈ తరానికి, నవతరానికి తెలియకుండా దుర్మార్గంగా తొక్కిపెట్టడం జరిగింది.మనకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు పాఠ్యాంశాల్లో లేకపోవడం, విద్యార్థులకు కళాశాలలో చెప్పకపోవడం, బయట చెప్పకపోవడం, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణం. మన తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు, మూడు రంగుల జెండా ఎగిరిన రోజును ఎందుకు ఇన్ని సంవత్సరాలుగా ఈ పార్టీలు అనిచివేస్తూ, చరిత్రను దాచిపెడుతున్నాయో తెలంగాణ ప్రజలందరూ ఆలోచించాలి.నేను కాంగ్రెస్ పార్టీని అడుగుతున్నాను.. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఉన్న హైదరా బాద్ సంస్థానంలోని కొన్ని జిల్లాలు కర్ణాటకలో కలిశాయి. అక్కడ ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా హైదరాబాద్ ముక్తి దివస్ పేరుతో అధికారికంగా నిర్వహిస్తోంది.కొన్ని జిల్లాలు మహారాష్ట్రలో కలిసాయి. ఈ ప్రాంతంలోని జిల్లా గల తెలంగాణ ప్రాంతానికి చెందిన జిల్లాలు అక్కడ ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు హైదరాబాద్ ముక్తి దివస్ పేరుతో మహారాష్ట్రలో నిర్వహిస్తున్నాయి.


మరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏం రోగం వచ్చింది? హైదరాబాద్ ముక్తి దివస్ ను ఎందుకు అధికారికంగా నిర్వహించలేదు?ఎందుకు ఇన్ని సంవత్సరాలుగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గాని, గతంలో గాని, ఇప్పుడు గాని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, హైదరాబాద్ ముక్తి దివస్ ను అధికారికంగా నిర్వహించడం లేదు?ఇంకా ఎందుకు హైదరాబాద్ ముక్తి దివస్ పేరుకు పేర్లు మార్చి, ఈరోజు ఈ రాజకీయ పార్టీలు, ఈ ప్రభుత్వాలు తెలంగాణ ప్రజల పోరాటాన్ని, స్వాతంత్రం కోసం సమర్పించిన అనే అమరవీరుల త్యాగాలను, ఫలితాలను, ఆకాంక్షలను అవమానం చేస్తున్నారు?అందుకే, భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని బిజెపీ ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో, గత మూడు సంవత్సరాల క్రితం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం చేయకపోయినా, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం ఎలా నిర్వహించబడుతున్నదో తెలంగాణ రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించమని ప్రధాని నరేంద్ర మోడీ గారు ఆదేశించారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా మొదటిసారిగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించు కున్నాం. గత 78 సంవత్సరాలుగా హైదరాబాద్ ముక్తి దివస్, హైదరాబాద్ లిబరేషన్ డే జరపకపోవడానికి కారణం ఏమిటంటే, నిజాం రాజ్యంలో కాసిం రజ్వీ నేతృత్వంలో ఎంఐఎం పార్టీ స్థాపించబడింది. వారి ప్రైవేట్ ఆర్మీ అయిన రజాకార్లు వందేమాతరం అని నినదించకుండా, త్రివర్ణ పతాకం ఎగరనివ్వకుండా అనేక మందిని ఊచకోత కోశారు.. అనేకమందిని హింసించారు.అందుకే, ఆ ఎంఐఎం పార్టీకి భయపడి ఇన్ని సంవత్సరాలుగా ఈ చరిత్రను, త్యాగాలను, బలిదానాలను, వాస్తవాలను కొన్ని పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వం తొక్కిపెడుతున్నాయి.అందుకే ఈరోజు కేంద్ర ప్రభుత్వం తరపున అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నాం. ఓట్ల కోసమే ఈ ఎంఐఎం పార్టీకి భయపడి తెలంగాణ చరిత్రను వక్రీకరించి అనేక రకాలుగా పేర్లు పెడుతున్నారు.మజ్లిస్ పార్టీ కనిపిస్తే వంగి వంగి సలాం కొట్టే ఈ రాజకీయ పార్టీలకు రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారు.వచ్చే మూడు సంవత్సరాల తర్వాత, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో, గ్రామ గ్రామాన, అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పెద్ద పండుగగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ గడ్డ మీద హైదరాబాద్ లిబరేషన్ డే, హైదరాబాద్ విముక్తి ఉత్సవాలు నిర్వహిస్తాం.ఈరోజు విశ్వకర్మ దివస్ కూడా కావడం మరొక ప్రత్యేక సందర్భం. ఇదే రోజు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినం కూడా.గత 11 సంవత్సరాలుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా, ఏ కష్టం వచ్చినా, ఇబ్బంది వచ్చినా, ఏ ఒక్కరోజు కూడా హాలిడే తీసుకోకుండా పనిచేస్తున్న నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు మాత్రమే.అటువంటి నరేంద్ర మోదీ గారు గత 11 సంవత్సరాలుగా అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను దేశంలో తీసుకొచ్చారు.నీతి, నిజాయితీకి ప్రతిరూపంగా, సమర్థవంతమైన ప్రధానిగా ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదించి, భారతదేశానికి సేవ చేస్తున్న నరేంద్ర మోదీ గారికి తెలంగాణ ప్రజల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.మోదీ నాయకత్వంలో భారతదేశం మరింత బలపడాలి, అభివృద్ధి చెందాలి. భారతదేశ గౌరవం మరింత పెరగాలని కోరుకుంటున్నాను.విశ్వకర్మ జయంతి సందర్భంగా కూడా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.1948లో భారత ఆర్మీ హైదరాబాద్ (తెలంగాణ) ప్రాంతానికి వచ్చి, నిజాం సైన్యం అయిన రజాకార్లను అణచివేయడం కోసం యుద్ధం ప్రకటించి, ఇక్కడ ప్రజలకు స్వేచ్ఛను అందించడం జరిగింది.ఆ సమయంలో గజేంద్ర సింగ్ షెకావత్ కుటుంబ సభ్యులు కూడా ఆ ఆర్మీలో పాల్గొని పోరాటంలో భాగమయ్యారు. నిజాంకు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో, భారత సైనికుల తరఫున వారి కుటుంబ సభ్యులు కూడా పోరాడారు. ఈసందర్భంగా వారికి మన ధన్యవాదాలు తెలియజేస్తూ, వారు చేస్తున్న సేవకు వందనం ప్రకటిస్తున్నాం.ఈ సందర్భంలో తెలంగాణ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి త్యాగాలు చేసిన అమరవీరులను ప్రజల ఆత్మలో తిలకించుకుని, మన సంస్కృతిని, ఐక్యతను నిలుపుకోవాలి.ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ , కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , కల్చర్ సెక్రటరీ వివేక్ అగర్వాల్ , సీఆర్పిఎఫ్ డీజీ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ , హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ , ఇతర పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, విద్యార్థులు, యువకులు, పాల్గొన్నారు



"నేను నా ఝాన్సీని వదులుకోను - నా చివరి శ్వాస వరకు పోరాడుతాను."
- ఝాన్సీ రాణి



"స్వేచ్ఛ అనేది పుట్టుకతో ప్రసాదించబడిన హక్కు - దానిని ఎప్పటికీ బలవంతంగా తీసుకోకూడదు."
- శివాజీ మహారాజ్



"సిగ్గుతో జీవించడం కంటే గౌరవంగా చనిపోవడం మేలు."
- రాణి దుర్గావతి

# క్రీడల ద్వారా ఏపీ పర్యాటకానికి ప్రచారం

- క్రీడల ద్వారా రాష్ట్ర సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఏపీటీడీసీ నిర్ణయం
- ఆంధ్ర ప్రదేశ్‌ను ఫుట్‌బాల్ ఆడే రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్న ఐకెఎఫ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : యువత సాధికారత, రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని పెంపొందించేందుకు ఇండియా ఖేలో ఫుట్ బాల్ తో ఏపీ పర్యాటక శాఖ భాగస్వామ్యం టైగర్ ఐకెఎఫ్ స్పోర్ట్ ఆన్ వీల్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు ఒప్పందం విశాఖపట్నం, రాజమండ్రి, సత్తెనపల్లి, విజయవాడ, కర్నూలు, అనంతపురం, తిరుపతి తదితర 7 నగరాలతో పాటు 10కి పైగా చిన్న పట్టణాల్లో 45 రోజుల పాటు సాగనున్న ఫుట్ బాల్ రోడ్ షో..ఫుట్బాల్ ట్రయల్స్, క్లినిక్స్, పేరెంట్ వర్క్‌షాప్స్, బాలికలకు సాధికారత కల్పించే సెషన్స్ నిర్వహణ పర్యాటకం అంటే కేవలం ప్రాంతాల గురించి తెలపడమే కాదు ప్రజలను, వారి కథలను గురించి గర్వంగా చెప్పుకోవడమని పేర్కొన్న ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట క్రీడల ద్వారా రాష్ట్ర సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఇండియా ఖేలో ఫుట్ బాల్ తో ఏపీ పర్యాటక శాఖ భాగస్వామ్యం కుదుర్చుకుందని, ఇదొక మైలురాయిగా ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో క్షేత్రస్థాయి యువ ప్రతిభను వెలికితీయడం, సాధికారత కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, ఇండియా ఖేలో ఫుట్బాల్ తో కలిసి " టైగర్ స్పోర్ట్స్ ఆన్ వీల్స్" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట పర్యవేక్షణలో 45 రోజులపాటు ఫుట్బాల్ రోడ్‌షో జరుగనుంది. విశాఖపట్నం, రాజమండ్రి, సత్తెనపల్లి, విజయవాడ, కర్నూలు, అనంతపురం, తిరుపతి వంటి ఏడు ప్రధాన నగరాలను చేరుకోనున్న రోడ్ షోలో పదికి పైగా చిన్న పట్టణాల్లో ఫుట్బాల్ ట్రయల్స్, క్లినిక్స్, పేరెంట్ వర్క్‌షాప్స్, బాలికలకు సాధికారత కల్పించే సెషన్స్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎండీ ఆమ్రపాలి పర్యాటక శాఖ ద్వారా తన సహకారాన్ని అందించనుంది. తద్వారా పర్యాటక రంగానికి ప్రచారం కూడా లభిస్తుందని తాము భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, ఐకెఎఫ్ మాట్లాడుతూ పర్యాటకం అంటే కేవలం ప్రదేశాలను చూడటమే కాదు, ప్రజల కథలను, వారి సంస్కృతిని గొప్పగా చాటి చెప్పడమన్నారు. 'స్పోర్ట్ ఆన్ వీల్స్' కు మద్దతు ఇవ్వడం ద్వారా తాము ఫుట్బాల్‌తో పాటు యువ సాధికారతను, ఆత్మగౌరవాన్ని ఆంధ్రప్రదేశ్ నలుమూలలకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.'ఫుట్బాల్ ద్వారా ఆంధ్రను కనుగొనండి' అనే నినాదంతో రాష్ట్రానికి ఉన్న పర్యాటక అవకాశాలను, సంస్కృతిని, యువ శక్తిని కేంద్రంగా నిలుపుతాం" అని పిలుపునిచ్చారు.టైగర్ క్యాపిటల్ వ్యవస్థాపకుడు, ఎండీ, సీఈఓ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ, 'స్పోర్ట్ ఆన్ వీల్స్'తో టైటిల్ పార్ట్నర్‌గా ఉండటం ఎంతో గర్వకారణం అన్నారు. ఒక ఎన్ బీఎఫ్ సీగా, ఆర్థిక స్వేచ్ఛతో కమ్యూనిటీలను సాధికారత కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తాము 27 బ్రాంచ్ వాలంటీర్లు తల్లిదండ్రులు, క్రీడాకారులతో నేరుగా కలిసి వారికి ఆర్థిక అక్షరాస్యత, యువతకు అప్రెంటిస్ షిప్‌లను, కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారని పేర్కొన్నారు. ఇది కేవలం రుణాలు ఇవ్వడం కాదు, కుటుంబాలకు కలలు కనే స్వేచ్ఛను ఇవ్వడం కూడా అని ఆయన వెల్లడించారు.ఐకెఎఫ్ వ్యవస్థాపకుడు ఫణి భూషణ్ మాట్లాడుతూ ఫుట్బాల్ భారతదేశంలోని ప్రతి ఇంటికీ చెందాలని తాము నమ్ముతున్నామన్నారు. 'స్పోర్ట్ ఆన్ వీల్స్'ను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం ద్వారా, ఫుట్బాల్ అవకాశాలు కొన్ని రాష్ట్రాలకే పరిమితం కాదని మేము నిరూపిస్తున్నామన్నారు. ఇది క్రీడాకారులను గుర్తించడం, అమ్మాయిలకు సాధికారత కల్పించడం, తల్లిదండ్రులను భాగస్వాములను చేయడం, అన్నింటికీ మించి ఆంధ్రప్రదేశ్‌ను ఫుట్బాల్ ఆడే రాష్ట్రంగా తీర్చిదిద్దడం అన్నారు. ఈ ప్రయాణంలో తమతో కలిసినందుకు టైగర్ క్యాపిటల్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ..ఎటువంటి లాభాపేక్ష లేని ఇండియా ఖేలో ఫుట్ బాల్ నిర్వహించే కార్యక్రమం ద్వారా 1,000కి పైగా క్రీడాకారులకు వృత్తిపరమైన అవకాశాలు లభించేందుకు అవకాశముంది. అంతేగాక 2,000కు పైగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించే సెషన్లు నిర్వహించనున్నారు. 300కు పైగా బాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, క్రీడలపై వర్క్‌షాప్ ద్వారా సాధికారత కల్పించనున్నారు. ఇప్పటికే ఈ సంస్థ కేరళ 360 కార్యక్రమం ద్వారా యువ ప్రతిభను గుర్తించి వారికి భద్రతతో కూడిన భవిష్యత్ ను అందించింది. త్వరలో అన్ని నగరాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఐకెఎఫ్ వెబ్ సైట్ లో అందుబాటులోకి రానున్నాయి. అదే విధంగా టూరిజం సోషల్ మీడియా హ్యాండిల్స్ లో సంబంధిత వివరాలు అందుబాటులో ఉండనున్నాయి.11 నుండి 17 సంవత్సరాలు గల క్రీడాకారులు ఈ ఈవెంట్ లో పాల్గొనేందుకు అవకాశముంది.

# మా సమస్యలు పరిష్కరించండి

**టీఆర్ బి ఛీఫ్ సెక్రటరీకి విజ్ఞప్తి చేసిన ఆర్టీసి ఇయు**



విజయవాడ: ఏపిఎస్ ఆర్టీసి 2020 లో విలీనం అయిన అనంతరం ఉత్పన్నమౌతున్న సమస్యలలో ప్రభుత్వ పరిధిలోని అంశాలు పరిష్కారం కొరకు ఆర్టీసి విసి యం.డి ప్రభుత్వానికి సిఫార్సు చేసినా ఆర్టీసి ఉద్యోగుల పదోన్నతులతో పాటు ఇతర 14 సమస్యలను పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని బుధవారం సచివాలయంలో టీఆర్ బి ఛీఫ్ సెక్రటరీ యం.టి.కృష్ణబాబు ని గౌరవ ప్రధంగా కలిసి సత్వరంచి సమస్యల పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ లేఖలు ఇచ్చామని ఏపిపిటిడి(ఆర్టీసి)ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. ప్రధానంగా ప్రభుత్వ పరిధిలో పెండింగు ఉన్న సమస్యలలో ఆర్టీసి(పిటిడి) ఉద్యోగులకు విలీనం కు ముందున్న పాతనిభంధనల మేరకు పదోన్నతలు ఇవ్వాలన్న ఉద్యోగ సంఘాల విజ్ఞప్తుల మేరకు గతనెల 28 న గౌః ముఖ్యమంత్రిగారు 6000 మంది పదోన్నతలకు సంబందిన ఫైల్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ జిఓ ద్వారా ఆదేశాలు కోసం జిఏడి లో పెండింగు ఉన్నందున వెంటనే చొరవ తీసుకొని పదోన్నతలు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేయగా జిఏడి అధికారులతో మాట్లాడి త్వరగా జిఓ ఇప్పించేందుకు కృషిచేస్తానని కృష్ణబాబు గారు హామి ఇచ్చారనీ తెలిపారు. అలాగే ఇంకా ప్రభుత్వ పరిధిలో పెండింగు ఉన్న సమస్యలలో కండక్టర్లు,డ్రైవర్లు,మెంటినెన్సు సిబ్బంది,క్లరికల్ సూఫర్ వైజర్సు,అధికార్లు సుమారుగా 8000 మంది నియామాకాలకు అనుమతులు ఇవ్వాలని ఆర్టిసి విసి యం.డి శ్రీ.ద్వారాతిరుమలరావు గారు ప్రభుత్వానికి రాసిన లేఖపై అనుమతులు ఇచ్చేలా చూడాలని,ఆర్టీసిలో ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు కండక్టర్లు, డ్రైవర్లుగా పనిచేస్తున్న వారందరికీ ఆర్టిసి మేనేజ్ మెంటు రెగ్యూలర్ చేసినప్పటికీ ఇందులో సుమారు 30 కండక్టర్లు డ్రైవర్లకు,అలాగే కారుణ్యనియామాకాలో ఉద్యోగాలు పొందిన 9 మంది ఆర్టిసి సెక్యూరిటీ కానిస్టేబుల్లకు, నలుగురు జూనియర్ అసిస్టెంటులకు ట్రెజరీ అధికార్లు అనుమతులు ఇవ్వని కారణంగా ప్రభుత్వం నుండి జీతాలు గత మూడేళ్లుగా రావడంలేదని వీరందరికీ ప్రభుత్వమే జీతాలు చెల్లించేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. రిటైర్ అయిన ఉద్యోగులకు ఆర్టీసి విలీనం కాకముందు ఉన్న రిటైర్డు ఎంప్లాయిస్ మెడికిల్ స్కీమ్ (ఆర్.ఇ.యం.యస్) ను అమలు చేయాలని విజ్ఞప్తి చేయగా అతిత్వరలో అమలులోకి వచ్చేలా చూస్తామని హామి ఇచ్చారు. అంతే కాకుండా ఆర్టీసిలో ప్రభుత్వ గుర్తింపు సంఘాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసే జాయింటు స్టాఫ్ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొనే అవకాశం కల్పించేలా మరియు ఇ.హెచ్.యస్ మేనేజింగు కమిటి సమావేశంలో కూడా పాల్గోనేలా ఆదేశాలు ఇప్పించాలని, సంఘాల ప్రతినిధులకు ఉన్న రాయితీలు అన్ని ఇచ్చేలా చూడాలని లేఖఇచ్చామని తెలిపారు.టి ఆర్ బి ముఖ్య కార్యదర్శి గారిని కలిసిన వారిలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి.సుబ్రహ్మణ్యం రాజు, యస్.కె. మొయినుద్దీన్, జి.యస్. నారాయణ, జోనల్ కార్యదర్శి వై.యస్. రావు పాల్గొన్నారు.

# ఉచిత బస్సుతో హ్యాపీ జర్నీ

- చిరు వ్యాపారులు, విద్యార్థినులకు ఆర్థిక వెసులుబాటు
- 30 రోజుల్లో 73 శాతానికి పెరిగిన ఆక్యుపెన్సీ
- రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3.17 కోట్ల మంది మహిళలు ప్రయాణం
- తొలి నెలలో రూ.120 కోట్ల రాయితీ వినియోగించుకున్న మహిళలు పెరగనున్న ఓటు బ్యాంకు
- చిరు వ్యపారులకు పెరుగుతున్న లాభాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళలకు ఉచిత బస్ పథకం వ్యాపార రంగానికి కూడా చేయూతనిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున ఈ పథకాన్ని వినియోగించుకుంటుండటంతో మనీ సర్క్యులేషన్ పెరుగుతోంది. వ్యాపార రంగానికి కొంత వెసులుబాటు కలుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ పథకాన్ని అయినా అమలు చేసే ముందు రెండు ప్రధాన అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఓటు బ్యాంకు పెరగడానికి ఆ పథకం ఉపయోగపడుతుందా? లేదా అని ఆలోచిస్తారు. దాని వలన మనీ మనీ సర్క్యులేషన్ పెరుగుతుందా? దాని వలన ఉపాధి అవకాశాలు ఏమైనా పెరుగుతాయా? అని ఆలోచిస్తారు. ఇవన్నీ వస్తాయి అనుకుంటేనే ఆ పథకాన్ని అమలు చేస్తారని లేకుంటే వాయిదా వేస్తూ వస్తారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినపడుతోంది. ఈ పథకం వలన ప్రభుత్వంపై పడే ఆర్థిక భారం కంటే ఇతర ప్రయోజనాలు అధికంగా ఉంటాయనే అంచనాకు వచ్చిన తరువాతనే దీనిని అమలు చేశారనే అభిప్రాయం సర్వత్రా వినపడుతోంది. ఇందుకు అనుగుణంగానే ఆయన ఆలోచన సత్ఫలితాలను ఇచ్చింది.నిత్యం వందలాది మంది మహిళలు ఉచిత బస్సులో ప్రయాణిస్తున్నారు. పల్లె వెలుగు బస్సు నుంచి ఎక్స్ప్రెస్ బస్సు వరకు ఎక్కి ప్రయాణించే అవకాశం కల్పించడంతో సమీప ప్రాంతాల్లో ఉన్న పుణ్యక్షేత్రాలను కూడా మహిళా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. దీంతో మహిళలు సులభంగా నిత్యం 100 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణిస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే ఈ స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం మహిళలకు ఆర్థిక వెసులుబాటు కూడా కల్పించిందని చెప్పాలి. దీనికి తోడు బస్సులు ఒత్తిడిగా ఉన్నప్పటికీ ఈ నెల రోజుల్లో మహిళలు కూడా ఇబ్బందులు లేకుండా అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. కూటమి నేతలు ఎన్నికల హామీగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రయాణం కల్పిస్తామని తెలంగాణ, కర్ణాటక తరహాలో హామీ ఇచ్చారు.ఈ ఉచిత బస్సుని రాష్ట్రంలో ఆగస్టు 15న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ విజయవాడలో ప్రారంభించారు. శనివారం నాటికి ఖచ్చితంగా నెల రోజులు పూర్తి చేసుకుంది. ఈ నెల రోజుల్లో ఉచిత బస్సు వల్ల మహిళలు పెద్ద ఎత్తున లాభపడ్డారని ప్రభుత్వాధి నేతలతో సహా ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. ఈ నెల రోజుల్లో ఆర్టీసీ సేవలను ఎంతమంది మహిళలు ఉపయోగించుకున్నారు? సుమారుగా వారి ఎంత లాభపడ్డారు? వివిధ కళాశాలలో చదువుకునే విద్యార్థునుల స్థితిగతులు ఎలా ఉన్నాయని లెక్కలను పక్కాగా తీసిన ఆర్టీసీ అధికారులు ప్రభుత్వానికి ఒక నివేదిక రూపంలో అందజేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ స్త్రీ శక్తి పథకం లక్ష్యం నెరవేరిందని మాత్రం చెబుతున్నారు. మహిళలకు ఏ విధంగా ఇది ఉపయోగపడింది అంటే దీని మీద సానుకూలమైన ఫలితాలే వచ్చినట్లుగా ప్రభుత్వానికి నివేదికలు ఉన్నాయి. ప్రభుత్వం మాత్రం దీనిని మహిళా లోకానికి పెద్ద బహుమతిగా అభివర్ణించింది. టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలో ఇది కీలకంగా ఉంది. దాని ప్రకారం అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత బస్సు విషయంలో అన్ని రకాలైన కసరత్తులు చేసి మరీ 2025 ఆగస్టు 15న ఈ పథకాన్ని అమలు చేసింది. అయితే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ పథకం అమలులో ఉన్న చిన్నపాటి లోపాలను కూడా సవరించి మన రాష్ట్రంలో అమలు చేయడం లో కూటమి ప్రభుత్వం 100% సక్సెస్ అయింది. మహిళలకు ఇది ఒక బహుమతిగా ప్రభుత్వం పేర్కొంటోంది. ముఖ్యంగా శ్రామిక మహిళలు ఉద్యోగినులు అలాగే విద్యార్థినులు వీరంతా ఈ పథకానికి ప్రధాన లబ్ధిదారులుగా ఉన్నారు. నిత్యం గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వెళ్లి పొట్టకూటికోసం పాలు, పెరుగు, పూలు, ఇతర రకాల కూరగాయలు వ్యాపారం చేసుకునే మహిళలు ఈ పథకంపై పూర్తిస్థాయిలో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. :ఎంతోమంది మహిళలకు లాభం ఇక ఈ ఉచిత బస్సు పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు కొంతమేరకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తోంది. ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ ల వరకూ ఎక్కే చాన్స్ ఉండడంతో చాలా సులువుగా వంద కిలోమీటర్ల దూరం ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. పక్క జిల్లాలకు వెళ్తున్నారు.మరో విశేషం ఏమిటంటే నిత్యం చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే మహిళలు కూడా పురుగు జిల్లాలకు సైతం వెళ్లి వ్యాపారం చేసుకుని ఇంటికి చేరుతున్నారు. ఈ పరిస్థితులు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆడపడుచులు తమ కన్న వారిని చూసేందుకు, ఫంక్షన్లకు, ఎలాంటి ఖర్చులు లేకుండా వెళుతున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కాలంలో మహిళలు దేవాలయాల సందర్శనకు ఉచిత బస్సుని వాడుకుంటున్నారు. దీంతో నెల రోజులుగా ఉచిత బస్సు ద్వారా మహిళలు అందుకున్న లాభం కానీ వారు మిగుల్చుకున్న ఆదాయాన్ని అధికారులు లెక్కలు వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. ప్రాథమిక అంచనా ప్రకారం జీరో టికెట్లను అధికారులు లెక్క కట్టినట్టు తెలుస్తోంది. దీని ప్రకారం ఈ 30 రోజుల్లో సుమారు రు.120 కోట్లను టికెట్ రాయితీ రూపంలో మహిళలు పొందినట్లు తేలింది. ఇది భారీ మొత్తం కిందనే చెప్పాల్సి ఉంది. రమారమీగా ఇదే లెక్కలు ఒక ఏడాదికి అంచనా వేస్తే రాష్ట్రవ్యాప్తంగా మహిళలు దాదాపు రూ. 1500 కోట్ల ఆదా చేసుకున్నట్లేనని అధికారులు అంచనావిస్తున్నారు. అంటే ఇంతటి భారీ ఆర్థిక లాభం ప్రతీ ఇంటికీ చేకూర్చిన ఘనతను కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది. ఇక ఈ పథకాన్ని.నెల రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా.3.19 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని తేలింది. వీరందరి పర్సులలో : పట్టణాలు నగరాల్లో మహిళలు చిరు ఉద్యోగాలు చేసుకుంటూ తమ జీవితాలను గడుపుతున్నారు. వారు ప్రతీ నెలా రూ. వెయ్యి నుండి రూ.1200లను బస్ పాస్ కోసం ఖర్చు చేస్తున్నారు. అలా ఆ మహిళల పర్సులో ఇపుడు ఆ మొత్తం మిగిలినట్లే కదా.. ఈ నగదు ఒక చిన్నపాటి కుటుంబం నెలవారీ ఖర్చులకు. వినియోగించుకుంటుందని ప్రభుత్వం భావిస్తోంది.అంతే కాదు విద్యార్థినులు కూడా మూడు నెలలకు రూ.15 వందల స్టూడెంట్ బస్ పాస్ తీసుకునేవారు. ఇపుడు వారికి ఆ డబ్బులు మిగిలినట్లె. ఇక రోజు వారీ కూలీ నాలీ పనులు చేసుకునేవారు ప్రధానంగా ఆటోలను ఆశ్రయించిఏవారు వారికి వచ్చే కూలీలో వంద రూపాయల దాకా ఈ ఆటో చార్జీలకే రోజుకు పోయేది. ఇపుడు వారికి నెలకు మూడు వేల దాకా మిగుతోంది అన్నది లెక్క చెబుతోంది. ఆర్టీసీ బస్సులు ఆక్యుపెన్సీ రేటు బాగా పెరిగిందని అధికారులు చెబుతున్నారు : వీరు కాక మధ్యతరతి గృహిణులు తమ కుటుంబాలతో ఎక్కడికైనా వెళ్లాలి అనుకుంటే వారి బడ్జెట్ లో రూ. 1000 నెలలో ఖర్చు అయ్యేది. ఇపుడు మహిళలకు ఉచిత బస్సు వల్ల అయిదు వందల దాకా ఆదా అవుతోంది. దాంతో నెలకు రెండు మూడు సార్లు కూడా వెళ్ళగలుతున్నారు. ఇలా వివిధ వర్గాల మహిళలు అంతా స్త్రీ శక్తి పథకానికి జై కొడుతున్న నేపథ్యం కనిపిస్తోంది. ఇక బస్సులో మహిళల ఆక్యుపెన్సీ రేటు పెరిగింది. 73 శాతం వారు ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు.భవిష్యత్తులో ఈ ఉచిత బస్సు ప్రయాణం మరింత గా మహిళల ఆదరణ పొందుతుందని అధికారులు భావిస్తున్నారు. అయితే మహిళలతో ఆర్టీసీలో నెలకొంటున్న రద్దీని అధిగమించేందుకు ప్రభుత్వం కొత్త ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేసింది రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. పెరుగుతున్న ఆక్యుఫెన్సీకి ధీటుగా బస్సులను పెంచాల్సిన అవసరం కూడా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని బస్సులలో ఇంకా రద్దీ ఎక్కువగా ఉంది. దీన్ని అధిగమించేందుకు కృషి చేయాల్సిన అవసరం కూడా ఉంది.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎస్‌కు ఆహ్వానం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ను టీటీడీ అధికారులు, వేద పండితులు ఆహ్వానించారు. బుధవారం విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ అదనపు ఇఓ వెంకయ్య చౌదరి, వేద పండితులు సీఎస్ ను కలిసి ఆహ్వాన పత్రిక ను అందించి వేద మంత్రాలతో ఆశీర్వాదం అందించారు. ఈ నెల 24 వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈ సందర్భంగా టీటీడీ అధికారులు సీఎస్ కు వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ టిటిడి అధికారులను ఆదేశించారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**- మంత్రి నారాయణ**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.నెల్లూరు –ముంబై జాతీయ రహదారిపై–పెరమన వద్ద టిప్పర్–కారు ఢీకొన్న సంఘటనలో నెల్లూరుకు చెందిన ఏడు మంది మృతి చెందడం అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేసారు.మృతుల్లో చిన్నారులు కూడా ఉండటం మనసును కలిచివేసిందన్నారు .ప్రఘాడ సానుభూతి తెలిపారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు .

# బాధ్యతలు స్వీకరించిన ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివారెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ స్థిరాస్తి వ్యాపార ప్రాధికార సంస్థ (రెరా) ఛైర్మన్గా ఎ.శివారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని రెరా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివారెడ్డితో జస్టిస్ గంగారం ప్రమాణం చేయించారు. రెరా సభ్యులుగా నియమితులైన మంత్రిరావు వెంకటరత్నం, దామచర్ల శ్రీనివాసరావు, మేరువ వెంకటేశ్వర్లు, జజ్జవరపు కులదీప్లతో ఛైర్మన్ శివారెడ్డి ప్రమాణం చేయించారు. ఛైర్మన్, రెరా సభ్యులను పలువురు సత్కరించారు. రెగ్యులేటరీ అథారిటీకి పూర్తి బోర్డు నియామకం జరిగిందని, భవన నిర్మాణ రంగానికి సంబంధించి కేవలం పర్యవేక్షణ ఒక్కటే కాకుండా ఈ రంగం అభివృద్ధికి పనిచేస్తామని శివారెడ్డి తెలిపారు. త్వరలో మొత్తం సభ్యులందరితో చర్చించి సమగ్ర కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

# అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 6వ వక్ఫ్ బోర్డ్ సమావేశం

- ప్రవేశపెట్టిన అజెండాలపై ఏకగ్రీవ తీర్మానం
- రాష్ట్రంలోని పలు వక్ఫ్ స్థలాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు బోర్డ్ అంగీకారం
- తాలిం ఏ హునర్ పేరు తో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లు ఏర్పాటు

**షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడలోని కాళేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 6 వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన అజెండా లపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలు మ్యానేజింగ్ కమిటీలు, పలు ముతవల్లీలను నియమించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పలుకు స్థలాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు బోర్డు అంగీకరించిందని త్వరలో వాటి వివరాలను వెల్లడిస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 28 ప్రదేశాల్లో తాలిం ఏ హునర్ పేరు తో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. పలు చోట్ల జరిగిన అక్రమ ఆక్రమణల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. సమావేశంలో బోర్డ్ సభ్యులైన శాసనమండలి సభ్యులు మోహమ్మద్ రుహుల్లా, శాసనసభ్యులు మోహమ్మద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, ముక్రం హుస్సేన్, దావూద్ భాషా బఖావి, బేపారి జాకీర్ అహమద్ సీఈఓ మోహమ్మద్ అలీ వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

# బీసీ స్టడీ సర్కిళ్లలో

## శిక్షణ పొందిన 246 మంది మేగా డీఎస్సీలో ఎంపిక

- కార్పొరేట్ సంస్థలకు ధీటుగా బీసీ స్టడీ సర్కిల్స్ నిరుద్యోగ యువతకు చక్కటి శిక్షణ
- ఉచితంగా ఉత్తమమైన కోచింగ్
- ఉత్తమ కోచింగ్ నిర్వహించినందుకు స్కోచ్ అవార్డులు
- రాష్ట్ర బీ.సీ .,ఇ.డబ్ల్యు.ఎస్. శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బీసీ స్టడీ సర్కిళ్లలో శిక్షణ పొందిన 246 మంది మేగా డీఎస్సీలో ఎంపిక కావడం హర్షనీయమని రాష్ట్ర బి.సి., ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత, టెక్స్టైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం అన్నారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా బీసీ స్టడీ సర్కిల్స్ లో నిరుద్యోగ యువతకు ఉచితంగా ఉత్తమమైన శిక్షణనను అందించడం జరుగుతుందన్నారు. ఫలితంగా స్కోచ్ అవార్డును కూడా కైవసం చేసుకోవడం జరిగిందన్నారు, ఈ నెల 20న ఆ అవార్డు అందుకుంటున్నామని ఆమె తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం మెగా డిఎస్సీ నియామక ప్రక్రియ చివరి అంకానికి చేరుకుందన్నారు. మేగా డిఎస్సీ నిర్వహణకు ఎన్ని అడ్డంకులు ఎదురైనా మంత్రి నారా లోకేష్ వాటిని పరిష్కరించుకుంటూ విజయవంతంగా నిర్వహించారన్నారు.

రాష్ట్రంలోని బీసీ యువత పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలనే లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానంలో ఉచితంగా ఉత్తమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. మేగా డిఎస్సీకి 6,470 మందికి ఆఫ్ లైన్, ఆన్ లైన్ శిక్షణ అందించామని, వారిలో 246 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం గర్వకారణమన్నారు. గత ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిళ్ల ను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం బీసీ యువతకు పట్టం కట్టిందన్నారు. సివిల్ సర్వెసెస్ కు కూడా 83 బీసీ అభ్యర్థులు ఎంపికయ్యారని మంత్రి తెలిపారు.

# 15 నెలల్లోనే మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేసిన ఘనత కూటమిదే

- ఐదేళ్లలో జగన్ చేసింది శూన్యం
- వైసీపీ నేతలపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విమర్శ



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మెడికల్ కాలేజీలపై జగన్ 5 ఏళ్లలో చేసినదానికంటే.. కూటమి ప్రభుత్వం 15 నెలల్లోనే చేసిన వ్యయం ఎక్కువ అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు.బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన జగన్ రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గత కొన్ని రోజులు రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ మోడల్లో నిర్వహించాలనే ప్రకటన చేసింది. ఈ ప్రకటన తరువాత నుంచి వైసీపీ నాయకులు, జగన్ రెడ్డి నానా యాగీ చేస్తున్నారు. జగన్ రెడ్డి పాలనలో 17 మెడికల్ కాలేజీలు నిర్మించామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వారికి ధారాదత్తం చేస్తున్నా రని.దుష్ప్రచారం చేస్తున్నారు. జగన్ రెడ్డి కట్టినట్లు మాట్లాడుతున్న 17 కాలేజీలు ఎక్కడ ఉన్నాయో చెప్పాలని సూటి ప్రశ్న వేశారు. 17 మెడికల్ కాలేజీలు కట్టాలంటే ఇప్పుడున్న అంచనా ప్రకారం రూ.8500 కోట్ల ఖర్చు చేయాలి. జగన్ రెడ్డి పాలనలో కేవలం రూ.1451 కోట్లు మాత్రమే ఖర్చు చేసి 17 మెడికల్ కాలేజీలు కట్టేశానంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు.జగన్ రెడ్డి ఖర్చు చేసిన రూ.1451 కోట్లలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది రూ.975 కోట్లు. అంటే రూ.476 కోట్లు మాత్రమే జగన్ రెడ్డి ప్రభుత్వం ఖర్చు చేసింది. ఈ రూ.476 కోట్లలో కూడా చాలా తప్పుడు లెక్కలు ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న పీజీ మెడికల్ సీట్లకు అవసరమైన వసతుల కోసం అని కేంద్ర ప్రభుత్వం రూ.700 కోట్లు ఇస్తే.. జగన్ రెడ్డి ప్రభుత్వం కనీసం 7 పైసలు కూడా ఖర్చు చేయకుండా దారి మళ్లించారు. మెడికల్ కాలేజీలకు కేటాయించిన రూ.700 కోట్లు ఖర్చు చేయకుండా.. మరో రూ.250 కోట్లను ఇతర అవసరాల కోసం అని చెప్పి మీరు వాడుకున్న విషయం వాస్తవమే కాదా..? సమాధానం చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.700 కోట్లు పీజీ మెడికల్ సీట్లకు కోసం ఖర్చు చేసి ఉంటే రాష్ట్రంలో సూపర్ స్పెషలిటీ వైద్యం మరింత పెరిగేది. మరింత సూపర్ స్పెషలిటీ వైద్యులు అందుబాటులోకి వచ్చేవారు. కీలక ఆరోగ్య సమస్యల కోసం నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండేవారు. ఇలా అన్నిటినీ నాశనం చేసి.. ఈ రోజు నేను కట్టిన 17 మెడికల్ కాలేజీలు ప్రైవేట్ వారికి ధారాదాత్తం చేస్తున్నారని జగన్ దొంగ ఏడుపు ఏడుస్తున్నారని ఆయన విమర్శించారు.ఏ సంవత్సరంలో ఈ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు నిర్మించారో.. ఏర్పాటు చేశారో.. గణంకాలు, రికార్డులు తెప్పించుకుని చూడు.. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు.ఏలూరు, విజయనగరం మెడికల్ కాలేజీలకు సంబంధించిన 2018-19 కాలంలో నిర్మించాలని భూమిని కూడా కేటాయించిన ఘనత తెలుగుదేశం. పార్టీ దే అన్నారు.ఇంతగా చక్కగా ప్రభుత్వ వైద్య రంగాన్ని, రాష్ట్రంలో ఆరోగ్య స్థితిగతులను తీర్చిదిద్దింది చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే అన్న విషయాన్ని జగన్ రెడ్డి మార్చిపోతున్నాడని ఎమ్మెల్సీ విమర్శించారు.5 మెడికల్ కాలేజీల్లో ఇండస్ నేషనల్ మెడికల్ కౌన్సిల్ వారు కూడా అనేక రకాల రిపోర్టులు విడుదల చేశారు. ఇందులో కనీస వసతులు లేవు, కనీస భవన నిర్మాణాలు లేవు, సరైన ఉపాధ్యాయులు లేవు, అయిన కూడా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాయం చేస్తున్నప్పటికి కూడా మీరు చేయాల్సిన పనులు చేయట్లేదు. రాష్ట్ర ప్రభుత్వం సరిగ్గా స్పందించలేదని చెప్పి రిపోర్టును ఇచ్చింది. అంతే కాకుండా పీపీపీ మోడల్ కాలేజీలు ఏర్పాటు ఈ రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు బలహీన వర్గాల వారికి అన్యాయం జరుగుతుంది. రోగులకు ఇబ్బంది కలుగుతోందన్నారు ప్రభుత్వ కాలేజీల సైతం 35 శాతం సెల్ఫ్ ఫైనాన్స్ కు కేటాయించిన విషయం వాస్తవమా.. కాదా.. జగన్ రెడ్డి పాలనలోనే 15 శాతం సీట్ల ఎన్నారై కోటా కింద అమ్ముకోవచ్చు వెసులు కల్పించిన ఘనత మీదా.. కాదా..? మీరా పీపీపీ గురించి మాట్లాడేది..? అని ఎద్దేవా చేశారు.ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం జగన్ రెడ్డి చేసిన నిర్వాకం వల్లన, ఆర్థిక అరాచకం వల్లన ఈ రోజు రాష్ట్రం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంది.కూటమి ప్రభుత్వంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్య ఆరోగ్య శాఖలో నీతి నిజాయితీగా ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా నిత్యం పర్యవేక్షిస్తు.. కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తూ.. ఇతర రాష్ట్రాల్లో ఏమైనా మెరుగైన వైద్య సదుపాయాలు ఉన్నాయో వాటి అన్నింటిని సమీక్షించుకుని ఈ రాష్ట్రంలో ఉత్తమమైన ఆరోగ్యరంగాన్ని బలోపేతం చేస్తున్నారు.వైసీపీ పాలనలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా విడదల రజినీ పని చేశారు. ఆమె చేసిన అవినీతి లేదు.. ఆమె చేయని దుర్మార్గం లేదన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నకిలీ మద్యాన్ని సరఫరా చేసి ఈ రాష్ట్రంలో 35 లక్షల మంది అనారోగ్యానికి గురయ్యారు. అనేక మంది కిడ్నీలు పాడైయ్యాయి. ఊపిరితిత్తులు పాడైయ్యాయి. అనేక మతిస్థిమితం కొల్పోయారు. కోటలి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈగల్ టీంలను ఏర్పాటు చేశారు. మంగళగిరిలో ఎయిమ్స్ ను ఏర్పాటు చేస్తే దానిని నిర్వీర్యం చేసిన మీరు ఈ రోజు వైద్య కళాశాల గురించి.. ప్రజారోగ్యం గురించి.. మాట్లాడుతున్నారంటే సిగ్గుతో తల దించుకోవాలి. 17 మెడికల్ కాలేజీలను పీపీపీ పరం చేస్తే నేను ధర్నాలు చేస్తా.. దీక్షలు చేస్తానంటూ జగన్ రెడ్డి మాట్లాడున్నాడు.

పార్టీలకుతీతంగా, ప్రాంతాలకుతీతంగా రూ.120 కోట్లు చెల్లించటం జరిగింది. పులివెందులలో మెడికల్ కాలేజీ పూర్తి అయిందని అంటున్నారు.. జగన్ రెడ్డి ఎప్పుడు వస్తాడో చెప్పాలి.. నేను కూడా వస్తా.. పులివెందుల మెడికల్ కాలేజీ పనులు ఎంత చేశారో చూద్దామని జగన్ కి సవాల్ విసిరారు.



# 75 ఏళ్ల స్ఫూర్తి!


# నరేంద్ర మోదీ

## భారతావనిని అత్యంత శక్తివంతంగా మార్చిన ధీశాలి

## ప్రపంచ మూడో ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దే దిశగా అడుగులు

**నరేంద్ర మోదీ పేరు వినగానే మనకు గుర్తుకు వచ్చేది ఒక నాయకుడి పేరు మాత్రమే కాదు. అది ఒక శక్తి, ఒక ఆత్మవిశ్వాసం, ఒక నిరంతర కృషికి చిహ్నం కూడా. . భారత రాజకీయాల్లో కొత్త శకం ఆరంభానికి ఆయన ప్రతీక. దేశంలో మార్పు, సవాలు, అభివృద్ధి అన్న మాటలకు ఆయనే ఒక రూపం.75 ఏళ్ల వయస్సులోకి అడుగుపెట్టినా,నేటికి ఆయన ఉత్సాహం, క్రమశిక్షణ, పనిపట్ల ఉన్న నిబద్ధత దేశానికే ప్రేరణ. ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతర కృషి చేస్తూ, ప్రతి క్షణాన్ని దేశం కోసం వినియోగించడం ఆయన ప్రత్యేకత. సాధారణ రాజకీయనాయకుడిగా కాకుండా, “ప్రజల మనిషి”గా ఆయనకు ఉన్న గుర్తింపు దేశమంతటా ఆయనను ప్రత్యేక స్థాయికి తీసుకెళ్లింది.**

మోదీ నాయకత్వం కేవలం విధానాలకే పరిమితం కాలేదు. ఆయన మాటల్లో,నిర్ణయాల్లో ఒక స్పష్టత ఉంటుంది. ఆయన తీసుకున్న ప్రతి నిర్ణయం, ప్రారంభించిన ప్రతి కార్యక్రమం దేశ ప్రజల్లో చర్చకు దారి తీసింది. ఒక నాయకుడి శక్తి కేవలం అధికారంలో కాకుండా, ప్రజల మనసుల్లో ఉంటుంది అని ఆయన ప్రస్థానం చెబుతోంది.ఆయన 75వ జన్మదినోత్సవం సందర్భం దేశానికి. ‘మనలో ప్రతి ఒక్కరిలోనూ ఉన్న శక్తిని క్రమశిక్షణతో, కృషితో, విశ్వాసంతో ముందుకు నడిపిస్తే, అసాధ్యమని అనిపించే లక్ష్యాలూ సాధ్యమవుతాయి’ అన్న సందేశాన్ని ఇస్తుంది. ఈ సందర్భం కేవలం ఆయన ప్రయాణాన్ని గుర్తు చేసుకోవడమే కాదు, ఆయన ఆలోచనల నుండి ప్రేరణ పొందే సమయం కూడా. ఒక నాయకుడి జీవితం దేశ దిశను ఎలా మార్చగలదో, ఒక వ్యక్తి సంకల్పం లక్షలాది మంది జీవితాలను ఎలా ప్రభావితం చేయగలదో ఆయన నిరూపించారు.



**బాల్యం-యవ్వనం :**

ప్రతి గొప్ప నాయకుడి జీవితంలో ఒక చిన్ననాటి కథ ఉంటుంది. ఆ బాల్యం ఆ వ్యక్తి గుణాలను, ఆలోచనలను, భవిష్యత్తు దిశను ప్రభావితం చేస్తుంది. నరేంద్ర మోదీ చిన్ననాటి జీవితం కూడా ఇలాగే ఆయన భవిష్యత్తుకు పునాదులను వేసింది.వడ్నగర్ అనే చిన్న పట్టణంలో పెరిగిన మోదీ, చిన్నతనం నుంచే కష్టాలు, సవాళ్లను ఎదుర్కొన్నారు. సాధారణ కుటుంబ పరిస్థితుల్లో పెరగడం వల్ల కష్టనష్టాలను భరించే శక్తి ఆయనలో పెరిగింది. చిన్న విషయాలలోనూ క్రమశిక్షణ, కృషి, పట్టుదల అనే గుణాలు అప్పుడే ఆయనలో మొలకెత్తాయి.చదువు పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ, జీవన అవసరాల కోసం చిన్నతనం నుంచే కుటుంబానికి తోడ్పడవలసి వచ్చింది. ఈ అనుభవం ఆయనలో “స్వయంకృషి” అనే విలువను బలంగా నాటింది. ఏ పని చిన్నది కాదని, కష్టపడి చేస్తే ప్రతి పని గౌరవ ప్రదమని ఆయన చిన్నతనంలోనే నేర్చుకున్నారు. మోదీ చిన్న వయసులోనే వివిధ కథలు, పురాణాలు, వీరుల గాథలు వింటూ పెరిగారు. వీటి ప్రభావం ఆయన మనసుపై బలంగా పడింది. దేశానికి సేవ చేయాలనే భావన ఆయనలో క్రమంగా పెరుగుతూ వచ్చింది.పాఠశాలలోనూ ఆయనకు ప్రత్యేకత ఉం డేది. వేదికపై నిలబడి ప్రసంగాలు చేయడం, చిన్నచిన్న కార్యక్రమాలను నిర్వహించడం ఆయనకు అప్పటి నుంచే ఇష్టం. ఈ గుణాలు తరువాత ఆయనను గొప్ప వక్తగా, సమూహాలను ఆకట్టుకునే నాయకుడిగా తీర్చిదిద్దాయి.ఆయన బాల్యంలోనే కష్టాలు ఎదురైనా, వాటిని భయపడకుండా ఎదుర్కోవడం, వాటి నుంచి నేర్చుకోవడం ఆయన ప్రత్యేకత. ఈ గుణమే తరువాతి కాలంలో ఆయన రాజకీయ ప్రస్థానానికి బలమైన పునాది అయ్యింది.చిన్ననాటి జీవితం మనిషిని ఎలా తీర్చిదిద్దుతుందో మోదీ బాల్యం చెబుతుంది. కష్టనష్టాల మధ్య పెరిగినా, క్రమశిక్షణతో, కృషితో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని ఆయన జీవితం ఒక సజీవఉదాహరణ. చిన్ననాటి కష్టాలు, అనుభవాలు నరేంద్ర మోదీని చిన్న వయస్సు లోనే గాఢంగా ప్రభావితం చేశాయి. కానీ ఆయనలో మరొక ప్రత్యేక కోణం కూడా ఉంది. ఆధ్యాత్మికత పట్ల ఆసక్తి. ఆయన యువకుడిగా ఉన్నప్పుడు ఆధ్యాత్మిక జీవితం, సాధన, సన్యాసుల అనుభవాలు ఆయన ఆలోచనలపై, నాయకత్వ శైలిపై గొప్ప ముద్ర వేశాయి.యువకుడిగా ఆయనకు హిమాలయాలు, ఆశ్రమాలు, సన్యాసుల జీవనశైలి పట్ల ఆకర్షణ ఉండేది. స్వల్ప కాలంలో ఆయన యాత్రలకు వెళ్లి, ఆధ్యాత్మిక జీవనాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించారు. ఈ అనుభవం ఆయనలోని మనోధైర్యాన్ని పెంచింది. సాధారణ జీవనం, ఉన్నతమైన ఆలోచనలు అనే సిద్ధాంతం ఆయన మనసులో పునాది వేసిం ది. ఆధ్యాత్మికతతో పాటు ఆయనలో దేశసేవ పట్ల మక్కువ పెరిగింది. భారతదేశం కేవలం ఒక భూ భాగం కాదు, ఒక జీవించి ఉన్న తల్లి అని ఆయన భావించారు. ఈ ఆలోచన ఆయనను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్ )వైపు నడిపించింది. ఆర్ ఎస్ ఎస్ లో చేరిన తర్వాత ఆయనకు క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావం మరింత బలంగా మారాయి.

**ప్రధానమంత్రిగా ప్రస్థానం:**

గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ సాధించిన విజయాలు ఆయనను జాతీయ స్థాయిలో గుర్తింపునకు తెచ్చాయి. అభివృద్ధి, క్రమశిక్షణ, బలమైన నాయకత్వం అనే లక్షణాలు దేశ ప్రజలకు కొత్త ఆశ కలిగించాయి. ఈ పరిస్థితుల్లో 2014 లోక్సభ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ ఆయనను ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రకటించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం.2014 ఎన్నికలు భారత రాజకీయ చరిత్రలో అత్యంత కీలక ఘట్టంగా నిలిచాయి. ఆ సమయానికి ప్రజలు అవినీతి, ఆర్థిక మాంద్యం, రాజకీయ అస్థిర త లతో విసిగిపోయారు. మోదీ “సుభిక్ష భారత్ – శక్తివంతమైన భారత్” అనే నినాదంతో ముందుకు వచ్చారు. ఆయన ఎన్నికల ప్రచారం అత్యంత విస్తృతం, సాంకేతికత ఆధారితంగా సాగింది. సామాజిక మాధ్యమాలను వినియోగిస్తూ యువతతో నేరుగా కలిశారు. అభివృద్ధి, ఉద్యోగావకాశాలు, పారదర్శక పరిపాలన, బలమైన దేశంఇవన్నీ ఆయన వాగ్దానాలు. ఎన్నికల ఫలితాలు చరిత్రాత్మకంగా నిలిచాయి. మూడు దశాబ్దాల తర్వాత ఒక పార్టీకి స్పష్టమైన మెజార్టీ లభించింది. నరేంద్ర మోదీ గారు 2014లో భారత ప్రధానమంత్రిగా ప్రమాణం చేశారు.ప్రధానమంత్రి అయిన తరువాత ఆయన కేవలం మాటల్లోనే కాక, పనుల్లోనూ మార్పు చూపించారు. ఆర్థిక రంగంలో గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జి ఎస్ టి) అమలు చేసి పన్నుల వ్యవస్థను సరళతరం చేశారు. డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతికతను ప్రతి ఇంటికి చేరువ చేశారు. మేక్ ఇన్ ఇండియా పథకంతో పరిశ్రమలను ప్రోత్సహించారు.


సామాజిక రంగంలో ఆయన ప్రవేశపెట్టిన పథకాలు కోట్లాది కుటుంబాలకుఆశాకిరణం అయ్యాయి. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచారు. ఉజ్వల యోజన ద్వారా పేద మహిళలకు ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లు అందించగా, జనధన్ ఖాతాలు ద్వారా ఆర్థిక వ్యవస్థలో కోట్లాది మంది మొదటిసారి భాగమయ్యారు.ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఆరోగ్యరంగంలో పెద్ద సంస్కర ణలు జరిగాయి. ఈ పథకం పేదలకు ఉచిత వైద్యం అందించడంలో విప్లవాత్మకమైన అడుగుగా నిలిచిం ది. మోదీ మొదటి పదవీకాలంలో చేసిన సంస్కరణలు, పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. పుల్వా మా దాడి తరువాత బాలాకోట్ వైమానిక దాడులు ఆయన నాయకత్వంపై ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచాయి. ఎన్నికల్లో మరోసారి ఘన విజయం సాధించి, భారతీయ జనతా పార్టీ 303 స్థానాలు గెలుచు కుం ది. ఇది మోదీ ప్రజాదరణ ఎంతగా పెరిగిందో చూపించింది. రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత మోదీ గ ఆర్థిక సంస్కరణలను వేగవంతం చేశారు. వ్యవసా య రంగంలో కొత్త విధానాలు, రైతుల ఆదాయాన్ని పెంచే పథకాలు తీసుకువచ్చారు. నీటి మిషన్, హౌసింగ్ ఫర్ ఆల్ వంటి కార్యక్రమాలు లక్షలాది ప్రజలకు ఆశను నింపాయి.జాతీయ ఏకత్వం, భద్రతపై ఆయన తీసుకున్న నిర్ణయాలు చర్చనీయాంశమయ్యాయి. ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం వంటి నిర్ణయాలు ఆయన నాయకత్వ శైలిని స్పష్టంగా ప్రతిబింబించాయి. 2014 నుండి 2019 వరకు మోదీ గారి ప్రయాణం ఆయనను కేవలం ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, సంస్కరణల శిల్పి, ప్రజల మనసులో విశ్వాసం నింపిన నాయకుడిగా నిలిపింది. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు, తీసుకున్న నిర్ణయాలు భారతదేశాన్ని కొత్త మార్గంలో నడిపించాయి. ఈ కాలం ఆయన నాయకత్వం దేశ చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది.నరేంద్ర మోదీ ప్రధానమంత్రి పదవీకాలంలో భారతదేశానికి విదేశాంగ రంగంలో విశేష గుర్తింపు లభించింది. ఆయన దృష్టి కేవలం దేశ భద్రత, ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి వద్దే కాకుండా, భారతదేశం అంతర్జాతీయ వేదికలపై గౌరవప్రదమైన స్థానాన్ని పొందడంలోనూ ఉంది.

మోదీ ప్రధాని స్థాయిలో వివిధ దేశాలకు పర్యటనలు చేశారు. అమెరికా, చైనా, జపాన్, యూరోప్, ఆఫ్రికా, మధ్యప్రాచ్యంప్రతి ప్రాంతంలోనూ భారతదేశం వ్యూహాత్మక భాగస్వామిగా ఉండేలా ఆయన సంబంధాలను బలపరిచారు. వ్యాపార, రక్షణ, సాంకేతికత రంగాల్లో అనేక ఒప్పందాలు, పెట్టుబడులు ఆయన చర్చల ద్వారా సాకారం అయ్యాయి.మోదీ జి20, యు ఎన్, బ్రిక్స్ ,ఎస్ సి ఓ వంటి అంతర్జాతీయ సమ్మేళనాల్లో భారతదేశ ప్రతినిధిగా సార్థకంగా నిలిచారు. ప్రసంగాల్లో, చర్చల్లో, వ్యూహరచనల్లో ఆయన చతురత, దృఢత ప్రతిబింబించింది. దేశం భద్రత, అభివృద్ధి, శాంతి స్థాపనపై ఆయన స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. మోదీ నాయకత్వంలో, భారతదేశం “భారత్” అనే బ్రాండ్ ను గ్లోబల్ స్థాయిలో మరింత బలపరిచింది.మోడీ విదేశీ పర్యటనల్లో కేవలం రాజకీయ, ఆర్థిక అంశాలు మాత్రమే కాకుండా, భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని, ప్రజాస్వామ్య విలువలను ప్రదర్శించడం ప్రధానంగా నిలిచింది. యువత, సాంస్కృతిక వేదికలు, సామాజిక కార్యక్రమాలుఅన్నీ ఆయన ప్రతినిధ్యపు విధానంలో భాగమయ్యాయి.మోదీ గారి విదేశాంగ విధానం భారతదేశాన్ని ప్రపంచ దృశ్యంలో మరింత బలవంతమైన, విశ్వసనీయ దేశంగా పరిచయం చేసింది. కేవలం శక్తివంతమైన సాంకేతిక, ఆర్థిక నిర్ణయాలతో కాక, సమగ్ర వ్యూహపరమైన దృష్టితో, దేశం అంతర్జాతీయంగా గౌరవప్రదమైన స్థానం పొందింది. ఈ విధానం ఆయన నాయకత్వానికి ఒక ప్రతీకగా నిలిచింది.

నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం కేవలం ఒక వ్యక్తి వృద్ధి, జీవిత సాధనాల జరుపుకోడమే కాక, భారతదేశం కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవడంలో ఒక సందర్భం. చిన్నతనంలోనే ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ, కృషి మరియు ప్రజాసేవా భావం ఆయనను ప్రత్యేక స్థాయికి తీసుకెళ్లింది.గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభించిన పయనం, ప్రధానమంత్రి పదవీలో సాధించిన సంస్కరణలు, అంతర్జాతీయ వేదికలపై సంతరించుకున్న గౌరవంబీఅన్ని కలిపి ఆయన జీవితం ఒక నైపుణ్య, పట్టుదల, స్ఫూర్తి ప్రతీకగా నిలిచింది.75 ఏళ్ల ఈ జీవితయాత్ర ‘సంకల్పం, కృషి, విశ్వాసం ఉంటే ప్రతి సవాల్ను ఎదుర్కోవచ్చు, ప్రతి లక్ష్యాన్ని చేరవచ్చు’అన్న సందేశాన్ని జాతికి ఇస్తుంది. నరేంద్ర మోదీ జీవితం ప్రతి భారతీయుడికి ప్రేరణ, ఒక మార్గదర్శకం కూడా!

**తేజస్విని - హైదరాబాద్**

## గుజరాత్ ముఖ్యమంత్రిగా



నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానంలో అత్యంత కీలకమైన దశ ఆయన గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమించబడిన కాలం. 2001లో ఆయనకు ఈ బాధ్యత అప్పగించబడింది. అప్పటికి రాష్ట్రం ఎన్నో సమస్యలతో బాధపడుతోంది. భూకంపం, ఆర్థిక కష్టాలు, పరిపాలనలో గందరగోళంబీ%శ్రీ% ఇవి ప్రజల్లో నిరాశను కలిగించాయి. ఈ పరిస్థితుల్లో మోదీ గారు ముఖ్యమంత్రి పదవి చేపట్టడం ఒక పెద్ద సవాలు.ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన మొదట దృష్టి పెట్టింది పరిపాలనలో క్రమశిక్షణను తీసుకురావడంపైనే. ప్రభుత్వ పనితీరు వేగంగా సాగాలి, ప్రజలకు సమయానికి సాయం అందాలి అనే లక్ష్యంతో ఆయన సంస్కరణలు చేపట్టారు. గుజరాత్ను అభివృద్ధి నమూనాగా మార్చాలని ఆయన సంకల్పించారు.పరిశ్రమలు, రహదారులు, విద్యుత్, నీటి పారుదలుఅన్ని రంగాల్లో ఆయన ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. “వైబ్రంట్ గుజరాత్” పేరుతో ప్రారంభించిన పెట్టుబడిదారుల సదస్సులు అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందాయి. దేశీయ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించడంలో ఆయన విజయం సాధించారు.అభివృద్ధి మార్గంలో ఆయనకు ఎదురైన సవాళ్లు చిన్నవి కావు. ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చిన కొద్దికాలానికే రాష్ట్రంలో సామాజిక ఉద్రిక్తతలు ఉధృతమయ్యాయి. 2002లో జరిగిన సంఘటనలు గుజరాత్ను, మోదీ గారినీ కఠినమైన పరీక్ష ఎదుర్కోనేలా చేశాయి. ఈ సంఘటనలపై దేశవ్యాప్తంగా చర్చలు, విమర్శలు వచ్చాయి. అయినప్పటికీ ఆయన ఆ సంక్షోభాన్ని ఎదుర్కొంటూ రాష్ట్ర పరిపాలనను ముందుకు నడిపించారు.మోదీ గారి నాయకత్వంలో ఒక ప్రత్యేకత ఉంది. ఆయన క్రమశిక్షణ, కఠిన నిర్ణయాలు, వేగవంతమైన పనితీరుబీఇవన్నీ ఆయన శైలిని స్పష్టంగా తెలియజేశాయి. చిన్న సమస్య అయినా, పెద్ద నిర్ణయం అయినా ఆయనలో కనిపించే స్పష్టత, నిబద్ధత ఆయనను బలమైన నాయకుడిగా నిలబెట్టాయి.ఆయన నాయకత్వం లో “అభివృద్ధి అందరికీ” అనే సూత్రం స్పష్టంగా కనిపించింది. విద్య, ఆరోగ్యం, సాంకేతికత, వ్యవసాయంబీప్రతి రంగంలో సమతుల అభివృద్ధి ఆయన లక్ష్యమైంది. ప్రజల అవసరాలు ఏమిటో తెలుసుకుని వాటికి తగిన విధంగా పథకాలు రూపొందించారు.ముఖ్యమంత్రి పదవిలో ఆయన ప్రదర్శన గుజరాత్ ప్రజల్లో విశ్వాసం కలిగించింది. అభివృద్ధి మాత్రమే మార్గం అని ఆయన చెప్పిన నినాదం ప్రజల్లో బలంగా ప్రతిధ్వనించింది. ఎన్నికలలో వరుస విజయాలు సాధించడం ఆయన నాయకత్వానికి ప్రజల మద్దతు ఎంత బలంగా ఉందో చూపించింది.గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ పదవీకాలం ఆయనకు ఒక పెద్ద పాఠశాల లాంటిది. సవాళ్లను ఎదుర్కొని, అభివృద్ధిని సాధించి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ఆయన ఆ దశలో సాధించిన ప్రధాన విజయాలు. ఈ అనుభవమే ఆయనను తరువాత దేశ ప్రధానమంత్రి స్థాయికి తీసుకెళ్లింది.



## ఆర్ఎస్ఎస్ నుండి రాజకీయ ప్రస్థానం వరకూ

ఆర్ ఎస్ ఎస్ లో ఆయన సాధారణ కార్యకర్తగా ప్రారంభించారు. సమావేశాల్లో పాల్గొనడం, ప్రజలకు సేవ చేయడం, చిన్నచిన్న కార్యక్రమాలను నిర్వహించడం ఆయన రోజువారీ జీవితంలో భాగమయ్యాయి. క్రమంగా ఆయనకు సహచరుల గుర్తింపు వచ్చింది. సుశ్రద్ధతో పనిచేసే వ్యక్తిగా ఆయనకు మంచి పేరు వచ్చింది.యువకుడిగా ఆయనలోని ఆలోచనలు ఎల్లప్పుడూ భిన్నంగా ఉండేవి. దేశం కోసం ఏమి చేయాలి? సమాజంలో మార్పు ఎలా తీసుకురావాలి? అనే ప్రశ్నలు ఆయనను ఎప్పటికప్పుడు వెంటాడేవి. ఈ ప్రశ్నలకు సమాధానంగా ఆయన సేవా కార్యక్రమాల్లో మరింతగా మమేకమయ్యారు.ఆర్ ఎస్ ఎస్ అనుభవం ఆయనలో వక్తృత్వాన్ని మెరుగుపరిచింది. పెద్దసంఖ్యలో ప్రజల ముందూ ధైర్యంగా మాట్లాడే గుణం ఆయనలో అప్పుడే పెరిగింది. ఈ గుణం తరువాత రాజకీయాల్లో ఆయనకు ప్రధాన బలంగా మారింది.ఆధ్యాత్మికత, సేవా భావంతో పెరిగిన నరేంద్ర మోదీ గారి జీవితం క్రమంగా ప్రజాసేవ వైపు, తరువాత రాజకీయాల వైపు మలుపు తిరిగింది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్లో ఆయన చేసిన కృషి, క్రమశిక్షణ ఆయనకు కొత్త అవకాశాలను తెచ్చిపెట్టింది. ప్రజల సమస్యలను దగ్గరగా గమనించడం, వాటిని పరిష్కరించాలనే ఆలోచన ఆయనలో బలపడింది.ఆయన కృషిని గమనించిన నాయకులు, గుజరాత్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ కార్యకలాపాలకు ఆయనను మరింతగా ముందుకు నడిపించారు. పార్టీ ఆవిర్భావ దశలోనే మోదీ గారు చురుకైన పాత్ర పోషించారు. ఆయన పనితీరు కేవలం ఒక సాధారణ కార్యకర్త స్థాయిలోనే ఆగిపోలేదు. వ్యూహరచనలో, సభల నిర్వహణలో, ప్రజలతో అనుబంధం పెంపొందించడంలో ఆయన తన ప్రత్యేకతను చూపించారు. 1980వ దశకంలో భారతీయ జనతా పార్టీ గుజరాత్లో బలపడేందుకు శ్రమిస్తున్నప్పుడు, మోదీ అహర్నిశలు కష్టపడ్డారు. చిన్న చిన్న సమావేశాల నుంచి వేలాది మంది హాజరయ్యే సభల వరకు, ఆయనే ప్రధాన నిర్వాహకుడిగా వ్యవహరించారు. ప్రతి పనిని ఆయన అత్యంత అంకితభావంతో నిర్వహించేవారు. చిన్న పనైనా, పెద్ద బాధ్యతైనా ఆయన సమాన శ్రద్ధతో చూసేవారు.ప్రజలతో నేరుగా కలవడం, వారి సమస్యలను విని వాటికి పరిష్కారం చూపే ప్రయత్నం చేయడం మోదీ గారి ప్రధాన లక్షణంగా మారింది. ఈ విధానం ఆయనను ఇతర నాయకులకంటే ప్రత్యేకంగా నిలబెట్టింది. గుజరాత్లో పార్టీని బలపర్చడంలో ఆయన చూపిన శ్రద్ధ, ప్రణాళికా నైపుణ్యం కీలకపాత్ర పోషించాయి. ఎన్నికల సమయంలో గ్రామాలను సందర్శించి, ప్రజలతో అనుబంధం పెంచడం ద్వారా పార్టీకి విశ్వసనీయతను సంపాదించిపెట్టారు.మోదీ కృషి, ప్రణాళికా శక్తి జాతీయ స్థాయిలోనూ గుర్తింపు పొందింది. క్రమంగా ఆయన ఒక సాధారణ కార్యకర్త నుండి వ్యూహకర్తగా, నిర్వాహకుడిగా, తరువాత ముఖ్యమంత్రి స్థాయికి ఎదగగలిగిన నాయకుడిగా రూపుదిద్దుకున్నారు.

# రసవత్తరంగా సూపర్ 4 రేస్

## 3 స్థానాల కోసం 5 జట్ల మధ్య పోటీ




ఆసియా కప్ 2025 లీగ్ స్టేజ్ చివరి దశకు చేరుకుంది. మరో మూడు మ్యాచ్లు మిగిలి ఉన్నాయి. ఆ తర్వాత టోర్నీ కీలక దశలోకి అడుగుపెట్టనుంది. అయితే సూపర్ 4 కు కేవలం టీమ్ఇండియానే అర్హత సాధించింది. ఇంకో మూడు జట్లు ఏవి? అనే సస్పెన్స్ కొనసాగుతుంది. ఆయా జట్ల భవిష్యత్తు ఈ చివరి మ్యాచ్ల మీదే ఆధారపడి ఉంది. ముఖ్యంగా పాకిస్థాన్, శ్రీలంక, ఆఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య సూపర్ ఫోర్ టికెట్ కోసం గట్టి పోటీ నెలకొంది. దీంతో మిగతా సీట్లు ఎవరి ఖాతాలో పడతాయనే దానిపై అందరి దృష్టి నిలిచింది.

**టీమ్ఇండియా ముందుగానే! :** టీమ్ఇండియా ఇప్పటివరకు రెండు మ్యాచ్లు ఆడి రెండింటిలోనూ ఘనవిజయం సాధించింది. యుఏఈపై 9 వికెట్ల తేడాతో గెలిచి, ఆ తర్వాత పాకిస్థాన్ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయాలతో 4 పాయింట్లు సంపాదించి గ్రూప్ ఏలో టాప్లో నిలిచింది. మరోవైపు ఓమన్ వరుసగా రెండు మ్యాచ్లోనూ ఓడడంతో టీమ్ఇండియా సూపర్ ఫోర్కి దూసుకెళ్లింది. సెప్టెంబర్ 21న దుబాయ్లో సూపర్ ఫోర్ తొలి మ్యాచ్ ఆడనుంది.

**పాకిస్థాన్ పరిస్థితి :** పాకిస్థాన్ ఇప్పటివరకు ఒక మ్యాచ్ నెగ్గి, ఇంకో మ్యాచ్ ఓడిపోయింది. టీమ్ఇండియాతో జరిగిన మ్యాచ్లో ఓటమి పాలైన పాక్, ఇప్పుడు యుఏఈపై జరగబోయే మ్యాచ్లో గెలవాల్సిందే. గెలిస్తే 4 పాయింట్లతో సూపర్ ఫోర్కి అర్హత సాధిస్తుంది. కానీ ఓడిపోతే యుఏఈకి అవకాశం దక్కుతుంది. ఇదే కారణంగా పాకిస్థాన్–యుఏఈ మ్యాచ్ టోర్నమెంట్లో అత్యంత ఆసక్తికరంగా మారింది. ఈ రెండు జట్ల మధ్య ఇవాళ (బుధవారం) రాత్రి మ్యాచ్ జరగనుంది.

**శ్రీలంక, అఫ్గాన్ పరిస్థితి ఒకటే! :** ప్రస్తుతం గ్రూప్ %దీ%లో శ్రీలంక టాప్లో ఉంది. ఆఫ్గానిస్థాన్తో ఆఖరి మ్యాచ్ మిగిలి ఉంది. ఆ మ్యాచ్ గెలిస్తే సూపర్ ఫోర్లోకి క్లియర్గా దూసుకుపోతుంది. ఓడితే మాత్రం స్వల్ప తేడాతోనే ఓడాలి. అప్పుడు గ్రూప్ ఏ లో శ్రీలంక, అఫ్గాన్, బంగ్లా మూడు జట్లు 4 పాయింట్లతో ఉంటాయి. మెరుగైన రన్రేట్ కారణాంగా శ్రీలంక, బంగ్లా సూపర్ 4కు వెళ్తాయి.
ఇక ఆఫ్గాన్ పరిస్థితి సింపుల్. వాళ్లు కూడా శ్రీలంకపై గెలవాలి. గెలిస్తేనే సూపర్ ఫోర్ టికెట్ కచ్చితంగా వస్తుంది. ఓడిపోతే నేరుగా టోర్నమెంట్ నుంచి తప్పుకుంటుంది. అంటే వారి భవిష్యత్తు పూర్తిగా ఆ ఒక్క మ్యాచ్ మీదే ఆధారపడి ఉంది. కానీ బంగ్లాదేశ్తో ఓటమి చెందడంతో ఆ జట్టుపై తీవ్రమైన ఒత్తిడి పెరిగింది. గతంలో చాలాసార్లు బంగ్లాపై పట్టు సాధించిన ఆఫ్గాన్ ఈసారి మాత్రం గెలవలేకపోయింది.




**బంగ్లాదేశ్ చేతిలో ఏమీ లేదు :** బంగ్లాదేశ్ నేరుగా తన చేతిలో ఏమీ లేకుండా ఇతర ఫలితాలపై ఆధారపడుతోంది. అఫ్గాన్పై శ్రీలంక గెలిస్తే బంగ్లాదేశ్ సూపర్ ఫోర్లోకి వెళ్తుంది. కానీ ఆఫ్గాన్ గెలిస్తే బంగ్లాదేశ్ టోర్నమెంట్ నుంచి తప్పుకోవాల్సిందే. అందుకే బంగ్లాదేశ్ అభిమానులు శ్రీలంక విజయం కోసం ఎదురుచూస్తున్నారు.

**హాంకాంగ్, ఓమన్, యుఏఈ ఇలా**
హాంకాంగ్ ఇప్పటికే టోర్నమెంట్ నుంచి తప్పుకుంది. ఓమన్, యుఏఈ గణాంకాల పరంగా ఇంకా ఉన్నా, ప్రాక్టికల్గా వారి ఛాన్సులు చాలా తక్కువ. కానీ యుఏఈ పాకిస్తాన్ను ఓడిస్తే సూపర్ ఫోర్లోకి వెళ్లే అదృష్టం కలుగుతుంది. కానీ అది జరిగేలా కనిపించడం లేదు.
మొత్తం మీద ఆసియా కప్ 2025 సూపర్ ఫోర్ రేస్ చాలా ఉత్కంఠభరితంగా మారింది. ఇండియా ఇప్పటికే చేరగా, పాకిస్తాన్ యుఏఈపై గెలవాలి, శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్పై తుది పరీక్షలో నిలవాలి, బంగ్లాదేశ్ మాత్రం ఇతరుల ఫలితాల కోసం వేచి చూడాలి. ఇక సెప్టెంబర్ 21 నుంచి మొదలయ్యే సూపర్ ఫోర్కు అంచనాల ప్రకారం ఇండియా వెంట పాక్, శ్రీలంక, బంగ్లాదేశ్ వచ్చే అవకాశం ఉన్నట్లు అర్థమవుతుంది.

# అఫ్గానిస్థాన్పై బంగ్లాదేశ్ విజయం




ఆసియా కప్ 2025లో భాగంగా గ్రూప్–బిలో అఫ్గానిస్థాన్తో జరిగిన మ్యాచ్లో బంగ్లాదేశ్ గెలుపొందింది. 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్కు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో అఫ్గాన్ సరిగ్గా 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.టాస్ గెలిచి బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్కు దిగింది. బ్యాటర్లలో ఓపెనర్ తంజిద్ హసన్ తమీమ్ (52బీ 31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సు) హాఫ్ సెంచరీ చేశాడు. సైఫ్ హసన్ (30), తౌహిద్ హృదోయ్ (26), షమీమ్ హుస్సేన్ (11), జాకేర్ అలీ (12లి), నూరుల్ హసన్ (12లి), లిటన్ దాస్ (9) పరుగులు తీశారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్ ఖాన్, నూర్ అహ్మద్ తలో రెండు వికెట్లు, ఒమర్జాయ్ ఒక వికెట్ తీశారు.తర్వాత 155 పరగుల టార్గెట్తో అఫ్గానిస్థాన్ బరిలోకి దిగింది. రహ్మానుల్లా గుర్బాజ్ (35బీ 31 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సు), అజ్మతుల్లా ఒమర్జాయ్ (30బీ 16 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సు), రషీద్ ఖాన్ (20బీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), గుల్బాదిన్ నైబ్ (16), నూర్ అహ్మద్ (14), మహ్మద్ నబీ (15) పరుగులు చేశారు. 146 పరగులకే అఫ్గాన్ ఆలౌటైంది. బంగ్లాదేశ్ బౌలర్లలో ముస్తాఫిజుర్ రెహ్మాన్ 3, నసూమ్ అహ్మద్, రిషద్ హొస్సేన్, తస్కిన్ అహ్మద్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

**ఆసక్తికరంగా సూపర్ 4 రేస్ :** తాజా విజయంతో బంగ్లాదేశ్ 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. అయితే బంగ్లా గ్రూప్ స్టేజ్లో అన్ని మ్యాచ్లు ఆడేసింది. ఇక అఫ్గాన్ రెండు మ్యాచ్లో ఒక విజయం, ఒక ఓటమితో 2 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. అఫ్గాన్ సూపర్ 3కు అర్హత సాధించాలంటే గురువారం శ్రీలంకతో జరిగే మ్యాచ్లో విజయం సాధించాల్సిందే. ఈ మ్యాచ్లో అఫ్గాన్ నెగ్గితే, బంగ్లా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అదే శ్రీలంక నెగ్గితే అఫ్గాన్ ఇంటి బాట పడుతుంది.

**తుది జట్లు**
**బంగ్లాదేశ్–** తాంజిద్ హసన్ తమీమ్, లిట్టన్ దాస్ (కెప్టెన్, వికెట్ కీపర్), సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జాకర్ అలీ, షమీమ్ హొస్సేన్, నూరుల్ హసన్, నసుమ్ అహ్మద్, రిషాద్ హుస్సేన్, ముస్తాఫిజుర్ రెహమాన్, తస్కిన్ అహ్మద్
**అఫ్గానిస్థాన్–** సెడిఖుల్లా అటల్, రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, మొహమ్మద్ నబీ, గుల్బాదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కరీం జనత్, రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, గజన్ఫర్, ఫజల్హాక్ ఫరూఖీ


# అంతర్జాతీయ క్రికెట్లో హైదరాబాదీ క్రికెటర్

## అమ్మ సపోర్ట్ తో గల్లీ నుంచి వరల్డ్ కప్ దాకా! - - హైదరాబాద్ నుంచి ఇంటర్నేషనల్ లెవెల్ కు అరుంధతి రెడ్డి క్రికెట్ జర్నీ




హైదరాబాద్ క్రికెటర్ అరుంధతి రెడ్డి అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం టీమ్ఇండియాలో కీలక ప్లేయర్గా రాణిస్తోంది. అనేక మ్యాచ్లో టీమ్ఇండియా విజయాల్లో కీలక పాత్ర పోషించింది. ఇక 2025 మహిళల వన్డే వరల్డ్కప్కు కూడా ఎంపికైంది. ఈ క్రమంలో అరుధంతి రెడ్డి క్రికెట్ జర్నీ ఏంటి? అలా ప్రారంభం అయ్యింది. అనే విషయాలు తెలుసుకుందాం!

**గల్లీలో షురూ :** ఆమె ఇంటి పక్కన గల్లీలో క్రికెట్ ఆడటం అరుంధతికి ఓ సరదా. ఆ ఇష్టాన్నీ ఆనందాన్నీ గమనించారు ఆమె తల్లి. అందుకే అరుంధతిని క్రికెట్ శిక్షణలో చేర్పించారు. ఆమె రాణిస్తే చూడాలని ఎన్నో కలలు కన్నారు. అయితే ఎంతో కష్టపడి అనుకున్నది సాధించి, అమ్మ కలను నిజం చేస్తూ రాణిస్తోంది అరుంధతి.అరుంధతి12 ఏళ్ల వయసులో అన్నయ్య రోహిత్తో కలిసి ఇంటిపక్క గల్లీలో క్రికెట్ ఆడేది. ఆ సమయంలో కూతురు సంతోషాన్ని చూసిన తల్లి భాగ్యరెడ్డికి తన చిన్నతనం గుర్తొచ్చింది. ఆమె తమ చిన్నప్పుడు వాలీబాల్ ఆడేవారు. కుటుంబ పరిస్థితుల కారణంగా ఆటకు దూరమై ఉపాధ్యాయురాలిగా మారారు. తన పరిస్థితి తన కూతురికి రావొద్దని అనుకున్నారు. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ. పిల్లల బాధ్యత మొత్తం ఆమెదే. కూతురు నోరు తెరిచి అడగకపోయినా ఆమెను క్రికెట్ శిక్షణలో చేర్చారు.
ఉదయం 4 గంటలకు గ్రౌండ్కు తీసుకెళ్లి, ఇంటికి వచ్చాక వంట చేసి అరుంధతిని పాఠశాలలో దించి ఆ తర్వాత ఆమె ఉద్యోగానికి వెళ్లేవారు. సాయంత్రం మళ్లీ క్రికెట్ ట్రైనిగ్కు తీసుకెళ్లి శిక్షణ పూర్తయ్యేంత వరకు అక్కడే ఉండి ఇంటికి తీసుకొచ్చేవారు. కొన్నేళ్లపాటు దీన్నే తన దినచర్యగా మార్చుకురు భాగ్యరెడ్డి.




**వికెట్ కీపర్ అనుకోని :** మిస్టర్ డిపెండెబుల్ రాహుల్ ద్రవిడ్, అరుంధతికి స్ఫూర్తి. నిజానికి తాను వికెట్ కీపర్ అవ్వాలనుకుందట. కానీ బౌలింగ్లో తన వేగాన్ని గమనించిన కోచ్ గణేశ్ ఆమెను బౌలింగ్వైపు ప్రోత్సహించారు. దీంతో ఆమెను కోచ్ గణేశ్ ఆల్రౌండర్గా తీర్చిదిద్దారు. తన కృషితో కష్టపడి 15 ఏళ్లకే అండర్– 19 హైదరాబాద్ జట్టుకు ఎంపికైంది. కెప్టెన్గా ఆ జట్టును నడిపింది కూడా. ఇక 2017లో ఇండియన్ రైల్వేలో చేరింది. అక్కడ తన ట్రైనర్ నూషిల్ అల్ ఖదీర్ తన భవిష్యత్తుకు ఎంతో సాయపడ్డార అరుంధతి చెప్పింది. 2018లో శిక్షణలో జరిగిన అండర్ 23 ఇంటర్ జోనల్ టోర్నమెంట్లో అరుంధతి రాణించింది. 4 మ్యాచ్లో తొమ్మిది వికెట్లు పడగొట్టి అంతర్జాతీయ సెలక్షన్ కమిటీ దృష్టిని తన వైపునకు తిప్పుకుంది. అంతే, ఇక అదే ఏడాది శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్కు టీమ్ఇండియా జట్టుకు ఎంపికైంది. ఆ తర్వాత ఏకంగా టీ20 వరల్డ్కప్ జట్టులోనూ స్థానం సంపాదించింది.

**అంత ఈజీ కాదు :** అరుంధతి ఇప్పటివరకూ 38 టీ20 (అందులో 3 టీ20 వరల్డ్కప్, 9వన్డే ఇంటర్నేషనల్) మ్యాచ్లు ఆడింది. అయితే తక్కువ పరుగులిస్తూ వికెట్లు పడగొట్టగలనని నిరూపించుకుంది. కానీ, కొత్త బౌలర్ల రాకతో పోటీ ఎక్కువై జట్టులో స్థానం నిలదొక్కుకోలేకపోయింది. ఆ సమయంలో రైల్వేస్లో ఉద్యోగాన్ని సైతం వదిలేసి, కేరళ జట్టులోకి మారింది.అక్కడ కోచ్ బిజూ జార్జ్ ఆధ్వర్యంలో రెండేళ్లపాటు శిక్షణ తీసుతుంది. ఈ శిక్షణలో అరుంధతి రాటుదేలి, గతేడాది మళ్లీ జట్టులోకి వచ్చింది. ఇక డబ్ల్యూపీఎల్లోనూ దిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తరఫున ఆడి తనను తాను నిరూపించుకుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్లో ఆడుతున్న అరుంధతి, సెప్టెంబర్ 30న ప్రారంభం కానున్న ఐసీసీ ఉమెన్స్ వరల్డ్ కప్లో జట్టులోనూ చోటు దక్కించుకుంది. సంపాదించుకుంది. “మధ్య తరగతి అమ్మాయిని. అయినా, అంతర్జాతీయ స్థాయిలో ఆడగలిగే ఛాన్ను అందుకున్నానంటే అది ట్రైనర్ల ఎంకరేజ్మెంట్ మాత్రమే కాదు, అమ్మ నాపై ఉంచిన భరోసా కూడా. నేను నోరు తెరిచి అడగకపోయినా నా మనసు తెలుసుకుని కష్టమైనా, నష్టమైనా మా అమ్మ ప్రతి విషయంలో నాకు అండగా నిలిచింది. నేను రాణించాలని ఎన్నో కలలు కంది. అందుకే ఎన్ని ఎన్ని క్లిష్ట పరిస్థితులు ఎదురైనా పట్టుదలతో అవన్నీ దాటుకుంటూ వస్తున్నా. భారత్కు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు గర్విస్తున్నా. అత్యుత్తమ ఆల్రౌండర్గా పేరు తెచ్చుకోవడమే నా లక్ష్యం” అని చెప్పుకొచ్చింది.



# పాకిస్థాన్ క్రికెటర్ల కు సంస్కారం లేదు

## మాజీ క్రికెటర్ మదన్ లాల్ తీవ్ర ఆగ్రహం



ఆసియా కప్లో పాకిస్థాన్ ఆటగాళ్లతో టీమ్ఇండియా ప్లేయర్లు కరచాలనం చేయని సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా భారత ఆటగాళ్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇది పాక్కు తీవ్ర అవమానమని భావించిన ఆ జట్టు మాజీలు.. పలు ఇంటర్వ్యూల్లో అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇటీవల ఓ షోలో పాక్ మాజీ కెప్టెన్ మహ్మద్ యూసఫ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. టీమ్ఇండియా సారథి సూర్యకుమార్ యాదవ్ పేరును సరిగ్గా పలకని యూసఫ్పై మాజీ క్రికెటర్ మదన్లాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాక్ ఆటగాళ్ల చదువూ, సంస్కారం ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశాడు.“ఇదంతా పబ్లిసిటీ స్టంట్. పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు తరచూ వార్తల్లో నిలిచేందుకు ఇలా చేస్తుంటారు. భారత్ ఆటగాళ్ల దెబ్బకు వారి మైండ్ బ్లాంక్ అయింది. దీంతో అసభ్యంగా మాట్లాడటం మొదలుపెట్టారు. ఇది వారి చదువు, సంస్కారం తెలియజేస్తోంది. తిట్టడమనేది ఎప్పుడూ ఉపేక్షించం. వారిపై స్పందిస్తే అనవసరంగా ఎక్కువ పబ్లిసిటీ ఇచ్చినట్లు అవుతుంది. వారు కోరుకొనేది కూడా అదే. అంపైరింగ్పైనా అసహనం వ్యక్తం చేయడం ఆశ్చర్యమేస్తోంది. ఇప్పుడున్న రోజుల్లో టెక్నాలజీ ఏ స్థాయికి చేరుకుందో తెలిసిందే. వారికి ఏమైనా అనుమానాలు ఉంటే సమీక్ష అడగొచ్చు. తప్పైతే నిర్ణయం రివర్స్ అవుతుంది. కానీ, అలా చేయకుండా నిందలు వేయడం సరైంది కాదు. ఎప్పుడు సమీక్ష తీసుకోవాలి? ఎప్పుడు అవసరం లేదనేది అర్థం చేసుకుంటేనే క్రికెట్లో మెరుగ్గా రాణించగలం” అని మదన్లాల్ వ్యాఖ్యానించాడు.

**యూసఫ్ ఏమన్నాడంటే? :** పాకిస్థాన్ ఓటమి తర్వాత ఓ ఛానల్లో జరిగిన చర్చా కార్యక్రమంలో యూసఫ్ పాల్గొన్నాడు. ఆ సందర్భంగా యూసఫ్ మాట్లాడుతూ.. టీమ్ఇండియా చేసిన పొరపాటు నుంచి తప్పించుకోలేదు అంటూ జట్టు సారథి సూర్యకుమార్ పేరును అసభ్యంగా పలికాడు. దీంతో యాంకర్ అతడికి అడ్డుతగిలారు. భారత కెప్టెన్ పేరు సూర్యకుమార్ యాదవ్ అని చెప్పగా.. మళ్లీ అలాగే యూసఫ్ సంబోధించాడు. ఆ తర్వాత కొనసాగిస్తూ ‘మోసపూరిత చర్యలతో భారత్ గెలుస్తోంది. అంపైర్లను వారికి అనుకూలంగా మార్చుకున్నారు. రిఫరీ కూడా వారి మాటే వింటున్నారు. ప్రతి దానికీ పరిమితి ఉంటుంది’ అని నోరుపారేసుకున్నాడు. దీనిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. అయినా, వెనక్కి తగ్గని యూసఫ్.. మరోసారి సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టాడు. గతంలో షాహిద్ అఫ్రిదిపై ఇర్ఫాన్ పఠాన్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ భారత మీడియాపైనా కామెంట్ చేశాడు.

# టీమ్ ఇండియా జెర్సీ అపోలో టైర్

భారత్ క్రికెట్ జట్టుకు ప్రముఖ టైర్ల తయారీ సంస్థ అపోలో జెర్సీ స్పాన్సర్గా ఖరారైంది. అపోలో టైర్స్ జెర్సీ స్పాన్సర్ హక్కులను దక్కించుకుంది. 2028 వరకు భారత్ ఆడే మ్యాచ్లకు జెర్సీ స్పాన్సర్గా అపోలో టైర్స్ వ్యవహరించనున్నట్లు రీసెంట్గా బీసీసీఐ ప్రకటించింది. ఇందుకోసం ఒక్కో మ్యాచ్కు రూ. 4.50 కోట్లను అపోలో టైర్స్ చెల్లించనుంది.ఈ క్రమంలో టీమ్ఇండియాకు తొలిసారి జెర్సీ స్పాన్సర్షిప్ డీల్ ఎప్పుడు కుదిరిందో మీకు తెలుసా? అసలు భారత క్రికెట్ జట్టు జెర్సీకి తొలి స్పాన్సర్ ఎవరో తెలుసా? అలాగే ఇప్పటిదాకా ఏయే కంపెనీలు జెర్సీ స్పాన్సర్గా వ్యవహరించాయి. ఎన్నేళ్లు స్పాన్సర్షిప్ చేశాయి. ఎయే కంపెనీలు బీసీసీఐకు ఎంత మొత్తం ఇచ్చాయి? అనే వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం!
టీమ్ఇండియాకు ప్రముఖ కంపెనీ ఐటిసి లిమిటెడ్ జెర్సీ స్పాన్సర్గా వ్యవహరించింది. ఈ కంపెనీయే తొలి స్పాన్సర్ కావడం విశేషం. 1993 నుంచి 2001 వరకు దాదాపు 8ఏళ్లు ఐటిసి లిమిటెడ్ స్పాన్సర్గా ఉంది. అప్పట్లో టెస్టుకు రూ.35 లక్షలు, వన్డేకు రూ.32 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. ఈ భాగస్వామ్యం ఎనిమిదేళ్లు అంటే 2001 వరకు కొనసాగింది.

**సహారా :** 2001 జూన్లో సహారా ఇండియా జెర్సీ స్పాన్సర్గా ఎంట్రీ ఇచ్చింది. టీమ్ఇండియా జెర్సీపై దాదాపు 12ఏళ్లు సహారా పేరే ఉంది. 2010లో మళ్లీ ఈ స్పాన్సర్షిప్ భారీ ధరకు రెన్యువల్ అయ్యింది. అంతర్జాతీయ మ్యాచ్కు రూ. 3.34 కోట్లు చెల్లించేలా 2010లో అగ్రిమెంట్ కుదిరింది. సహార అసోసియేషన్ సక్సెస్ఫుల్గా రన్ అయ్యింది. దీంతోపాటు సహారా ఇండియా సంస్థ ఐపీఎల్లో ఎంట్రీ ఇచ్చిది. ఐపీఎల్లో సహారా కంపెనీ పుణే వారియర్స్ ఇండియా జట్టను సొంతం చేసుకుంది. అయితే బి సిసిఐ తో వివాదాల వల్ల 2013లో అగ్రిమెంట్ ముగిసింది.

LEAD SPONSOR

**స్టార్ ఇండియా :** 2014లో స్టార్ ఇండియా అనేక కంపెనీల నుంచి పోటీని ఎదుర్కొని, స్పాన్సర్షిప్ రైట్స్ పొందింది. ఈ ఒప్పందం ద్వారా బి సిసిఐ ద్వైపాక్షిక మ్యాచ్కు రూ.1.92 కోట్లు, ఐసిసి మ్యాచ్లకు రూ. 61 లక్షలు సంపాదించింది. ఈ ఒప్పందం 2017లో ముగిసింది. రెన్యూవల్ కూడా కాలేదు.

**ఒప్పో మొబైల్స్ :** చైనా స్మార్ట్ఫోన్ దిగ్గజం ఒప్పో మొబైల్స్ రూ.1,079 కోట్ల రికార్డు ధరకు ఒప్పందం కుదుర్చుకుంది. బిసిసి ఐ ద్వైపాక్షిక మ్యాచ్లకు రూ.4.61 కోట్లు అలాగే ఐసిసి మ్యాచ్కు రూ. 1.51 కోట్లు అందుకుంది. అయితే, ఈ ఆగ్రిమెంట్ కేవలం రెండు సంవత్సరాలకే మార్కెటింగ్ స్ట్రాటజీలో కారణాలు పేర్కొంటు ఒప్పందం నుంచి మధ్యలోనే 2019లో వైదొలిగింది.

**బైజూస్ :** భారతదేశ ఎడ్యూకేషన్ టెక్ లీడర్ బైజూస్ 2019 మధ్యలో ఎంట్రీ ఇచ్చింది. ఒప్పో కాంట్రాక్ట్ నిబంధనల ప్రకారమే బైజూస్ కొనసాగింది. ఈ అగ్రిమెంట్ మూడున్నర సంవత్సరాలు కొనసాగింది. ఇది 2023 మార్చిలో ముగిసింది. బైజూస్ సెప్టెంబర్ 2019 నుంచి మార్చి 2023 వరకు దాదాపు నాలుగు సంవత్సరాలు టీమ్ఇండియా స్పాన్సర్గా కొనసాగింది.

**డ్రీమ్ 11** భారత ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్ఫామ్ డ్రీమ్11 మార్చి 2023లో స్పాన్సర్గా ఎంపికైంది. 158 మ్యాచ్లకు రూ. 358 కోట్ల విలువైన ఈ ఒప్పందంబిసిసిఐ కి ద్వైపాక్షిక మ్యాచ్కు రూ. 4 కోట్లు ఐసిసి మ్యాచ్కు రూ. కోటి చెల్లించింది. అయితే, రీసెంట్గా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2025 ఆన్లైన్ గేమింగ్ యాక్ట్ చట్టం కారణంగా డ్రీమ్ 11 అగ్రిమెంట్ నుంచి తప్పుకుంది. దీంతో తాజాగా అపోలో స్పాన్సర్గా వచ్చింది.

# ఛీ.. ఛీ.. ఆటే కాదు..

## ఆసియా కప్ 2025లో హైడ్రామా! - నిరసన చేయడం కూడా చేతకాదా?




ఆసియా కప్ 2025లో అనుకొని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ‘హ్యాండ్ షేక్’ వివాదం నేపథ్యంలో పాకిస్తాన్ జట్టు హైడ్రామా చేస్తోంది. నేడు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లో జరగాల్సిన మ్యాచ్ సమయానికి పాకిస్తాన్ జట్టు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంకి రావాల్సి ఉండగా ఆటగాళ్లు అందరూ హొటల్ రూమ్ కే పరిమితమైంది. భారత్ తో జరిగిన మ్యాచ్ లో.. మ్యాచ్ ముగిసిన తర్వాత హ్యాండ్ షేక్ ఇవ్వని కారణంగా పాకిస్థాన్ జట్టు ఈ విధంగా నిరసన తెలుపుతోందని అర్థమవుతుంది.నేడు జరగాల్సిన మ్యాచ్ కు మొదట పాకిస్తాన్ జట్టు దూరంగా ఉందని అందరు భావించారు. అయితే, ఇక్కడ ఓ కొత్త ట్విస్ట్ జరిగింది. ఏమైందో ఏమో తెలియదు కానీ.. పాకిస్తాన్ జట్టు మళ్లీ మనసు మార్చుకుని మ్యాచ్ ఆడటానికి సిద్ధమయింది. దీంతో పాకిస్తాన్ జట్టు బసచేస్తున్న హొటల్ నుండి దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంకు బయలుదేరింది. అధికారిక వార్తల ప్రకారం మ్యాచ్ ఎనిమిది గంటలకు మొదలవ్వాల్సి ఉండగా గంట సమయం ఆలస్యంగా 9 గంటలకు ప్రారంభమవుతుందని ధ్రువీకరించారు.
ఈ నేపథ్యంలో పాకిస్తాన్ బోర్డుపై ఐసీసీ ఎలాంటి చర్యలు చేపడుతుందో వేచి చూడాల్సిందే. ఇక ఈ విషయంపై సోషల్ మీడియాలో పాకిస్తాన్ జట్టుపై క్రికెట్ ఫ్యాన్స్ విపరీతంగా ట్రోల్స్ చేస్తున్నారు. ఏ విషయంలోనైనా పాకిస్తాన్ కు క్లారిటీ ఉందని.. అది మ్యాచ్ ఆడే విషయంలోనైనా.. అలాగే ఇలా నిరసనలు తెలిపే విషయంలోనైనా క్లారిటీ లేకపోవడంపై క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు.

# 'బ్యాండ్ మేళం'
## ఫస్ట్ బీట్ రిలీజ్

'కోర్ట్' చిత్రంలో హర్ష్ రోషన్, శ్రీదేవీ అపల్లా అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. మరోసారి ఈ ఇద్దరూ ఓ అందమైన ప్రేమ కథతో ఆడియెన్స్ ముం దుకు రాబోతోన్నారు. ఈ క్యూట్ కాంబోని బ్లాక్ బస్టర్ రచ యిత కోన వెంకట్ తెరపైకి తీసుకు వస్తున్నారు. ఈ చిత్రాన్ని కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై కావ్య, శ్రావ్య నిర్మిస్తున్నారు. శివరాజు ప్రణవ్ ఈ చిత్రాన్ని సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మ్యాంగో మాస్ మీడియా ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. సంగీతం, ప్రేమ, భావోద్వేగాలు, మనోహర మైన కథతో ఈ మూవీని



సతీష్ జవ్వాజీ తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ అధికారికంగా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను టైటిల్ గ్లింప్స్‌తో ప్రకటించారు. ఈ చిత్రానికి 'బ్యాండ్ మేళం' అని టైటి ల్‌ను పెట్టారు. "ఎవ్రీ బీట్ హ్యాజ్ యాన్ ఎమోషన్" అనేది ఉప శీర్షిక. టైటిల్ గ్లింప్స్‌ను ఫస్ట్ బీట్ అంటూ రిలీజ్ చేశారు. తెలంగాణ యాసలో విజయ్ బుల్గానిన్ స్వర పరిచిన అందమైన ఓ జానపద గీతంతో గ్లిం ప్స్ ప్రారంభమైంది. ఈ ఫస్ట్ బీట్‌లో యాదగిరి (హర్ష్ రోషన్) తన ప్రేయసి రాజమ్మ (శ్రీదేవి అపల్ల) కోసం ఇంట్లోకి వచ్చి వెతుకుతుంటాడు. తెలంగాణ యాసలో హీరో హీరోయిన్ల మధ్య జరిగే సంభాషణ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇక చివర్లో అయితే హార్ట్ టచింగ్ ఎమోషన్, మ్యూజిక్‌తో టైటిల్ గ్లింప్స్ అందరినీ కదిలించేలా ఉంది. ఈ టైటిల్ గ్లింప్స్ చూసిన తరువాత ఓ అందమైన గ్రామీణ ప్రేమ కథను తెరపై చూడబో తోన్నామనే ఫీలింగ్ మాత్రం అందరిలోనూ కలిగింది. ఆస్కార్ అవార్డు గ్రహీత అయిన గీత రచయిత చంద్రబోస్ ఈ చిత్రానికి సాహిత్యం అందిస్తున్నారు. శివ ముప్పరాజు ఎడిటింగ్, స్క్రీన్ ప్లే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## తిరువీర్ 'ది గ్రేట్ వెడ్డింగ్ షో' లాంటి మరిన్ని సినిమాలు చేయాలి

వెర్సటైల్ యాక్టర్ తిరువీర్, టీనా శ్రావ్య హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. 7 పి.ఎం.ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై సందీప్ అగరం, అస్మితా రెడ్డి బాసిని ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 7న సినిమా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ మంగళవారం టీజర్‌ను రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్



కమ్ముల రిలీజ్ చేశారు. అనంతరం శేఖర్ కమ్ముల మాట్లాడుతూ "ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో టీజర్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. సినిమా టీమ్ మొత్తం యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా కనిపిస్తోంది. అందరిలో మంచి వైబ్ ఉంది. సినిమా టీజర్ సరదాగా సాగిపోయింది. తిరువీర్ ప్రామిసింగ్ హీరో. టాలీవుడ్‌లో తనకంటూ సొంతంగా ఓ స్పేస్ క్రియేట్ చేసుకుంటాడు. ఈ ఈవెంట్‌కు పిలిచినప్పుడే ఇదొక స్పెషల్ ఫిల్మ్ అనిపించింది. తీరువీర్‌కు ప్రీ వెడ్డింగ్ షో లాంటి మరిన్ని మంచి సినిమాలు చేయాలి. హీరోయిన్ నాచురల్‌గా కనిపించింది. ఇలాంటి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు నిర్మించడానికి ధైర్యం, పాషన్ ఉండాలి. నిర్మాతలను చూస్తుంటే నా డాలర్ డ్రీమ్స్, ఆనంద్ రోజులు గుర్తొచ్చాయి. కంప్లీట్ క్లీన్ ఫిల్మ్ అని తీరువీర్ అన్నాడు. బ్యాక్‌డ్రాప్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. టీజర్‌ను చూడగానే సినిమా చూడాలని అనిపిస్తుంది. దర్శకుడి మార్కు కనిపిస్తుంది. ప్రీ వెడ్డింగ్ షో సినిమా పెద్ద విజయాన్ని సాధించాలి" అని తెలిపారు. హీరో తిరువీర్ మాట్లాడుతూ "ఫ్రెండ్ సజేషన్‌తో 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' కథ విన్నాను. కథ వింటున్నప్పుడు స్టార్టింగ్ నుంచి చివరి వరకు నవ్వుతూనే ఉన్నాను. అప్పుడే ఈ సినిమా చేయాలని ఫిక్సయ్యాను. మార్కెట్ లెక్కల గురించి ఆలోచించకుండా నిర్మాతలు సందీప్, రంజిత్ ధైర్యంగా సినిమా చేయడానికి ముందుకొచ్చారు. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ రిస్క్ చేసి సినిమా చేస్తున్నప్పుడు మంచి కథను సపోర్ట్ చేయడానికి నేను ఏం చేయగలను అనిపించింది. పప్పేట్ షో అనే బ్యానర్ లాంఛ్ చేసి రెమ్యూనరేషన్ తీసుకోకుండా సినిమాలో భాగం అయ్యాను. ఈ సినిమా నా నమ్మకాన్ని నిలబెడితే భవిష్యత్తులో ఇలాంటి కొన్ని సినిమాలు చేస్తాను. షూట్ మొత్తం పిక్నిక్‌లా సాగింది. ఇంటిల్లిపాది కలిసి చూసే మంచి సినిమాగా పప్పేట్ షో నిలుస్తుంది" అని చెప్పారు.

## 'కాయిన్' ఫస్ట్ ఫ్లిప్ మూవీ గ్లింప్స్, టైటిల్ పోస్టర్

వరుస చిత్రాలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకునేందుకు ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ నిరంతరం పని చేస్తున్నారు. హీరోగా వరుస చిత్రాలతో బిజీగా ఉన్న ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్‌తో శ్రీకాంత్ రాజారత్నం నిర్మాతగా జైరామ్ చిటికెల తెరకెక్కిస్తున్న చిత్రం 'కాయిన్'. చంద్రహాస్ పుట్టిన రోజు (సెప్టెంబర్ 17) సందర్భంగా ఈ మూవీ గ్లింప్స్, టైటిల్ పోస్టర్‌ను బుధవారం నాడు రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో.. దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడుతూ.. "కాయిన్' సినిమాతో ఇండస్ట్రీలోకి కొత్త టాలెంట్ రావాలని కోరుకుం




టున్నాను. ప్రభాకర్‌గారితో నాకు చాలా ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. చంద్రహాస్ నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. 'కాయిన్' చుట్టూ ఇంత జరిగిందా? అని కథ చెప్పినప్పుడు షాక్ అయ్యా. ట్రైలర్ వచ్చిన తరువాత చిత్రంపై మరింత అంచనాలు పెరుగుతాయని నమ్మకంగా ఉన్నాను. టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ మాట్లాడుతూ.. 'యథార్థ సంఘటనల ఆధారంగా మా దర్శకుడు జైరామ్ ఈ 'కాయిన్' మూవీని తీస్తున్నారు. పాత ఐదు రూపాయల కాయిన్స్‌ని బ్యాన్ చేయడం, ఆ కాయిన్స్ మెల్ట్ చేయడం, వాటి నేపథ్యంలో క్రైమ్ అనే పాయింట్లతో అద్భుతంగా కథను రాసుకున్నారు. జైరామ్ పనితనం నాకు చాలా నచ్చింది. జైరామ్ భవిష్యత్తులో స్టార్ డైరెక్టర్ అవుతారు. 'కాయిన్' ఫస్ట్ ఫ్లిప్‌ను లాంచ్ చేసేందుకు వచ్చిన సాయి రాజేష్ అన్నకి థాంక్స్. నిమిషి మ్యూజిక్ డైరెక్టర్‌గా పెద్ద స్థాయికి వెళ్తారు. శ్రీకాంత్ రాజా రత్నం ఎంతో ప్యాషన్ ఉన్న నిర్మాత. ఆయనకు కథపై చాలా నమ్మకం ఉంది. నేను కథ నచ్చితే ఏ జానర్ అన్నది ఆలోచించను.

# 'రాజాసాబ్' ప్లానింగ్ పీక్స్



రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమా 2026 జనవరి 9న రిలీజ్ ఫిక్స్ చేశారు. సంక్రాంతి బరిలో ప్రభాస్ తన స్టామినా చూపించాలని దిగుతున్నాడు. ఆల్రెడీ సంక్రాంతికి ఇప్పటికే కొన్ని సినిమాలు రిలీజ్ షెడ్యూల్ చేశాయి. ఐతే రాజా సాబ్ తో ఆ సినిమాలు పోటీ పడక తప్పదు. మారుతి డైరెక్షన్ లో హర్రర్ థ్రిల్లర్ జోనర్ లో వస్తుంది రాజా సాబ్. టీజర్ తోనే సినిమా సంథింగ్ స్పెషల్ అనిపించేశాడు మారుతి. రాజా సాబ్ కి థమన్ మ్యూజిక్ సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లేలా ఉంటుందనిపిస్తుంది. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? ప్రభాస్ ఎలివేషన్స్ పీక్స్.. రాజా సాబ్ సినిమా ఫ్యాన్ ఫీస్ట్ పక్కా అనేస్తున్నారు మేకర్స్. సినిమాలో ప్రభాస్ క్యారెక్టరైజేషన్ తో పాటు ఆయనకు ఇచ్చే ఎలివేషన్స్ ఇంకా స్క్రీన్ ప్లే అన్నీ కూడా రెబల్ ఫ్యాన్స్ కి మాత్రమే కాదు ఆడియన్స్ కి ఫుల్ ట్రీట్ ఇస్తాయట. ఈ సినిమాలో ప్రభాస్ ఎంట్రీ సాంగ్ ని కూడా ఒక ర్యాప్ సాంగ్ గా ప్లాన్ చేస్తున్నారట. థమన్ ఈ సాంగ్ ని డిఫరెంట్ గా డిజైన్ చేశాడని టాక్. రాజా సాబ్ సినిమాలో థమన్ బాలీవుడ్ ఓల్డ్ క్లాసిక్ సాంగ్ ఒకటి రీమిక్స్ చేస్తాడన్న టాక్ వచ్చింది. అది ఉందో లేదో తెలియదు కానీ ప్రభాస్ ఎంట్రీ సాంగ్ మాత్రం ర్యాపర్ సూరజ్ చెరుకత్ తో పాడిస్తున్నాడట. ఆల్రెడీ సాంగ్ కంపోజింగ్ పూర్తవగా త్వరలో షూట్ చేస్తారట. ఈ మూవీలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ ఫిమేల్ లీడ్ గా చేస్తున్నారు. హర్రర్ జోనర్ లోనే కొత్త అటెంప్ట్.. రాజా సాబ్ సినిమా హర్రర్ జోనర్ లోనే కొత్త అటెంప్ట్ అని అంటున్నారు. మారుతి మార్క్ కామెడీ మిస్ అవ్వదని టీజర్ తోనే చూపించారు. ఇక రెబల్ ఫ్యాన్స్ కోరుకునే మాస్ అంశాలైతే కొదవ ఉండదని టాక్. ఏది ఏమైనా మారుతి రాజా గారి ఇమేజ్ కి తగ్గట్టుగానే రాజా సాబ్ ని చేస్తున్నాడని అనిపిస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సంక్రాంతికి వస్తుంటే హనుతో చేస్తున్న సినిమా సమ్మర్ లేదా సెకండ్ హాఫ్ లో రిలీజ్ ఉంటుందట. ఇక సందీప్ వంగతో చేసే స్పిరిట్ సినిమా సెట్స్ మీదకు వెళ్లేందుకు రెడీగా ఉంది. ప్రభాస్ డేట్స్ కోసమే సందీప్ వెయిటింగ్ అని టాక్. ఇదే కాకుండా మరో 3 సినిమాలు ప్రభాస్ లైన్ లో ఉన్నాయి.

## 'భద్రకాళి' నా కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మూవీ

విజయ్ ఆంటోనీ 'మార్గన్' విజయం తర్వాత మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'భద్ర కాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కనెక్ట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్ మెంట్, రాణాదగ్గుబాటి స్పిరిట్ మీడి యాతో కలిసి గ్రాండ్‌గా రిలీజ్ చేస్తు న్నారు. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీ రో విజయ్ ఆంటోనీ విలేకరుల సమా వేశంలో సినిమా విశేషాలు పంచు కున్నారు.



**భద్రకాళి కథ ఎలా ఉండబోతుంది?**

భద్రకాళి పొలిటికల్ థ్రిల్లర్. కరెంట్ పాలిటిక్స్ ఇందులో కోర్ ఎలిమెంట్. నేను పొలిటికల్ మీడియేటర్‌గా కనిపిస్తాను. సాదరణంగా రాజకీయాల్ని మనం సిని మాల్లో చాలా డ్రమెటిక్‌గా చూస్తాం. కానీ ఈ సినిమాలో పాలిటిక్స్ చాలా నేచు రల్‌గా చూపించడం జరిగింది. రాజకీయాల్లో ఒక మీడియేటర్ పాత్ర ఎలా ఉం టుంది? ఒక పెద్ద పెద్ద స్కాంలో తన పాత్ర ఏమిటి? అనేది ఆడియన్స్ కి న్యూ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. ఈ పాలిటిక్స్ ప్రతి ఒక్కరు రిలేట్ చేసుకునేలా వుంటుంది.

**ఈ కథ ఎంచుకోవడానికి కారణం?**

డైరెక్టర్ అరుణ్ ప్రభుగారు అద్భుతమైన కథ తీసుకొచ్చారు. ఆయన ఇంతకు ముందు రెండు సినిమాలు చేశారు. అందులో అరవి సినిమా నాకు చాలా ఇష్టం. ఆయన దర్శకత్వంలో నా 25వ సినిమా రావడం ఆనందంగా ఉంది ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో ఇది బిగ్గెస్ట్ మూవీ ఇది. నా ప్రతి సినిమాకి ఒకేలాగా కష్ట పడతాను. ప్రతి సినిమా నాకు ఇంపార్టెంట్. ఐతే భద్రకాళి రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో తీసిన సినిమా. ఇది కథ, స్కేల్ పరంగా బిగ్గర్ మూవీ. పొలిటికల్ సిని మాల్లో ఇది ఒక డిఫరెంట్ మూవీ. ఇలాంటి పొలిటికల్ బ్రోకర్ క్యారెక్టర్ ఇప్పటివరకు క్యారెక్టర్ రాలేదు. ఈ ప్రతి ఎలిమెంటు చాలా రియల్‌గా కనిపి స్తుంది. మేకప్ లేకుండా నటించడం జరిగింది. మా ప్రతిదీ చాలా నేచురల్‌గా తీశారు. ఇది రొటీన్ పొలిటికల్ సినిమా కాదు, ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

**పాటలకి స్కోప్ ఉందా?**

ఆర్ఆర్ ఇందులో చాలా క్రూషియల్. అలాగే నాలుగు పాటలు ఉన్నాయి. ఆ నాలుగు కూడా సిచువేషనల్ సాంగ్స్ మోంటేజెస్. కథకు అనుగునంగానే వస్తాయి.

## 'తెలుసు కదా' షూటింగ్ పూర్తి

మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో



పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం తాజాగా షూటింగ్ పూర్తి చేసుకుంది. టీం లోకేషన్ లో కేక్ కట్ చేసుకుని సెలబ్రేట్ చేసుకున్నారు. ఇటివలే రిలీజ్ చేసిన తెలుసు కదా టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సాంగ్ మల్లిక గంధ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. త్వరలో సెకండ్ సాంగ్ రిలీజ్ కానుంది.

## "గర్భం" ఫస్ట్ లుక్ గ్రాండ్ లాంచ్ ?

ఇన్ఫినిటీ ప్రొడక్షన్స్‌లో తొలి ప్రయత్నంగా వస్తున్న ఇండిపెండెంట్ ఫిలిం "గర్భం" ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తెలంగాణ జాగృతి నాయకులు వరికుప్పల గంగాధర్‌గారి ఆధ్వర్యంలో మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితగారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "గర్భం సినిమా ఒక ఆడపిల్ల తన తల్లికి ప్రేమకి మధ్య నలిగే లోతైన భావో ద్వేగాలు, కొత్త దృక్పథంతో తెరకెక్కుతున్న ప్రాజెక్ట్ లా అనిపిస్తోంది. కొత్త తరహా కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ టీంకి నా శు భాకాంక్షలు" అన్నారు. ఈ చిత్రంలో విజయ్ మంచికంటి, డా. లాక్ష్య




నాయుడు (అవన్నిక), శ్రీలియా హీరో హీరోయిన్లు గా నటించగా, కథ దర్శకత్వం: శివ నాగరాజ్, నిర్మాత: ప్రశాంత్ ఎస్. ఎం. ప్రేమ, భావోద్వేగాలు, అనుకోని మలుపులు కలగలిసిన ఈ కథ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. "గర్భం" తెలుగు, కన్నడ, తమిళ మరియు హిందీ భాషల్లో విడుదలకు సిద్ధం అవుతోంది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ "మా వందే" అనౌన్స్ మెంట్



దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ ను "మా వందే" టైటిల్ తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్ప బలం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్.సీహెచ్. సమాజం కోసం ఎన్నో ఆకాంక్షలు గల బాలుడి నుంచి దేశ ప్రధానిగా మోదీ ఎదిగిన క్రమాన్ని "మా వందే" సినిమాలో చూపించనున్నారు. ఈ రోజు మోదీ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత వీర్ రెడ్డి.ఎం. మాట్లాడుతూ - ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా ఆయన జీవిత కథా చిత్రం "మా వందే"ను మా సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై అనౌన్స్ చేయడం సంతోషంగా ఉంది. మోదీ గారి వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని సంఘటనలు, విశేషాలన్నీ ఎంతో సహజంగా మా సినిమాలో చూపించబోతున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్న సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్‌తో రూపొందే "మా వందే" చిత్రాన్ని పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్ లోనూ నిర్మిస్తున్నాం. ప్రపంచనాయకుడిగా మోదీ ఎదగడం వెనక ఆయన మాతృమూర్తి హీరాబెన్ ఇచ్చిన ప్రేరణ, తల్లితో మోదీకి గల అనుబంధం ఈ చిత్రంలో భావోద్వేగాలను పంచనుంది. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్ప బలం గొప్పదనే సందేశం ఈ కథలో కీలకాంశంగా ఉండనుంది. మచ్చలేని నాయకుడిగా దేశ సేవకే జీవితాన్ని అంకితం చేస్తున్న ప్రధాని మోదీ జీవిత విశేషాలను "మా వందే" సినిమాటిక్ యూనివర్స్ లో ప్రేక్షకులందరికీ నచ్చేలా ఆవిష్కరించబోతున్నాం అన్నారు.

## 'బ్యూటీ' అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా ఉంటుంది..
### నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల

ఏ మారుతి టీం ప్రొడక్ట్, వానరా సెల్యూలాయిడ్, జీ స్టూడియో బ్యానర్లపై విజయ్ పాల్ రెడ్డి అడిదల నిర్మించిన చిత్రం 'బ్యూటీ'. అంకిత్ కొయ్య, నీలఖి, నరేష్, వాసుకి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించగా.. జె.ఎస్.ఎస్. వర్ధన్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న విడుదల కాబోతోంది. ప్రమోషన్స్‌లో భాగంగా 'బ్యూటీ' నిర్మాత విజయ్ పాల్ రెడ్డి మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే..



**ఫలితాలతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు నిర్మిస్తున్నారు కదా?**

సినిమా ఇండస్ట్రీలో ఒకటి లేదా రెండు శాతమే సక్సెస్ ఉంటుంది. ఒక మూవీ తీసి హిట్టు కొట్టేస్తా అని అంటే కుదరదు. సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా నిర్మిస్తూనే ఉండాలనే ఉద్దేశం, లక్ష్యంతోనే ఇండస్ట్రీలోకి వచ్చాను. మంచి కథలు, అన్ని రకాల జానర్లలో డిఫరెంట్ సినిమాలు నిర్మించాలని అనుకుంటూ ఉన్నాను. అందుకే 'బార్బరిక్', 'బ్యూటీ' చిత్రాలను నిర్మించాను. నెక్స్ట్ హారర్, కామెడీ ప్రధాన చిత్రాలను నిర్మించాలని అనుకుంటున్నాను.

**'బ్యూటీ' జర్నీ ఎలా సాగింది?**

ఇప్పటి వరకు 'బ్యూటీ' జర్నీ ఎంతో బాగా సాగింది. టైటిల్ ఎంతో క్యాచీగా ఉండటంతో.. జనాల్లోకి ఎక్కువగా వెళ్లింది. పాటలు, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఇప్పటి వరకు చూసిన వారంతా కూడా మూవీని మెచ్చుకున్నారు. రిలీజ్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను.

**'బ్యూటీ'లో మీకు నచ్చిన అంశమేంటి?**

'బ్యూటీ' కథలో అందమైన ప్రేమ కథతో పాటుగా మనసుని కదిలించే ఎమోషన్స్ ఉంటాయి. ప్రతీ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ చూడాల్సిన చిత్రంగా మా 'బ్యూటీ' నిలుస్తుంది. పిల్లలు, తల్లిదండ్రులు ఇలా అందరూ కలిసి చూడదగ్గ చిత్రం. నాకు పర్సనల్‌గా ఎమోషనల్ సీన్స్ అంటే ఇష్టం. ఈ కథలోని ఎమోషన్స్ నచ్చే నిర్మించేందుకు ముందుకు వచ్చాను.

**మారుతి గారు, జీ స్టూడియో సహకారం ఎలా ఉంది?**

'బ్యూటీ' కథను విన్న వెంటనే ఈ మూవీని చేద్దామని మారుతి గారికి చెప్పాను. జీ స్టూడియో సహకారం వల్లే మా సినిమాను ప్రతీ ఒక్కరికీ రీచ్ చేయగలిగాం. రిలీజ్ విషయంలో వారి సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. మా మూవీని దాదాపు 150 థియేటర్లలో రిలీజ్ చేస్తున్నాం. మౌత్ టాక్‌తో తరువాత మళ్లీ థియేటర్లను పెంచుతాం.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044